# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 2 సంచిక - 2 కృష్ణా/విజయవాడ ఫిబ్రవరి - 2020 పేజీలు -52 రూ.15.00


# CAA-NPR-NRC




## సిఏఏ - ఎన్‌పిఆర్ - ఎన్‌ఆర్‌సి వద్దు వద్దు



మున్సిపల్ సమస్యలపై చర్చలు



ఎయిడెడ్ సమస్యలపై చర్చల సందర్భంగా



ఉపాధ్యాయుల సమస్యలపై జెడి తో చర్చలు




మైనేని వర్ధంతి - విజయవాడ

## సార్వత్రిక సమ్మెకు మద్దతు



యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి




CPS రద్దు, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ



తూర్పుగోదావరిలో టీచర్ ఒలంపిక్స్




శ్రీకాకుళంలో ఉపాధ్యాయ రంగస్థలం

## సావిత్రిబాయిపూలే వర్ధంతి



కర్నూలు మంత్రాలయంలో రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.నాగమణి



కృష్ణా జిల్లా గుడివాడలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి

# ఐక్యఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

## సంపాదక వర్గం

**టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు**
సంపాదకులు

సంపాదకవర్గ సభ్యులు
**పొక్కిరెడ్డి బాబురెడ్డి**
**షేక్ సాబ్జీ**
**సిహెచ్.శ్రీహరి**
**పి.రమణారెడ్డి**


## ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం-అంతర్జాతీయం | - 4 |
| సిపిఎస్ - కొన్ని అంశాలు | - 5 |
| పిల్లలకు వుండాల్సింది .... | - 7 |
| అసర్ రిపోర్టు | - 9 |
| సిఏఏ, ఎన్ఆర్సి, ఎన్పిఆర్ | - 11 |
| సైన్స్ ప్రజలందరికీ చెందకపోతే | - 17 |
| తెలుగు మాధ్యమం-ఆంగ్ల మాధ్యమం | - 19 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | - 21 |
| మున్సిపల్, ఎయిడెడ్ చర్చలు | - 23 |
| బడ్జెట్ | - 24 |
| ఐక్యఉపాధ్యాయ క్యాంపెయిన్ | - 25 |
| ప్రశ్నోత్తరాలు | - 27 |
| ఉద్యమ వార్తలు | - 28 |
| Govt. Orders | - 43 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా : | ₹ | 1250-00 |
| 5 సం॥ చందా : | ₹ | 650-00 |
| సం॥ చందా : | ₹ | 150-00 |
| విడిప్రతి : | ₹ | 15-00 |

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBIN0534641



**ఐక్యఉపాధ్యాయ**
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org.
E-mail : ikyopadhyaya1975@gmail.com


# ప్రభుత్వరంగ సంస్థల నిర్వీర్యమే లక్ష్యంగా బడ్జెట్

కేంద్ర ఆర్థికమంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ నిశితంగా పరిశీలిస్తే కార్పొరేట్లకి అనుకూలంగా, సామాన్య మధ్యతరగతి ప్రజానీకానికి వ్యతిరేకంగా, ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యమే లక్ష్యంగా ఉన్నట్లు అర్థమవుతుంది. బడ్జెట్ ప్రారంభంలో ప్రజల ఆదాయం పెంచడం, కొనుగోలు శక్తి పెంచడమే లక్ష్యం అని చెప్పారు. కాని బడ్జెట్ చదవడం పూర్తి అయ్యేసరికి ఈ మాటలు పసలేనివి అని తేలిపోయాయి.

ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ స్పష్టంగా కనిపించింది. ఇప్పటికే BSNLను నిర్వీర్యం చేశారు. ఎయిరిండియాను అమ్మకానికి పెట్టారు. బడ్జెట్‌లో LICని ప్రైవేటీకరణ చేస్తామని చెప్పటం జరిగింది. భారత ఆర్థిక వ్యవస్థ ఇబ్బందులలో ఉన్న ప్పుడల్లా ప్రభుత్వానికి అండగా నిలబడే అతిపెద్ద ప్రభుత్వరంగ సంస్థ LIC. 2018-19 సం॥లో పదివేల కోట్లు పన్నుల రూపంలో, ఈ సంవత్సరం 2600 కోట్లు డివిడెండ్‌గా చెల్లించింది. పాలసీదారుల క్లైయిమ్ సెటిల్‌మెంట్‌లో అగ్రగామిగా వుంది. అలాంటి లాభాలలో వున్న, నమ్మకమైన సంస్థను ప్రైవేటీకరించడమంటే దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడమే కాకుండా, కోట్లాది ప్రజల జీవన స్థితిగతులను ప్రమాదంలో పడవేయటమే అవుతుంది.

విద్యారంగానికి పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నామన్నారు. 99300కోట్లు కేటాయించామన్నారు. ఇది గత సంవత్సరం బడ్జెట్‌తో పోలిస్తే కేవలం 4446కోట్లు మాత్రమే అదనంగా కేటాయించారు. ఇది నామ మాత్రపు పెరుగుదల మాత్రమే. నూతన విద్యా విధానాన్ని ఈ సంవత్సరం నుండి అమలు చేస్తున్నామన్నారు. ఆ మేరకు నిధుల పెంపుదల మాత్రం లేదు.

వ్యక్తిగత ఆదాయపు పన్నులో సైతం ఆశించిన మేరకు వెసులుబాటు లేకపోవడం గమనించవచ్చు. ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి బడ్జెట్ ముందు ఎన్నో రాయితీలు ఇస్తున్నట్లు ఊహాగానాలు చెలరేగటం బడ్జెట్‌లో రిక్తహస్తం చూపించడం పరిపాటి అయిపోయింది. ఈ సంవత్సరం దేశం ఆర్థిక మందగమనంలో ఉందని, ప్రజల కొనుగోలు శక్తి పెంచడం ద్వారా దానిని అధిగమించవచ్చని ప్రభుత్వం చెప్పింది. దానికనుగుణంగా ఆదాయపు పన్నులో గణనీయమైన రాయితీలు కల్పిస్తారని భావించారు. కాని వాస్తవంగా జరిగింది అందుకు భిన్నంగా వుంది. కొన్ని స్లాబులు మార్పు చేసినట్లు కనిపించినప్పటికీ మినహాయింపులు తీసివేయడం వలన ఆదాయపు పన్ను చెల్లింపులో ఏ మాత్రం ఊరట లభించలేదనే చెప్పాలి. మినహాయింపులు తొలగించడమంటే జీవన భద్రతను తొలగించడమే. మినహాయింపుల వలన సామాజిక లక్ష్యాలు సాధించబడతాయి. అవి దెబ్బతినే ప్రమాదం వుంది. కార్పొరేట్ టాక్స్ గణనీయంగా తగ్గించిన ప్రభుత్వం సామాన్య, మధ్య తరగతి ప్రజానీకానికి సంబంధించిన వ్యక్తిగత ఆదాయపు పన్నుపై మాత్రం కఠినంగానే వ్యవహరించింది.

వ్యవసాయరంగానికి, సంక్షేమ రంగానికి, వైద్య రంగానికి కాని బడ్జెట్ కేటాయింపులు స్వల్పంగానే పెరిగాయి. కేర్ ఇండియా అని చెబుతున్న ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి పెంపుదల చేసిందికూడా నామ మాత్రంగానే వుండటం బట్టి చూస్తే ఉపన్యాసానికి, వాస్తవానికి సంబంధం లేకుండా బడ్జెట్ ఉందని అర్థం అవుతుంది.

ఏతావాతా ఈ బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగా, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణే లక్ష్యంగా ఉందనేది వాస్తవం. ☯

PRINTED AND PUBLISHED BY **POKKIREDDI BABU REDDY**, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. **EDITOR : T.S.L.N.MALLESWRA RAO.**



# జాతీయం అంతర్జాతీయం

### పింఛనుపై కోతలకు వ్యతిరేకంగా ఫ్రాన్స్‌లో ఆందోళన

ఉద్యోగులు పింఛనులో కోతలు పెట్టిన మాక్రాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పారిస్‌లో జనవరి 16వతేదీన పెద్దఎత్తున సమ్మె జరిగింది. పింఛనుపై కోత విధించే బిల్లును ఫిబ్రవరి నెలలో జాతీయ అసెంబ్లీలో పెట్టేందుకు వీలుగా మాక్రాన్ మంత్రి వర్గం దీనికి ఆమోదం తెలిపింది. ఈబిల్లుకు వ్యతిరేకంగా ఆరుమాసాలుగా సాగిన ఫ్రెంచ్ రైల్వే, రవాణా కార్మికులు సమ్మెను ముగించిన మరు క్షణమే యెల్లో వెస్ట్స్ రంగం మీదికొచ్చారు. ఈ పింఛను బిల్లు గనుక ఆమోదం పొందితే రానున్న కాలంలో పింఛన్లు దారుణంగా తగ్గిపోతాయి. మాక్రాన్ మాజీ ఇన్‌వెస్ట్‌మెంట్ బ్యాంకరు, 'సంపన్నుల దోస్త్' అని ఫ్రెంచ్ పౌరులు పలువురు విమర్శిస్తున్నారు. 2017లో ఫ్రాన్స్‌లో మాక్రాన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తమ కష్టాలు పెరిగిపోయాయని, బతుకులు ఛిద్రమవుతున్నాయని 82 శాతం మంది ఫ్రెంచ్ ప్రజలు అభిప్రాయపడ్డారు.

### ప్రతి దేశాభివృద్ధికీ మాస్టర్ ప్లాన్ కావాలి

**దావోస్:** 2030 నాటికి స్థిరమైన అభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో 2015లో ఆమోదించిన అభివృద్ధి అజెండా ప్రతి దేశాభివృద్ధికి మాస్టర్ ప్లాన్‌గా మారాలని ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ పిలుపునిచ్చారు. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యుఇఎఫ్) సదస్సులో ఆయన మాట్లాడుతూ ఈ లక్ష్యసాధనలో పౌరసమాజాలు, ప్రభుత్వాలు, వ్యాపార సంస్థలు ఒక్కతాటిపై వచ్చి కృషి చేసేందుకు డబ్లుఇఎఫ్ అగ్రస్థానంలో నిలవాలన్నారు. ప్రపంచీకరణ ప్రయోజనాలను ప్రజలందరికీ అందించేందుకు, ప్రతి ఒక్కరూ ప్రయోజనం పొందేందుకు 2030 అజెండా అమలు అవసరమని ఆయన అన్నారు.

### బ్రెగ్జిట్ బిల్లు ఆమోదం

**లండన్:** ఐరోపా కూటమి నుండి బ్రిటన్ అధికారికంగా వైదొలగేందుకు ఉద్దేశించిన బ్రెగ్జిట్ బిల్లు ఎట్టకేలకు జనవరి 24 రాత్రి పార్లమెంట్ ఉభయసభల ఆమోదం పొందింది. ఇక రాణి ఎలిజెబెత్ ఆమోదముద్ర వేయటం లాంఛన ప్రాయమే. తొలుత దిగువ సభ హౌస్‌ఆఫ్ కామన్స్ ఆమోదముద్ర పొందిన ఈ బిల్లుకు ఎగువ సభ హౌస్‌ఆఫ్ లార్డ్స్ కొన్ని సవరణలు ప్రతిపాదిస్తూ వెనక్కి పంపింది. ఈ సవరణలను దిగువ సభ భారీ మెజార్టీతో తిరస్కరించటంతో, స్వల్ప వ్యవధి చర్చ అనంతరం ఈ మెజార్టీ నిర్ణయానికి తలొగ్గిన ఎగువ సభ కూడా తమ ఆమోదముద్ర వేసింది. దీనితో బ్రెగ్జిట్ బిల్లుకు పార్లమెంట్ ఉభయసభల ఆమోదం లభించినట్లయింది. 2016 జూన్లో జరిగిన రిఫరెండంలో బ్రిటన్ ప్రజలు బ్రెగ్జిట్‌కు ఓటు వేసిన మూడున్నరేళ్లకు మార్గం సుగమం కావటం విశేషం.

### గ్రీస్ తొలి మహిళా ప్రెసిడెంట్‌గా ఎకాటెరీనీ

గ్రీస్ తొలి మహిళా అధ్యక్షురాలిగా ప్రముఖ న్యాయమూర్తి ఎకాటెరీనీ సాకెల్లారో పౌల్ (63) ఎన్నికయ్యారు. మెజారిటీ పార్లమెంట్ సభ్యులు ఆమె ఎన్నికకు మద్దతు తెలిపారు. ఆమె ఎన్నికకు సంబంధించి అధికార కన్జర్వే టివ్ పార్టీ సభ్యులు పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన ప్రతిపాదనకు 261 మంది పార్లమెంట్ సభ్యులు మద్దతు తెలపగా, 39 మంది వ్యతిరేకించారు. ప్రస్తుత అధ్యక్షుడు పోకోపిస్ పావ్లోపౌలస్ పదవీ కాలం మార్చి13న ముగియనుంది. అదే రోజున పావ్లోపౌలస్ నుంచి ఎకాటెరీనీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించనున్నారు.



ఎస్.పి.మనోహర్ కుమార్
ప్రధానకార్యదర్శి,కృష్ణా జిల్లా

### ప్రపంచవ్యాప్తంగా నిరుద్యోగుల సంఖ్య 50 కోట్ల మంది..

ప్రపంచవ్యాప్తంగా సుమారు 50 కోట్ల మంది నిరుద్యోగులున్నారని ఐక్యరాజ్యసమితి (యూఎన్) తెలిపింది. ప్రపంచ నిరుద్యోగిత రేటు ప్రతి ఏడాది క్రమంగా పెరుగుతుందే తప్ప ఏమాత్రమూ తగ్గడం లేదని తాజాగా అది విడుదల చేసిన నివేదికలో వెల్లడైంది. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్వో).. 'వరల్డ్ ఎంప్లాయిమెంట్ అండ్ సోషల్ అవుట్లుక్' నివేదికను జనవరి 22 విడుదల చేసింది. నివేదికలో పేర్కొన్న అంశాల ప్రకారం... 2019 వరకు ప్రపంచవ్యాప్తంగా 18.8 కోట్ల మంది నిరుద్యోగులు రిజిస్టర్ అయి ఉన్నారు. అది ఈ ఏడాది మరో రెండు కోట్ల వీరందరూ కలిసి 47.3 కోట్ల మంది. వీరు ప్రపంచ కార్మిక శక్తిలో 13 శాతం మంది ఉండటం గమనార్హం.

### రాచరికపు హోదా వదులుకున్న బ్రిటన్‌రాజు

తమకు వారసత్వంగా వచ్చే రాచరికపు హోదాను వదులుకుంటున్నట్లు బ్రిటన్‌రాజు హ్యారీ, ఆయన భార్య మేఘన్ ప్రకటించారు. సాధారణ జీవితంపై మక్కువతో వీరు ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలియజేసారు.

### కిలిమంజారో అధిరోహించిన తెలుగు విద్యార్థి

సముద్రమట్టం నుంచి 5,895 మీటర్ల ఎత్తు కలిగిన ఆఫ్రికాలోని ఎత్తైన కిలిమంజారోను జనవరి 23తేదీన మీదింటి లక్ష్మి అధిరోహించారు. ఈమె మహబూబ్‌నగర్ లోని సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నది.

### అవినీతి సూచిలో భారత్

ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ సంస్థ నిర్వహించిన కరప్షన్ పెరసెప్షన్ ఇండెక్స్ సూచిలో భారత్ 80వ స్థానంలో ఉంది. ఈ సూచికోసం మొత్తం 180దేశాలల్లో సర్వే నిర్వహించారు. మొత్తం 100 పాయింట్లకు గాను భారత్ 41పాయింట్లు సాధించింది. అంతకు ముందు ఏడాది 78వస్థానంలో 2019లో రెండుస్థానాలు కోల్పోయి 80వ స్థానంలో నిలిచింది.

### జామియా విద్యార్థులపై మతోన్మాది కాల్పులు

మహాత్మగాంధీ వర్ధంతి సందర్భముగా జామియా మిలియా విశ్వవిద్యాలయ విద్యార్థులు నిర్వహించిన ర్యాలీపై మతోన్మాది పోలీసులు ఉండగానే ' నాపేరు రాంభక్త గోపాల్‌శర్మ ' అని అరుస్తూ 'ఆజాదీ ఎవరికి కావాలి' 'ఇదుగో.. అజాదీ' అంటూ కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో జామియాలో మాస్‌కమ్యూనికేషన్ విద్యార్థి షాదాబ్ ఫరూక్ గాయపడ్డాడు.

NPS
Pension nahi yeh Pran hai
NEW PENSION SYSTEM

# నూతన పెన్షన్ విధానం

## కొన్ని సమస్యలు



కె.ఎస్.ఎస్.ప్రసాద్
UTF రాష్ట్ర గౌరవాధ్యక్షులు

యేటా పెరుగుతున్న పెన్షన్ చెల్లింపులు భారత ఆర్థిక వ్యవస్థ పురోగతికి ఆటంకంగా మారాయని చెబుతూ పెన్షన్ భారం తగ్గింపు పేరుతో కేంద్ర ప్రభుత్వం 01.01.2004 నుండి "జాతీయ పెన్షన్ విధానం" ప్రవేశపెట్టింది. తదనుగుణంగా ఒకటి, రెండు మినహా అన్ని రాష్ట్రాలు నూతన పెన్షన్ విధానాన్ని అమలు జేస్తున్నాయి.

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలవల్ల దేశంలో ఆర్థిక సంక్షోభం నెలకొంది. దీనిని నివారించడానికి ప్రభుత్వం చేబడుతున్న చర్యలు సంక్షోభాన్ని మరింత పెంచేవిగా ఉన్నాయి. తప్పు నివారించేవిగా లేవు. దీని ప్రభావం షేర్ మార్కెట్‌పై పడుతుంది. నూతన పెన్షన్ విధానంలో ఉద్యోగుల నుండి తగ్గించిన పెన్షన్ మొత్తాలు వివిధ సంస్థల ఈక్విటీ షేర్లలో మదుపు చేస్తుండడంతో ఉద్యోగులు తమ భవిష్యత్ గురించిన ఆందోళనలో ఉన్నారు. తమ జీతభత్యాల నుండి మినహాయించిన మొత్తాలు ఎలా మదుపు చేస్తున్నారు? తమ షేర్లు లాభాలలో ఉన్నాయా? ప్రభుత్వం నుండి రావలసిన మ్యాచింగ్ గ్రాంట్ సక్రమంగా జమ అవుతున్నదా? అనే సందేహాలు వారిని పట్టిపీడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వారికి వస్తున్న సందేహాలు కొన్నింటిని తీర్చే ప్రయత్నం చేస్తున్నాం.

### 1. అక్కౌంట్ పరిశీలించడం ఎలా?

ప్రతీ ఉద్యోగి తన జీత భత్యాలనుండి మినహాయిస్తున్న సొమ్ము తమ అక్కౌంట్లకు సక్రమంగా జమ అవుతున్నదీ, లేనిదీ NSDL అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించుకొనవచ్చు. ముందుగా "www.cra-nsdl.com/cra/login" ద్వారా NPS పేజీ ఓపెన్ చేయాలి. దీనిలో "subscribers" "Nodal Offices" అనే రెండు లాగిన్లు ఉంటాయి. వీటిలో గల subscribers loginలో user ID (PRAN నెంబరు), password లను పూర్తిచేసి సబ్‌మిట్ చేయగానే NPS పేజీ ఓపెన్ అవుతుంది. దీనిలోగల "Investment summary"అనే Tabను క్లిక్ చేసి దానిలో transaction statement ను ఎంచుకోవాలి. దానిలో ఉద్యోగి ఆ ఆర్థిక సంవత్సరంలో చెల్లించిన చందా వివరాలు, వీటితోబాటు ఆనాటికి ఉద్యోగి ఖాతాలో జమ అయిన మొత్తాలు, వాటిని ఏ స్కీమ్‌లో ఎంతెంత శాతం ఏ సంస్థలలో మదుపు చేసారు? అవి లాభాలలో ఉన్నాయా? లేక నష్టాలలో ఉన్నాయా? తదితర వివరాలు తెలుసుకోవచ్చు.

ప్రతీ ఉద్యోగికి తన అక్కౌంట్ పరిశీలించుకు నేందుకు PRAN ప్రాన్ కార్డుతో బాటు I-PIN, T-PINలు ఇవ్వబడ్డాయి. వీటి సహాయంతో ఉద్యోగి తన ఖాతాను తెరచి ఎప్పటి కప్పుడు పరిశీలించుకోవచ్చు. అయితే ఖాతాదారుడు ప్రతీ 3 నెలలకొకసారి పాస్‌వర్డ్ మార్చు కోవలసి వుంటుంది. అలా మార్చుకోకపోతే పాస్‌వర్డ్ దానంతట అదే రద్దు అవుతుంది.

### 2. పాస్‌వర్డ్ మార్చుకోవడం ఎలా?

ఉద్యోగి పాస్‌వర్డ్ మరచిపోయినా లేక గతంలో ఉన్న పాస్‌వర్డ్ రద్దయిపోయినా క్రొత్తగా పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకోవాలి. దీనికి "subscriber login"లో క్రింద వున్న "forgot password"పై క్లిక్ చేయాలి. ఓపెన్ కాగానే, (1) Reset Password using secret Question (2) Instant Set/Reset Password అనే రెండు ఆప్షన్లు ఉంటాయి. మొదటిసారి Password ఏర్పరచుకున్నప్పుడు నమోదు చేసిన Secret Question గుర్తు లేకపోతే రెండవ ఆప్షన్ ద్వారా Password Reset చేసుకోవచ్చు. రెండవ ఆప్షన్ ద్వారా పేజీ తెరవగానే దానిలో పైన "Generate OTP" ఆప్షను ఎంచుకొని PRAN నెంబరు, పుట్టిన తేదీ, New Password, Captcha వివరాలు నమోదు చేయాలి. మన రిజిస్టర్డ్ ఫోన్‌కు వచ్చిన OTPను నమోదుచేసి సబ్‌మిట్ చేయడం ద్వారా క్రొత్తపాస్ వర్డును పొందవచ్చు.

### 3. మిస్సింగ్ క్రెడిట్స్ ఎలా నమోదు చేసుకోవాలి?

ట్రెజరీ కార్యాలయం నుండి మినహాయించిన చందాల వివరాలు ట్రస్టీ బ్యాంకుకు పంపకపోయినా లేక వివరాలు సరిగా అప్‌లోడ్ చేయకపోయినా మిస్సింగ్ క్రెడిట్స్ వస్తాయి. ఉద్యోగి ఖాతాలో జమకాని మొత్తాలు సస్పెన్స్ అక్కౌంట్‌లో ఉంచుతారు. ఈ మిస్సింగ్ క్రెడిట్స్‌ను ప్రొఫార్మాలో నమోదుచేసి, వాటికి ఆధారంగా షెడ్యూల్సు జతపరచి DTA, STOలతో అటెస్ట్ చేయించాలి (ప్రొఫార్మా 26వ పేజీలో ఉన్నది చూడండి). తర్వాత కవరింగ్ లెటర్‌లో DTO ద్వారా DTAకు పంపాలి. DTA కార్యాలయం వారు సస్పెన్స్ అక్కౌంట్‌లో ఉన్న వివరాలతో సరిపోల్చి ఆయా మొత్తాలను ఖాతాలో జమ చేస్తారు.

### 4. నామినీ పేర్లు ఎలా మార్చుకోవాలి?

నామినీలను మార్పు చేసుకోవాలన్నా (లేదా) అదనంగా నామినీలను చేర్చాలన్నా NPS పేజీలోని "Update details" టాబ్‌పై క్లిక్ చేయాలి. లోపల (1) Update details (2) Update personal details అనే రెండు ఆప్షన్లు కన్పిస్తాయి. వీటిలో Update

personal details ఆప్షను ఎంచుకోవాలి. లోపల (1) Add/Update Aadhar No. (2) Update address details (3) Update following details అనే మరో మూడు ఆప్షన్లు ఉంటాయి. వీటిలో 3వ ఆప్షను ఎంచుకొని దానిలో నామినీ వివరాలు నమోదు చేసి క్రింద ఉన్న Add బటన్ నొక్కాలి. ఈ విధంగా నామినీ పేరు, వివరాలు మార్చు కోవచ్చు. దీనికి సంబంధించిన దరఖాస్తు DDO ద్వారా STOకి పంపాలి.

**5. మొబైల్ నెంబరు, ఈ-మెయిల్‌లను మార్చుకోవడం ఎలా?**

NPS పేజీలోని "Demographic changes"లోని Update contact detailsలో మొబైల్ నెంబర్లు, ఈ-మెయిల్ అడ్రస్‌లు అప్‌డేట్ చేసుకోవచ్చు. లేదా నిర్ణయిత ప్రొఫార్మాలో ఎస్‌టిఓకు దరఖాస్తు చేయాలి.

**6. ప్రాన్‌కార్డు రీ-ప్రింటింగ్ ఎలా?**

ఒకవేళ ఉద్యోగి పాన్‌కార్డు పోగొట్టుకున్నట్లయితే NPS పేజీలో "Demographic changes"లో Register for PAN Card అనే ఆప్షన్‌ను క్లిక్ చేయాలి. లోపల మీ వివరాలతో కూడిన PAN Card వుంటుంది. దానిక్రిందగల Re-print బటన్‌ను క్లిక్ చేస్తే మీ PRAN Card మరల ప్రింట్ చేసి మీ అడ్రస్‌కు పంపుతారు. మీ PRAN Card Re-print ఏ స్టేజీలో ఉన్నదీ ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం కూడా ఉంది.

**7. లోన్ సదుపాయం**

Cir.Memo No.F2/3058/2013, Dt.29.10.2018 ద్వారా CPS ఉద్యోగులకు తాము మదుపుచేసిన మొత్తాలనుండి 25% లోను తీసుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. దీని ప్రకారం 3 సంII సర్వీస్ పూర్తిచేసిన CPS ఉద్యోగి తన అవసరాల నిమిత్తం పాక్షిక ఉపసంహరణకు అర్హతగల మొత్తంలో 25% మించకుండా విత్‌డ్రా చేసుకునేందుకు అనుమతిస్తారు. అయితే ఈ సదుపాయం ఉద్యోగి సర్వీస్ మొత్తంలో మూడు సార్లు మాత్రమే వినియోగించుకోవలసి వుంటుంది. లోన్ సదుపాయాన్ని ఈ క్రింది కారణాలపై అనుమతిస్తారు.

1. పిల్లల ఉన్నత చదువులు
2. ఉద్యోగి (లేదా) పిల్లల వివాహం
3. గృహ నిర్మాణం లేదా కొనుగోలు
4. క్యాన్సర్, కిడ్నీ ఫెయిల్యూర్, గుండెజబ్బులు, పక్షవాతం, కండరాల బలహీనత, మేజర్ యాక్సిడెంట్లు, ప్రాణాంతక వ్యాధులతో ఇబ్బంది పడుతున్నవారు.
5. అంగవైకల్యం కలిగిన వారికయ్యే ఖర్చులు –

వంటి అంశాలపై లోన్ కొరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకు గాను ఉద్యోగి సంబంధిత MEO / HMకు ఆన్‌లైన్ CRA సిస్టమ్ ద్వారా దరఖాస్తు చేయాలి. NPS పేజీలో గల Contribute online tabను క్లిక్ చేస్తే దానిలో చివరి వరుసలో గల విత్ డ్రాయల్‌లోని పార్షియల్ విత్ డ్రాయల్‌లో మనకు ఎంత సొమ్ము లోనుకు అప్లై చేయవచ్చు వివరంగా తెలుస్తుంది. దానిలో 25% వరకు సెలక్ట్ చేసుకుని దానిని సబ్‌మిట్ చేయాలి. తరువాత మాన్యువల్ దరఖాస్తు 2 కాపీలు తయారుచేసి DDO నుండి STO ద్వారా DTAకు పంపాలి.

దరఖాస్తుతోబాటు లోన్‌కు ఏ కారణంతో దరఖాస్తు చేస్తున్నారో దానికి సంబంధించిన ఆధారాలతో బాటు బ్యాంక్ పాస్‌బుక్, బ్యాంకు స్టేట్‌మెంట్, క్యాన్సిల్ చేసిన బ్యాంకు చెక్ జత పరచాలి. లోన్ దరఖాస్తును STO ఆమోదించగానే సదరు మొత్తం మన బ్యాంక్ ఖాతాకు జమ అవుతుంది.

**8. ఫ్యామిలీ పెన్షన్, డెత్‌గ్రాట్యుటీ చెల్లింపు :**

మరణించిన ఉద్యోగి కుటుంబానికి ఫ్యామిలీ పెన్షన్, డెత్ గ్రాట్యుటీ కొరకు ముందుగా పెన్షన్ ప్రపోజల్సు AG ఆఫీసుకు పంపాలి. అదే క్లాస్-4 ఉద్యోగులు అయితే లోకల్ ఫండ్ డైరెక్టరు, విజయవాడ వారికి పంపాలి.

పెన్షన్ ప్రపోజల్సు ఆమోదం పొందిన తరువాత CRA సిస్టమ్ ద్వారా NPS పేజీలోని "Exit NPS"లో Intial withdrawal Requestలోని "Premature exit" ఆప్షను ఎంచుకొని exit కావాలి. తరువాత CPS Accumulated fund లో వున్న మొత్తాన్ని "0071-01-101-06-000" హెడ్ ద్వారా ప్రభుత్వ ఖజానాకు అడ్జస్టు చేయాలి. అప్పుడు మాత్రమే ఆ కుటుంబానికి ఫ్యామిలీ పెన్షన్, డెత్‌గ్రాట్యుటీ చెల్లించబడతాయి.

**గమనిక :**

1. మిస్సింగ్ క్రెడిట్స్, లోన్లు, ఫ్యామిలీ పెన్షన్, నామినీ మార్పు వంటివి ఆన్‌లైన్ CRA సిస్టమ్‌లో చేసినప్పటికి వ్యక్తిగత దరఖాస్తులు DDO ద్వారా STOకు పంపాలి.
2. మొబైల్ నెంబరు రిజిష్టర్ చేసుకున్నది మారినట్లయితే మరల రిజిష్టర్ చేసుకోవడానికి వ్యక్తిగత దరఖాస్తు సంబంధిత ఫారంలో DDO ద్వారా STOకు పంపుకోవాలి. మొబైల్ నెంబరు, ఈ-మెయిల్ మార్పువంటివి మార్చుకొనుటకు సర్వీస్‌లో రెండుసార్లు మాత్రమే అనుమతిస్తారు.
3. PRAN అక్కౌంట్ నిర్వహణలో ఏవైనా ఇబ్బందులయితే KARVY సంస్థకుగాని, Director of Treasuryకు గాని దరఖాస్తు చేయాలి.

**(తరువాయి 26వ పేజీలో)**

**KARVY Address**
1st Floor, Dwaraka Diamond
D.No.48-8-7, Market Road
DwarakaNagar
Visakapatnam - 530016
Cell No.9000651209
e-mail:karvyonline.com

**NPS Cell in DTA Address**
NPS Cell
Directorate of Treasuries
Sri Anjaneya Towers
C-Block, 2nd Floor
VTPS Road, Ibrahimpatnam
Krishna Dist.521456
Fax:0866-2884011

# పిల్లలకు వుండాల్సింది భయమూ భక్తీ కావు, శ్రద్ధాసక్తులు!

ప్రొ॥ శాంతాసిన్హా, ఎం.వి.ఫౌండేషన్, రామన్ మెగసెసె అవార్డు గ్రహీత

నేను 1962 నుండి 1966 వరకు కీస్ బాలికల ఉన్నత పాఠశాల, సికింద్రాబాద్‌నందు 9,10,11,12వ తరగతులను చదివాను.

అప్పటి మా ఉపాధ్యాయులు చాలా సింపుల్‌గా వుండేవారు. బాగా కష్టపడి పనిచేసేవారు. ప్రతిరోజు 5 పీరియడ్స్ తీసుకునేవారు. ధృఢ క్రమశిక్షణతో రోజూ ఖచ్చితంగా సమయానికి పాఠశాలకి వచ్చేవారు. అందరికీ ఎప్పుడూ మా (విద్యార్థుల) గురించే ఆలోచన. క్రమం తప్పకుండా రోజూ వచ్చేవారు. ప్రతిరోజూ ఉపాధ్యాయుడు పాఠశాలకి రావడం అన్నది ఎంత ముఖ్య మైన అంశమో మాకు ఆ రోజుల్లో తెలియదు.

ప్రస్తుతం ఉపాధ్యాయ, విద్యార్థి యొక్క నిష్పత్తి 1:30 అని అంటున్నాం. కాని మా పాఠశాలలో 1:70గా ఉండేది. కాని మా ఉపాధ్యాయులందరూ బాగా పాఠాలను బోధించారు. ఎవరి పట్ల తేడా చూపలేదు.

ఉపాధ్యాయులు కేవలం ముందువరుసలో కూర్చునే పిల్లల పైనే, క్లవర్స్‌పైనే శ్రద్ధ పెడతారు అని అనుకుంటుంటారు. కాని ఇది వాస్తవం కాదు. కేవలం కొద్దిమంది అలా ఉండవచ్చు.

పిల్లల మనస్తత్వం విశ్లేషణ మొ॥ అంశాలు నాటి రోజుల్లో లేవు. కేవలం పిల్లలందరూ ఉపాధ్యాయుల పట్ల భయం, భక్తితోనే పాఠాలు చదివేవారు. అదే విధంగా ఉపాధ్యాయులు వారి ప్రవర్తన, కష్టపడి పనిచేయడం ద్వారా పిల్లలందరూ తమను గౌరవించాలని డిమాండ్ చేసేవారు.

ఆ రోజుల్లో కూడా ఉపాధ్యాయులకి చాలా సమస్యలు వున్నాయి. ఉదాహరణకు మా పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులు ఎక్కువ మంది ఉన్నప్పటికీ కేవలం ఒకే ఒక టాయిలెట్ మాత్రం ఉండేది. అలాగే మహిళలు గర్భంతో ఉన్నప్పుడు కూడా దాదాపు మొత్తం 9 నెలల కాలం పాఠశాలకి వచ్చేవారు. అదే విధంగా ఆ రోజుల్లో ఫెమినిస్ట్ ఉద్యమాలు, మహిళా హక్కులు మొ॥ అంశాలు లేవు. మహిళా ఉపాధ్యాయులందరూ ముందు తమ ఇళ్లలో పనిచేసి, ఆ తర్వాత తిరిగి టైంకల్లా పాఠశాలకి వచ్చేవారు. ఇంట్లో పని, బయటి ఉద్యోగం ఇలా బాగా కష్ట పడేవారు. పిల్లలుగా మాకు ఇవేమి ఊహకి తెలిసేవికావు. కాని వీటి ప్రాధాన్యం ఇప్పుడు అర్థం అవుతున్నది.

ఉపాధ్యాయులు రోజూ పాఠాలను ఎంత సీరియస్‌గా బోధించి నప్పటికీ కేవలం అకడమిక్ అంశాలకే పరిమితం కాకుండా, మాతో Extra Curricular కార్యక్రమాలు బాగా చేయించేవారు.

అప్పట్లో విద్యార్థుల మధ్య ఇప్పుడున్నంత పోటీలేదు. మార్కులు, ర్యాంకులు, ఎంసెట్ పరీక్షలు మొ॥ ఒత్తిడి మాపైలేదు. రోజూ దినపత్రికలు చదవడం, వాటిని కత్తిరించి అంటిచడం, ఆటలు, పాటలు–ఇవన్నీ కూడా మాకు చదువుతో బాటు ఉండేవి. చాలా స్వేచ్ఛగా ఉండేవాళ్ళం. తల్లిదండ్రులు, టీచర్లు, సమాజం నుండి ఎలాంటి ఒత్తిడి లేదు. ఒక రకంగా మేము చాలా అదృష్టవంతులం. కాని ప్రస్తుతం తల్లిదండ్రులు అందరూ తమకు తెలియకుండానే తమ పిల్లలపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. బహుశా ప్రస్తుత స్థితిలో నేనుకూడా అలాగే ఒత్తిడి చేసేదాన్నేమో.

నా స్కూల్ జీవితంలో నన్ను బాగా ప్రభావితం చేసింది మా స్కూల్ ప్రిన్సిపాల్ కళ్యాణి కుట్టి అమ్మాళ్, తను మళయాళి. ఈమె చాలా మంచిది. అదే సమయంలో చాలా స్ట్రిక్ట్. ఆమంటే మాకు చాలా భయం. విశేషమేమంటే ఆమె మమ్ములని ఎన్నడూ కనీసం తిట్టలేదు. అప్పటికే వయస్సు ఎక్కువైన కారణాన మాకు ఆమె పాఠాలు బోధించేది కాదు. కాని, రోజూ ఆమె స్కూల్ అసెంబ్లీలో మాట్లాడేది. ఆ ప్రసంగాలు నన్ను బాగా ప్రభావితం చేశాయి. సమకాలీన అంశాల గురించి, ప్రముఖుల గురించి, పాఠశాలలో ఆమె దృష్టికి వచ్చిన వాటి గురించి రోజూ ఆమె అసెంబ్లీలో మాకు చెప్పేది. చాలా అద్భుతంగా ఉండేవి ఆ ప్రసంగాలు. అసెంబ్లీలో మొత్తం 3వేలమందిని చాలా శ్రద్ధగా వినేవాళ్ళం. మేము ప్రతి ఒక్కరం ఆమె మమ్ములనే చూస్తూ చెపుతున్నది అని అనుకునేట్టుగా ఆమె ఆ కార్యక్రమాన్ని నిర్వహించేది. మా అందరి పేర్లు ఆమెకి తెలుసు. కాని మేము ఎప్పుడూ ఆమెతో వ్యక్తిగతంగా మాట్లాడలేదు. ఆ విధంగా ఆమె మా విద్యార్థులపై, ఉపాధ్యాయులపై, మొత్తం పాఠశాలపై మంచి పట్టు కల్గిఉండేది. ఆమె ఒక గొప్ప వ్యవస్థని నిర్మించింది. ఈ విధంగా ఆమె నాకు ఒక ఆదర్శం. నాకు ఇంగ్లీషు ఆమే నేర్పింది.

అదే విధంగా మా ఫిజిక్స్ టీచర్ అయ్యంగార్ ఒక మంచి వ్యక్తి. ఒకసారి ఆమె చెప్పే పాఠాన్ని వింటే ఇక తిరిగి చదువు కోవలసిన అవసరం ఉండేది కాదు. అంతగా మేమందరమూ పాఠంలో లీనమయ్యేలా, చాలా ప్రాక్టికల్‌గా మాకు బోధించేది. కానీ క్రమశిక్షణారాహిత్యాన్ని ఆమె అసలు సహించేది కాదు. కాని ఈమెలో ఒక గొప్పతనం ఉంది. పాఠశాల లోపల, బయట భిన్నంగా ప్రవర్తించేది. స్కూలులో ఎంత స్ట్రిక్ట్‌గా ఉండేదో, ఇంట్లో దానికి భిన్నంగా చాలా సాన్నిహిత్యంగా ఉండేది. ఒక సాధారణ అమ్మలాగా మమ్ములను ఆమె బయట చూసుకొనేది. క్లాసులో వచ్చే సందేహాలను తీర్చుకునేందుకు ఇంటికి రమ్మనేది. ఎవరైనా బిడియపడితే కోప్పడేది.

అందరూ టీచర్లూ బాగా చెప్పేవారు. అసలు ఏ టీచర్ బోర్ కొట్టించేది కాదు. కాని తెలుగులో కొన్ని పాఠాలు చాలా బోర్‌గా వుండేవి. కారణం ఆ టీచర్ కాదు. కేవలం సిలబస్ కారణం. ప్రముఖ వ్యక్తులు వారి జీవిత చరిత్రలు, వారి జీవిత కాలాల పట్ల చాలా గందరగోళం మాకుండేది. అసలు పాఠశాల స్థాయిలో జీవిత చరిత్రలు అన్న అంశం ఉండకూడదు. ఒకవేళ ఖచ్చితంగా ఉండ వలసివస్తే మాత్రం ప్రస్తుతం ఉన్న బోధనారీతులు మారాలి. పరీక్షల సమయంలో ఇలాంటి ప్రశ్నలను నేను ఛాయిస్ క్రింద వదలి వేసేదాన్ని. ఆ సమయానికి గందరగోళంతో ఆ తేదీలు గుర్తుకు రాకపోతే చాలా కష్టం అవుతుంది.

కాని ప్రస్తుత తరం మాకన్నా చాలా తెలివికలవారు. మాకు ఆ రోజుల్లో విషయ పరిజ్ఞానం (Exposure) తక్కువగా వుండేది. కాని ప్రస్తుతం విద్యార్థులకి విషయవిస్తృతి, పరిజ్ఞానం ఎక్కువ. ఒలింపిక్స్, ఎన్నికలు, గుజరాత్ మొ॥ అంశాల గురించి ప్రస్తుత విద్యార్థులకి నిర్దిష్ట అభిప్రాయాలు ఉన్నాయి. ప్రధానంగా టి.వి.ల ద్వారా నేటి తరానికి ఎక్కువ సమాచారం లభిస్తున్నది. అనేక అంశాల గురించిన విషయాలను చాలా సులభంగా, త్వరగా వెంటనే తెలుసుకోగలుగు తున్నారు. ప్రస్తుత తరానికి అనేక అవకాశాలు, వాటిని ఎంచుకునే శక్తి సామర్థ్యాలు ఉన్నాయి.

అలాగే మధ్యతరగతి విద్యార్థినులకి వస్త్రధారణ విషయంలో మాకన్నా ఎక్కువ అవకాశాలు ప్రస్తుతం ఉన్నాయి. మాకు కేవలం చీరలు మాత్రమే అందుబాటులో ఉండేవి. కాని ప్రస్తుత తరానికి రకరకాలు డ్రెస్సులు లభిస్తున్నాయి. గతంలో సమాజంలో కేవలం అతి తక్కువమందికే అవకాశం ఉండే నాట్య సదుపాయం నేడు టి.వి.ల ద్వారా విస్తృతంగా యువతరానికి లభిస్తున్నది. ఈ విధంగా శరీరంలో ఉండే సంకోచం, బిడియం తొలగిపోయేలా చాలా స్వేచ్ఛగా విహరించగల్గేలా నేడు యువతకి టి.వి.ల ద్వారా అవకాశం కల్గుతున్నది. డాన్స్‌కి సంబంధించి కొన్ని పద్ధతులు కొంత ఎబ్బెట్టుగా ఉన్నప్పటికి, టి.వి.ల ద్వారా యువత చాలా స్వేచ్ఛగా ఉండ గల్గుతున్నారు.

Child is the father of a man. అదే విధంగా యువతకే ప్రస్తుతం సమాజంలో ఉన్న చెడు పోవాలి. సమాజం మారాలి అన్న ఆదర్శం ఉంటుంది. భవిష్యత్ ఎప్పుడూ యువతరానిదే. అందుకనే పెద్ద వారు నిరంతరం యువతతో పాటుగా ఉండాలి. వారి ఆలోచనలు, ఆకాంక్షలను అర్థం చేసుకోవాలి. వారికి దిశానిర్దేశం చేస్తూ, ప్రోత్సాహాన్ని అందిస్తూ ఉండాలి. ☯

ఇది **"అనుభవాలు - జ్ఞాపకాలు"** పుస్తకంనుండి....

**గమనిక :** యుటియఫ్ జిల్లా శాఖలు, మండల శాఖలు మీ జిల్లా / మండలంలో నిర్వహించిన సమావేశాలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, ప్రాతినిధ్యాల వార్తలను విధిగా ఎప్పటికప్పుడు 'ఐక్య ఉపాధ్యాయ' మెయిల్ / పోస్టు ద్వారా పంపండి. మీ పోరాటాలు, విజయాలు అన్ని జిల్లా/మండల శాఖలకు స్ఫూర్తిని కల్గిస్తాయి. ప్రతినెల 30వ తేదీలోగా వచ్చిన వార్తలు, ఫోటోలు మాత్రమే మరుసటి నెల పత్రికలో ప్రచురించడం జరుగుతుంది.

# పాఠకుల అభిప్రాయాలు

## పుస్తక పరిచయం

ఐక్యఉపాధ్యాయ జనవరి సంచికలో "పుస్తక పరిచయం" శీర్షికలో దేవినేని మధు సూదనరావు "పిల్లల అంతరంగాలు" పుస్తకంను పరిచయం చేశారు. నేటి విద్యారంగంలో ఉన్న లోపాలను, ఉపాధ్యాయుల ఆలోచనలలో లోపాలను పిల్లలు చక్కగా ఎత్తిచూపిన విధానం విద్యారంగ శ్రేయోభిలాషులను, ఉపాధ్యాయులను ఆలోచింపచేసే విధంగా ఉంది. ఈ శీర్షిక పేరు ప్రచురణలో "పుస్తక రిచయం"అని తప్పుగా ముద్రించి నట్లున్నారు. ఈ శీర్షికను కొనసాగించి మరిన్ని పుస్తకాలను పాఠకులకు పరిచయం చేయవలసినదిగా కోరుచున్నాము.

పిల్లల సైకాలజీ గురించి తెలియజేసే వ్యాసాలను "సైకాలజీ" శీర్షికతో ప్రారంభిస్తే ఉపాధ్యాయులకు బోధనలో ఉపయోగ పడుతుందని నా అభిప్రాయం.

**– జి.వెంకటేశ్వరరావు, చేబ్రోలు, గుంటూరు**

## ప్రభుత్వ ఉత్తర్వులను ప్రచురించడం ఆనందదాయకం

చాలా కాలం తరువాత జనవరి నెల ఐక్య ఉపా ధ్యాయ పత్రికలో ప్రభుత్వ ఉత్తర్వులను యధాతథంగా ప్రచురించడం ఆనందదాయకం. ఇన్నాళ్ళు చట్ట పరమైన ఇబ్బందుల వల్ల ప్రచురించలేక పోయారు. ఇకమీదట ప్రతినెల పూర్తి ప్రభుత్వ ఉత్తర్వులను ప్రచురిస్తారని ఆశిస్తున్నాను. అలాగే ఈ సంవత్సరం కూడా ఉద్యోగుల ఆదాయపు పన్ను మదింపునకు సంబంధించి సవివరమైన ఆర్టికల్‌ను అందించారు. మనోహర్‌కుమార్‌గారు చక్కగా వివరించారు, ధన్యవాదాలు. కానీ ఈ ఆర్టికల్‌ను నవంబర్/ డిసెంబర్లోనే ప్రచురించి ఉంటే మరింత ఉపయోగ కరంగా ఉండేది.

**– పోతుల శ్రీనివాసు, వన్నెపూడి, తూ॥గో॥ జిల్లా**

# ఎస్ఎంఎస్ కోసం

**చందాదారులకు విజ్ఞప్తి :**

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబరు పోస్టు కార్డు / ఇ-మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతినెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు చేయడం జరుగుతుంది. వెంటనే మీ ఫోన్ నెంబర్‌కు మెసేజ్ వస్తుంది.

పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం॥లు / 10 సం॥లు / ఏజెన్సీ ఏదైనా వివరంగా కూడా తెలుపగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్యఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

ఇ-మెయిల్: **ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.?

**– సంపాదకవర్గం**

# అసర్ రిపోర్ట్

# బాలలందరికీ ప్రీ ప్రైమరీ విద్య అందించాలి

ఒక సమాజం పురోగమనంలో ఉందా లేదా తిరోగమనంలో ఉందా లేదా స్తబ్దతలో ఉన్నదా అనేది నిర్ధారించేందుకు సామాజిక శాస్త్రాలు, రాజకీయ, అర్థశాస్త్రాలు కొన్ని ప్రమాణాలు, ప్రాతిపదికలు, గణాంకాలు సూచికలను తయారు చేసాయి.ప్రభుత్వాలు, రాజకీయ నాయకులు ఎన్ని అతిశయోక్తులు చెప్పినా, ఈ ప్రమాణాలు, ప్రాతిపదికలు, గణాంకాలు శాస్త్రీయంగా, హేతుబద్ధంగా ఆ సమాజ స్థితిని నిర్ధారిస్తాయి.సమాజంలో విద్యారంగం ఎలా ఉందనేది అటువంటి ప్రమాణాలలో ఒకటి. ప్రభుత్వం న్యూపాలసీ ఆఫ్ ఎడ్యుకేషన్ డ్రాఫ్ట్-2019ని విడుదల చేసినప్పటికీ గత విద్యా విధానాలపట్ల ఫలితాలు మరియు వైఫల్యాలను చర్చించకపోవడం గమనించాలి. కానీ ఒక నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ 'ప్రథమ్' సంస్థ 1995 నుంచి దేశంలో విద్యారంగాన్ని ప్రతి సంవత్సరం విశ్లేషణ చేయడం గొప్ప అంశంగా చెప్పవచ్చు.ప్రభుత్వ నివేదికలు మరియు ఇలాంటి సంస్థల నివేదికలను తులనాత్మక అధ్యయనం చేసినప్పుడు మనం విద్యా రంగంలో ఏ స్థితిలో ఉన్నామో తెలుస్తుంది. మొత్తంగా ప్రభుత్వాల వైఖరి,ఉపాధ్యాయుల వైఖరి, సమాజవైఖరి, విద్యార్థుల వైఖరి అనే నాలుగు అంశాల విశాల చట్రంలో మాత్రమే విద్యారంగ స్థితిని వీలైనంత సమగ్రంగా అధ్యయనం చేయడం జరుగుతుంది. దానికి దగ్గరగా ప్రథమ్ సంస్థ నివేదిక విశ్లేషణ ఉన్నాయని మనం భావించవచ్చు.



**ఎస్.పి.మనోహర్ కుమార్**
ప్రధానకార్యదర్శి
కృష్ణా జిల్లా

ప్రతి సంవత్సరంలానే జనవరి 14వ తేదీన యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్ (అసర్ రిపోర్ట్) పద్నాలుగో వార్షిక నివేదిక విడుదలయ్యింది. 'ఎర్లీ ఇయర్స్' పేరుతో ఈ సారి ప్రథమ్ సంస్థ వార్షిక విద్యానివేదికను విడుదల చేసింది. ఈ నివేదికలో 4-8 సంవత్సరాల మధ్య వయసు గల చిన్నారులకు ముఖ్యమైన అభివృద్ధి సూచికలను నివేదించే ప్రయత్నం చేసింది. దేశంలోని 24 రాష్ట్రాలలో 26 జిల్లాల్లో నిర్వహించిన సర్వే ప్రాతిపదికగా నివేదికను రూపొందించింది. మొత్తం 1514 గ్రామాల్లోని 30,425 నివాసాల్లో 4-8 సంవత్సరాల మధ్య వయస్సు గల 36,930 మంది పిల్లలు సర్వేలో పాల్గొన్నారు.2017లో అసర్ 'బియాండ్ బేసిక్స్' పేరుతో 14-18 వయస్సు గల యువత యొక్క సామర్థ్యాలు అనుభవాలు మరియు ఆకాంక్షలపై దృష్టిపెట్టింది.2019లో ' ఎర్లీ ఇయర్స్' పేరుతో 4 - 8 సంవత్సరాల విద్యార్థుల్లో ముఖ్యమైన అభివృద్ధి సూచికల గురించి దృష్టి పెట్టింది. ఎన్‌రోల్ మెంట్, పిల్లల సంజ్ఞాత్మక భావనలు, ప్రాథమిక బాషా పరిజ్ఞానం, న్యూమరికల్ టాస్కలతోపాటు పిల్లల సామాజిక మరియు భావోద్వేగ అభివృద్ధిని అంచనా వేశారు. ప్రస్తుత ప్రాథమిక పాఠశాలల్లో ఉన్న ఐదు కోట్ల మంది పిల్లలకు పునాది అక్షరాస్యత మరియు ప్రాథమిక సంఖ్యా నైపుణ్యాలు విషయంలో తగినంత స్థాయిలో లేవని ఈ నివేదిక తెలుపుతుంది. న్యూఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్ట్‌లో పేర్కొన్నట్లుగానే పూర్వపాఠశాల విద్య మరియు ప్రాథమిక విద్యాస్థాయిల్లో 'తీవ్రమైన అభ్యాస సంక్షోభాన్ని' ఈ నివేదిక తెలియజేసింది.దీనితో పాటు ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థల్లో నమోదు మరియు అభ్యాసనా వ్యత్యాసాన్ని తెలియజేసింది.

అసర్-2019 ఎర్లీ ఇయర్స్‌లో 4-8 ఏళ్ల వయసులో 90శాతం కంటే ఎక్కువ మంది పిల్లలు ఏదోఒక రకమైన విద్యాసంస్థల్లో చేరినట్లు నివేదికలో పేర్కొన్నారు. ఈ నిష్పత్తి వయస్సులో పెరుగుతుంది., మొత్తం 4సం॥ల పిల్లలో 91.3శాతంగా ఉంటే 8 సంవత్సరాల పిలల్లో 99.5 శాతంగా ఉంది.

5 సంవత్సరాల వయస్సులో 70శాతం మంది పిల్లలు అంగన్‌వాడీలు లేదా ప్రీప్రైమరీ తరగతులలో నమోదు అయ్యారు. కానీ 21.6%మంది 5వ ఏటనే 1వతరగతిలో చేరారు. 6వ సంవత్సరం వయస్సులో 32.8శాతం మందిఅంగన్‌వాడీ లేదా ప్రీప్రైమరీలో ఉంటే 46.4శాతం మంది 1వతరగతిలో, 18.7శాతం మంది రెండవ తరగతిలో నమోదు అయ్యారు.

ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థలలో నమోదు చూసినట్లయితే ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలు ఎక్కువ నమోదు అయ్యారు.ప్రైవేటు పాఠశాలల్లో బాలురు ఎక్కువగా నమోదు అయ్యారు. ఈ వ్యత్యాసం వారి వయసుతోపాటు పెరగడం జరిగింది..4 మరియు 5 సంవత్సరాల పిల్లల్లో 56.8శాతం బాలికలు మరియు 50.4శాతం బాలురు ప్రభుత్వ పాఠశాలల్లో చేరగా, 43.2శాతం మందిబాలికలు, 49.6శాతం బాలురు ప్రైవేటు పాఠశాలల్లో చేరారు. 6నుంచి8 సంత్సరాల పిల్లల్లో 61.1శాతం మంది బాలికలు మరియు 52.1శాతం బాలురు ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు అయ్యారు.

ఒకటో తరగతి విద్యార్థుల్లో 41.1శాతం మంది విద్యార్థులు మాత్రమే రెండు అంకెల సంఖ్యలనూ గుర్తించగలుగుతున్నారని, 58.9శాతం విద్యార్థులు రెండు అంకెల సంఖ్యలను గుర్తించలేక పోతున్నారని నివేదిక తెలియ జేస్తుంది. నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ మాత్రం ఒకటో తరగతి విద్యార్థులు 99వరకూ గల అంకె లను గుర్తించగలిగే సామర్థ్యం కలిగి ఉన్నారని చెపుతుంది.

పాఠశాలల్లో ప్రత్యేకించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను నమోదు చేసుకునే సమయంలో 2009నాటి విద్యాహక్కు చట్టంను ఉల్లఘించిన విషయాన్ని ప్రధానంగా ఈ నివేదిక వెల్లడిస్తోంది. ఆర్‌టిఇ ఆరేళ్ల వయసున్న చిన్నారులు పాఠశాలకు వెళ్లడాన్ని తప్పనిసరి చేసింది. కానీ ప్రభుత్వ పాఠశాలల్లో



ప్రీప్రైమరీ లేకపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఆరేళ్లకంటే తక్కువగా వున్న బాల బాలికలు నమోదు అవుతున్నారు. ఒకటో తరగతిలో ఉన్న ప్రతి పది విద్యార్థుల్లో నలుగురు ఐదేళ్ళలోపు ఉన్న వారు గాని, ఆరేళ్ల పైబడిన వారు గాని ఉండటం విశేషం. ఇది చిన్నారుల్లో నేర్చుకునే సామర్థ్యం ప్రభావితం చేస్తుంది. చిన్నారుల్లో ప్రారంభ భాష, ప్రారంభ సంఖ్యలు, సామాజిక భావోద్వేగాలతో కూడిన అభ్యసన సామర్థ్యాలపై ప్రభావం చూపుతోంది. ఒకటో తరగతి సమూహంలో దాదాపు 4-5 సంవత్సరాల మధ్య వయసున్న చిన్నారులు ఒకటో తరగతి స్థాయి పుస్తకాన్ని చదవగలిగారని నివేదిక తెలిపింది. మొదటి తగరతిలో పఠనస్థాయిల్లో ఆరుసంవత్సరాలలోపు 37.1శాతం మంది పిల్లలు అక్షరాలను గుర్తించగలిగారు. 7లేదా8 సంవత్సరాల విద్యార్థులు 76శాతం మంది అక్షరాలను గుర్తించగలిగారు. ప్రాథమిక తరగతులలో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో ఈ వ్యత్యాసం ఎక్కువగా ఉంది. పిల్లవాడు ఎంత తొందరగా పాఠశాలలో ప్రవేశిస్తాడో అతడు అంతే వేగంగా నేర్చుకుంటాడు మరియు భవిష్యత్ అభ్యసనానికి సంసిద్ధుడై ఉంటాడు. అందువలన పూర్వప్రాథమిక విద్యా దశలో పిల్లవాడికి కావలసిన కౌశాలాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఈ నివేదికలో తెలియజేయబడింది. తక్కువ వయసు గల పిల్లలను ప్రాథమిక తరగతిలోకి అనుమతించడం వల్లవారు నేర్చుకోవడంలో ప్రతికూలతలు ఏర్పడతాయి. వీటిని అధిగమిం చడం వారికి కష్టమవుతుందని నివేదిక పేర్కొంది.

పాఠశాలల్లో విద్యార్థులను లింగ ప్రాతిపదికన నమోదు చేసుకునే అంశాన్ని కూడా నివేదిక చర్చించింది. ప్రభుత్వ పాఠశాలల్లో బాలికల నిష్పత్తి ఎక్కువగా ఉంటే ప్రైవేటు పాఠశాలల్లో బాలుర నిష్పత్తి అధికంగా ఉంది. ప్రభుత్వ ప్రి-స్కూళ్లలో 56.8 శాతం మంది బాలికలు, 50.4 శాతం మంది బాలురు చేరితే ప్రైవేటు ప్రీ-స్కూళ్ళు లేదా పాఠశాలల్లో 43.2శాతం బాలికలు, 49.6శాతం బాలురు నమోదయ్యారని నివేదిక పేర్కొంది.

ఈ సారి ఆంధ్రప్రదేశ్ లో శ్రీకాకుళంలో జిల్లాలోని 60 గ్రామాలలో, 1172 కుటుంబాలలోని 4నుంచి 8 సంవత్సరాల 1382 మంది విద్యార్థులతో సర్వే నిర్వహించారు. మూడు అంశాలను పరిగణనలోకి తీసుకొని సర్వే నిర్వహించ బడింది. పూర్వ ప్రాథమిక విద్య మరియు ప్రాథమికవిద్యలో నమోదు, ఎర్లీ లెర్నింగ్ టాస్కులు, ప్రాథమిక పాఠశాల వయసు కంటే ముందే పాఠశాలలో చేరిన విద్యార్థుల స్థాయిని అంచనా వేయడం జరిగింది. అంగన్ వాడీ, ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థల్లో 4 సం॥ల వయస్సు నుంచి 8 సం॥ల వయసువరకూ ప్రతి విద్యార్థిని వారి ఇంటి వద్దనే ఈ సర్వే నిర్వహించడం జరిగింది.

భారతదేశం అంతటా అంగన్‌వాడీ నెట్‌వర్క్ ఉన్నప్ప టికీ, పాఠశాల విద్యకు సంసిద్ధత మరియు బాల్య అభివృద్ధి మరియు విద్యా కార్యకలాపాలకు ఐసిడిస్ వ్యవస్థ ఉన్నప్పటికీ పట్టణ మరియు గ్రామీణ వర్గాలలో ప్రైవేటు ప్రీస్కూల్స్ అత్యధిక ప్రాముఖ్యతను పొందాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నప్పటికీ ప్రీప్రైమరీ విద్యను అందించలేక పోతున్నవి. అంగన్‌వాడీ వర్కర్ల బహుళ ( వ్యాక్సినేషన్, మెటర్నల్ హెల్త్, మాల్ న్యూట్రిషన్ తదితరాలు) బాధ్యతల్లో ప్రీప్రైమరీ విద్య నామమాత్రమే. ఇందువలన కొన్ని వర్గాల పిల్లల మాత్రమే పాఠశాల విద్యకు సంసిద్ధతను పొందటం జరుగుతుంది. మూడేళ్ల వయసులో 30శాతం మంది కంటే తక్కువ మంది పిల్లలు, నాలుగేళ్ళ వయసులో 15.6శాతం మంది పిల్లలు ఎక్కడా నమోదు కాలేదని గణాంకాల ద్వారా తెలుస్తుంది. అందువలన పూర్వ ప్రాథమిక విద్యను పటిష్టం చేయాల్సిన ఆవశ్యకతను ఈ నివేదిక తెలియజేసింది. ప్రభుత్వ విద్యాశాఖలో భాగముగా అయితేనే బాలలందరికీ పూర్వప్రాథమిక విద్య అందించడం సాధ్యమని అనుభవాల సారాంశం. అందుకు నాలుగు రకాల నిర్మాణాత్మక చర్యలు చేపట్టాలి.

1. **సమర్థవంతమైన ఏర్పాట్లు:** ఎర్లీ చైల్డ్‌హుడ్ ఎడ్యుకేషన్ ఎలా ఉండాలి, పిల్లలను ప్రాథమిక విద్యకు ఎలా సంసిద్ధం చేయాలి అనే అంశంపై దేశంలో విస్తృతమైన చర్చలు జరిగినవి. 'నేషనల్ ఎర్లీచైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ పాలసీ-2013' లో కరిక్యులమ్ ప్రిన్సిపుల్స్ పేర్కొనబడినవి. ఎన్సీఈఆర్టీ 2019లో ప్రీస్కూల్ కరిక్యులమ్ మరియు దాని అమలుకు మార్గదర్శకాలు ప్రకటించింది. వాటి ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వాలు తగిన ఏర్పాట్లు (ఇన్‌స్ట్రక్షనల్ మెటీరియల్, టీచర్ ట్రైనింగ్, మానిటరింగ్, అసెస్‌మెమంట్ వంటివి) చేసుకోవాలి. ఎర్లీ చైల్డ్‌హుడ్ ఎడ్యుకేషన్ నిర్వహణలో అనుభవమున్న ప్రథమ్ , విక్రమశీల, అక్షర ఫౌండేషన్ వంటి సివిల్ సొసైటీ సంస్థల సహకారం తీసుకోవాలి.

2. **బోధనా సిబ్బంది ఎంపిక:** శిక్షణ పొందిన బాధ్యతాయుతమైన

**(తరువాయి 16వ పేజీలో)**

# CAA - NRC - NPR ప్రజలకు చేటు - రాజ్యాంగంపై వేటు

ఎస్. వెంకట్రావు




ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ), జాతీయ పౌరసత్వ రిజిస్టర్ (ఎన్ఆర్‌సి) జాతీయ జనాభా రిజిస్టర్ (ఎన్‌పిఆర్) లకు దేశవ్యాపితంగా తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సిఎఎ చట్టం దాంతోపాటు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్ఆర్‌సి-ఎన్‌పిఆర్‌లు మన లౌకిక రాజ్యాంగ మౌలిక స్వరూపాన్నే మార్చివేయడమేకాక, 130 కోట్ల మంది ప్రజలు తమ తాతలు తండ్రులనుండి ఈ దేశంలో నివసిస్తున్నట్లు ఆధారాలతో నిరూపించుకోవాల్సిన పరిస్థితి కల్పించడం, అలా నిరూపించుకోలేని లక్షలాది మంది ప్రజలను ముఖ్యంగా పేదలు, దళితులు, గిరిజనులు, సంచార ప్రజలను డిటెన్షన్ సెంటర్లకు తరలించే ప్రమాదం ఏర్పడ్డంతో ప్రజలు కుల మతాలకు అతీతంగా దేశవ్యాపితంగా ఆందోళనలు చేపట్టారు. వందకు పైగా విశ్వ విద్యాలయాలు, ఐఐటి, ఐఐఎం వంటి ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థులు వేల సంఖ్యలో రోడ్లమీదకు వచ్చి సిఎఎ నిరసన ప్రదర్శనల్లో పాల్గొంటున్నారు. అస్సాం, ఈశాన్యరాష్ట్రాలు ఆందోళనలతో అట్టుడికిపోతున్నాయి. యుపి, ఢిల్లీ, కర్నాటక, పశ్చిమబెంగాల్, కేరళతో సహా అనేక రాష్ట్రాల్లో ప్రజలు లక్షల సంఖ్యలో ప్రదర్శనల్లో పాల్గొంటున్నారు. దేశ విదేశాలకు చెందిన వేలాది మంది మేధావులు ఈ చట్టానికి, ఎన్ఆర్‌సి, ఎన్‌పిఆర్‌లకు వ్యతిరేకంగా సంతకాలు చేశారు. శాంతి యుతంగా జరుగుతున్న ఉద్యమాలపై బిజెపి పాలిత రాష్ట్రాల్లో జరిగిన పోలీసు కాల్పుల్లో అస్సాంలో అయిదుగురు, యుపిలో 20 మంది, కర్నాటకలో ఇద్దరు మరణించారు.

ఇంతపెద్ద ఎత్తున ప్రజలకు ఆందోళన కలిగిస్తున్న ఈ చట్టాలు, రిజిస్టర్ల గురించి వాద ప్రతివాదనలతో ప్రచార సాధనాలు నిండిపోతున్నాయి. ప్రభుత్వం వీటిని సమర్థిస్తుంటే, ప్రతిపక్షాలు, మేధావి వర్గం, విద్యార్థులు ఇతర ప్రజాతంత్ర వాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. చివరికి పౌరసత్వ బిల్లుపై పార్లమెంటులో మద్దతిచ్చిన పార్టీలు కూడా ఎన్ఆర్‌సిని వ్యతిరేకించాయి. 12 రాష్ట్రాల ప్రభుత్వాలు ఎన్ఆర్‌సిని వతిరేకిస్తూ ప్రకటనలు చేశాయి. కేరళ, పంజాబ్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలు సిఎఎకి వ్యతిరేకంగా శాసనసభల్లో తీర్మానాలు చేశాయి.

మరోవైపు వీటిపట్ల ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తం కావడం, అనేక రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకించడంతో కేంద్ర ప్రభుత్వం ప్రజలను మభ్యపుచ్చడానికి, ఉద్యమిస్తున్న వారిని గందరగోళపరచడానికి అనేక అసత్యాలు ప్రచారంలో పెడుతోంది.

మొదటిది, సిఎఎకీ, ఎన్ఆర్‌సికీ సంబంధం లేదని చెబుతోంది. రెండు, జాతీయ పౌరసత్వ రిజిస్టరుతో జాతీయ జనాభా రిజిస్టరుకు ఏ విధమైన సంబంధం లేదంటోంది. మూడు జనాభా రిజిస్టర్‌కూ జనాభా లెక్కలకూ మధ్య భేదం లేదనే విధంగా ప్రచారం చేస్తూ ప్రజలను గందరగోళ పరుస్తోంది. సిఎఎ-ఎన్ఆర్‌సి- ఎన్‌పిఆర్- జనాభా లెక్కల సేకరణ...ఈ నాలుగు అంశాలు ఒకే సారి వార్తల్లోకి రావడంతో నిజానికి ప్రజల్లో కూడా వీటిపై అనేక సందేహాలు ఉన్నాయి. అందువల్ల వీటిని గురించి విడివిడిగా తెలుసుకోవడం వాటి మధ్య సంబంధాలను గురించి తెలుసుకోవడం అవసరం.

సూటిగా చెప్పుకోవాలంటే పౌరసత్వ సవరణ చట్టం(సిఎఎ), జాతీయ పౌరసత్వ రిజిస్టరు (ఎన్ఆర్‌సి), జాతీయ జనాభా రిజిస్టరు (ఎన్‌పిఆర్)... ఈ మూడు ఒక్క తానులో గుడ్డలే. మన పూర్వీకుల త్యాగ ఫలంగా, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందిన భారత దేశ రాజ్యాంగాన్ని నాశనం చేసి మతతత్వ నిరంకుశ రాజ్యాన్ని స్థాపించడానికి ఆర్ఎస్ఎస్-బిజెపి పరివారం రూపొందించుకున్న వ్యూహంలో ఈ మూడూ ఒక భాగమే. ఈ మూడింటికీ, పదేళ్ల కొకసారి దేశ వ్యాపితంగా చేసే జనాభా లెక్కలకూ అసలు సంబంధం లేదు.

**పౌరసత్వ రక్షణ చట్టం (సిఎఎ) అంటే ఏమిటి?**

బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన పౌరసత్వ రక్షణ బిల్లు (సిఎబి-కాబ్) పార్లమెంటు ఉభయసభల ఆమోదం పొంది చట్టంగా మారింది కనుక దాన్ని పౌరసత్వ రక్షణ చట్టం-2019 (సిఎఎ-2019) అని అంటున్నారు.

1955 పౌరసత్వ చట్టానికి కొన్ని సవరణలు చేసి ఈ కొత్త చట్టం తీసుకువచ్చారు. కొత్త చట్టం ప్రకారం పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్‌ల్లో మతపరమైన అణచివేతవల్ల 2014కు ముందు వలస వచ్చిన ప్రజల్లో ముస్లింలకు మినహా మిగిలిన మతాల ప్రజలకు అంటే హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శీలు, క్రైస్తవులకు భారతీయ పౌరసత్వాన్ని ఇస్తారు. ముస్లిం ప్రజలకు మాత్రం పౌరసత్వం ఇవ్వరు. గతంలో భారత పౌరసత్వం ఇవ్వడానికి 11 సంవత్సరాలు దేశంలో నివసించాలన్న నిబంధన ఉండేది. దాన్ని కొత్త చట్టంలో అయిదేళ్లకు కుదించారు.

ఈ చట్టాన్ని మోడీ ప్రభుత్వం ఎందుకు తీసుకువచ్చింది?

పొరుగు దేశాల్లో మతపరమైన హింసకు గురవుతున్న ప్రజలను 'మానవతా దృష్టితో' ఆదుకునేందుకే ఈ చట్టం తెచ్చినట్లు ప్రభుత్వం చెబుతోంది.

మానవతా దృష్టితోనే ప్రభుత్వం ఈ చట్టం తెచ్చినట్టయితే కేవలం మూడు దేశాలకే ఎందుకు పరిమితం చేయాల్సి వచ్చింది? మన పొరుగున ఉన్న మయన్మార్‌లో మైనార్టీలైన రొహింగ్యా ముస్లింలు, హిందువులు శ్రీలంకలో క్రైస్తవ తమిళులు తీవ్రమైన హింసాకాండకు గురయ్యారు. వారిని ఎందుకు ఈ చట్టంలో చేర్చలేదు అంటే ప్రభుత్వం వద్ద సమాధానం లేదు. చివరికి పాకిస్తాన్ ముస్లింలలో అనేక మైనార్టీ తెగలు, ఉదాహరణకు అహ్మదీ తెగ వారు తీవ్రమైన హింసాకాండకు గురవుతున్నారు. మరి బిజెపి ప్రభుత్వ 'మానవతా' జాబితాలో వారు ఎందుకు చేరలేదు?

నిజంగా ప్రభుత్వం 'మానవతా దృష్టితో' వ్యవహరించాలనుకుంటే కేవలం మతపరమైన హింసాకాండకు గురైన వారికే ఎందుకు పౌరసత్వం ఇవ్వాలి? ఇంకా అనేక కారణాలతో అంటే జాతి, మతం, లింగం, తెగ, రాజకీయ అభిప్రాయాలు వంటి అనేక కారణాలతో వివిధ దేశాల్లో ప్రజలు హింసాకాండకు గురవుతున్నారు. అంతర్జాతీయ సూత్రాలు, దేశంలోని చట్టాలు ఏం చెబుతున్నా బిజెపి ప్రభుత్వం కేవలం మతపరమైన హింసాకాండకు గురైన వారిపట్ల, గురవుతామనుకునే వారిపట్ల మాత్రమే 'మానవతా దృక్పథం' ప్రదర్శించడం, అది కూడా ముస్లిమేతర మతస్తులపట్ల మాత్రమే ఈ 'మానవతా దృక్పథాన్ని' ప్రదర్శించి ముస్లింలను వదిలిపెట్టడం చూస్తే దీని వెనుక 'మానవత' లేదనీ, ఒక రాజకీయ వ్యూహంతో ఇదంతా చేస్తున్నదనీ అర్థం అవుతుంది.

ఆ వ్యూహం తెలుసుకోవాలంటే జాతీయ పౌరసత్వ రిజిస్టరు గురించి తెలుసుకోవాలి.

**జాతీయ పౌరసత్వ రిజిస్టరు (ఎన్ఆర్‌సి)**

భారతదేశంలో చట్టబద్ధమైన పౌరుల రిజిస్టరునే జాతీయ పౌరసత్వ రిజిస్టరు అంటారు. 1955 పౌరసత్వ చట్టం ప్రకారం భారత పౌరులుగా నమోదైనవారి వివరాలను ఇది నిక్షిప్తం చేస్తుంది. 1951లో మొదటిసారిగా జనాభా లెక్కలు సేకరించినప్పుడు ఈ జాతీయ పౌరసత్వ రిజిస్టరు తయారు చేశారు. అయితే దాన్ని మొన్నటివరకు తాజాపరచలేదు. ఎందుకంటే దాని అవసరం లేకపోయింది. కానీ ప్రత్యేకంగా అసోంలో ఎన్ఆర్‌సిని తాజా పరచాల్సి వచ్చింది. దానికి కారణం అక్కడ విదేశీ అక్రమ వలసదారులకు వ్యతిరేకంగా 1980వ దశకంలో పెద్ద ఎత్తున లేచిన ఆందోళన.

1971లో బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం జరిగినప్పుడు పెద్ద ఎత్తున బంగ్లాదేశ్ నుండి ప్రజలు అసోంలోకి వలస వచ్చారు. వారిలో హిందువులున్నారు, ముస్లింలున్నారు. ఈలోగా పశ్చిమ బెంగాల్ నుండి కూడా అనేకమంది హిందూ, ముస్లిం ప్రజలు అసోంకు వలస వచ్చారు. అక్రమ వలసలకు వ్యతిరేకంగా అసోంలో 1979లో పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమం బయలుదేరింది. అఖిల అసోం విద్యార్థి సంఘం (ఆసు), అసోం గణ సంగ్రామ్ పరిషత్ (ఆగ్సా)ల నేతృత్వంలో ఆరేళ్ల సుదీర్ఘ ఆందోళన అనంతరం 1985లో కేంద్ర ప్రభుత్వానికీ ఈ సంస్థలకూ మధ్య కుదిరిన ఒప్పందం మేరకు అసోంలో అక్రమ వలసదారులను ఏరివేసేందుకు జాతీయ పౌరసత్వ రిజిస్టరు (ఎన్ఆర్‌సి)ను తాజాపర్చాలని నిర్ణయించారు.

అసోంలో ఎన్ఆర్‌సిని తాజాపరిచే కార్యక్రమం సుప్రీం కోర్టు పర్యవేక్షణలో 2013లో ప్రారంభమైంది. దీన్ని అసోంకు మాత్రమే పరిమితం చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. 1951 ఎన్ఆర్‌సిలో పేర్లు నమోదయి ఉన్నవారినీ, ఇప్పటికీ రాష్ట్రంలో నివసిస్తున్న వారి సంతానాన్నీ కొత్త రిజిస్టరులో నమోదుచేశారు. 1971 మార్చి 24 అర్ధరాత్రి తరువాత దేశంలోకి ప్రవేశించిన వారందరినీ అక్రమ వలసదారులుగా గుర్తించడం ఈ రిజిస్టరు తాజాపరచడం వెనుక ఉద్దేశం. 2019 ఆగస్టు 31న తాజాపరిచిన తుది ఎన్ఆర్‌సి ప్రచురించబడింది. ఈ విధంగా ఎన్ఆర్‌సిని తాజాపరచడం ఒక్క అసోంలో మాత్రమే జరిగింది.

**ఎన్ఆర్‌సికీ పౌరసత్వ సవరణ చట్టానికీ సంబంధం ఉందా?**

సంబంధం ఉంది. అసోంలోని మొత్తం 3 కోట్ల 30 లక్షల మంది ప్రజల్లో 3 కోట్ల 10 లక్షల మంది మాత్రమే కొత్త రిజిస్టరులో నమోదయినారు. దాదాపు 20 లక్షల మంది ప్రజలు నమోదు కాలేదు. వారిలో నాటి బంగ్లాదేశ్ నుండి వలస వచ్చిన బెంగాలీ ముస్లింలు, హిందువులు ఉన్నారు. వారితోబాటు అనేక మూలవాసి జాతుల ప్రజలు 5 తరాల ఆధారాలు చూపలేక నమోదు కాలేదు. దాంతో అసోం ప్రజలే కాకుండా అక్కడ అధికారంలో ఉన్న బిజెపి ముఖ్యమంత్రితో సహా ఆ పార్టీ నాయకులు కూడా దీన్ని వ్యతిరేకించారు. అదీ గాకుండా ఎన్ఆర్‌సిని దేశమంతటికీ వర్తింపజేస్తామని హోం మంత్రి పార్లమెంటులో ప్రకటించడంతో బెంగాల్‌లో కూడా దీనిపై ప్రజల్లో పెద్ద ఎత్తున ఆందోళన ప్రారంభమైంది. దాంతో ఎన్ఆర్‌సి వల్ల అక్రమ వలసదారులుగా మారిపోయే ముస్లిమేతరులను సక్రమ వలస దారులుగా, తదుపరి దేశపౌరులుగా మారిపోవడానికి అవకాశం కల్పిస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ పౌరసత్వ సవరణ చట్టాన్ని (సిఎఎ) తీసుకువచ్చింది.

జాతీయ పౌరసత్వ రిజిస్టర్ వల్ల అసోంలో అక్రమవలసదారులుగా గుర్తింపు పొందిన సుమారు 20 లక్షల మంది ప్రజలను ప్రభుత్వం వివిధ శిబిరాల్లో చేర్చింది. వారికి ఎటువంటి భారత పౌరహక్కులు ఉండవు. వారి భవితవ్యం ఏమిటో తెలియని పరిస్థితి నెలకొంది. అయితే పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) వల్ల ఇటువంటి ప్రజల్లో ముస్లింలు మాత్రమే అక్రమ వలసదారులుగా మిగిలిపోతారని హిందువులకు భయం లేదని మోడీ-అమిత్ షా ద్వయం చెప్పజూస్తోంది. అయితే సిఎఎ తమకు అడ్డు చక్రం వేసి కాపాడుతుందని అసోంలోని బెంగాలీ హిందువులు కూడా నమ్మడం లేదు.

**ఎన్ఆర్‌సిని దేశవ్యాపితంగా విస్తరిస్తే..?**

ఎన్ఆర్‌సి వల్ల హిందువులు, క్రైస్తవులు ఇతర ముస్లిమేతర మతాల వారికి నష్టం రాకుండా పౌరసత్వ సవరణ చట్టం తెచ్చినట్లు బిజెపి-ఆర్ఎస్ఎస్ ప్రచారం చేస్తోంది. కానీ అది పూర్తిగా అవాస్తవం. ఎన్ఆర్‌సిని దేశవ్యాపితంగా విస్తరిస్తే ముస్లింలతోపాటు అన్ని మతాల ప్రజలు నష్టపోతారు. ఎలాగంటే...

1. అసోంలో ఎన్‌ఆర్‌సి వల్ల దాదాపు 20 లక్షల మంది ప్రజలు అక్రమ వలసదారులుగా మారారు. వారిలో సుమారు 12 లక్షల మంది హిందువులే. 1971కి ముందు తమ పూర్వీకులు బంగ్లాదేశ్‌లో నివసించినట్లు నిరూపించుకోలేని వారందరినీ అక్రమవలస దారులుగా ఎన్‌ఆర్‌సి ప్రకటించింది. చాలామంది గ్రామీణ పేద ప్రజల వద్ద 48 ఏళ్ల క్రితం తాము, లేక తమ పూర్వీకులు అసోంలో నివసించినట్లు చూపే ఆధారాలు లేవు. అసోంలో నివసిస్తున్న గిరిజన ఆదివాసీలూ, మూలవాసుల వద్ద కూడా ఇటువంటి ఆధారాలు లేవు. అందువల్ల ముస్లిం ప్రజలే కాకుండా పేద హిందువులు, ఆదివాసీలు కూడా దీని వల్ల నష్టపోయారు. ఇప్పుడు వీరందరికీ పౌరసత్వ సవరణ చట్టం కింద భారతీయ పౌరసత్వం ఇవ్వాలంటే ముందుగా వారు తాము బంగ్లాదేశ్ నుండి అక్రమంగా వలస వచ్చినట్లు అంగీకరిం చాలి. అసోం ఎన్‌ఆర్‌సి వల్ల అక్రమవలస దారులుగా తేలిన 12 లక్షల మంది హిందువుల్లో బంగ్లాదేశ్ నుండి వచ్చినవారే కాదు పశ్చిమ బెంగాల్ నుండి, ఉత్తర భారత దేశం నుండి వచ్చిన హిందూ, ముస్లింలు లక్షల మంది ఉన్నారు. అప్పుడు వీరు కూడా తాము భారతీయులం కాదనీ, బంగ్లాదేశ్ నుండి అక్రమంగా వలస వచ్చినవారమనీ పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) కింద అంగీకరించాలి. అప్పుడే వారిని అక్రమ వలసదారులుగా గుర్తించి ప్రభుత్వం సిఎఎ కింద భారత పౌరసత్వం కోసం దరఖాస్తులు చేసుకోమని చెబుతుంది.

2. అమిత్ షా గారు పార్లమెంటులో ప్రకటించినట్లు రేపు ఎన్‌ఆర్‌సిని దేశమంతటా అమలుచేస్తే ముందుగా జరిగేదేమిటి? ఒక్క కలం పోటుతో దేశంలోని 130 కోట్ల మంది ప్రజలు - హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు అందరూ భారతదేశ పౌరులుకాకుండా పోతారు. ఎన్‌ఆర్‌సిలో ఉన్న ఒక నిబంధన ఏమంటే దేశంలోని ప్రతి పౌరుడూ తను భారతీయుణ్ణేనని నిరూపించుకోవాలి. అంటే ఇన్నేళ్లూ ఈ దేశ పౌరులు కాని వారెవరో గుర్తించే బాధ్యత ప్రభుత్వం మీద ఉండేది. ఇప్పటినుంచీ మనం ఈ దేశ పౌరులమని రుజువు చేసుకోవాల్సిన అగత్యం మనకే కల్పించింది మోడీ ప్రభుత్వం. ఎలా నిరూపించుకోవాలి..?

- 26-1-1950 తర్వాత నుండి 1-7-1987 లోపు ఈ దేశంలో పుట్టిన ప్రతీ వ్యక్తీ ఈ దేశ పౌరసత్వానికి అర్హుడవుతాడు కాబట్టి ఆ కాలంలో పుట్టినట్టు నీవు ఇప్పుడు ఆధారాలు సమర్పించాలి.

- 2003లో పౌరసత్వ చట్ట సవరణ జరిగింది. దాని ప్రకారం 1-7-1987 నుండి 2003 సవరణ జరిగిన నాటి మధ్య కాలంలో భారతదేశంలో పుట్టిన వ్యక్తి తల్లిదండ్రులలో ఒకరైనా ఆనాటికి భారతీయ పౌరులై ఉన్నట్లు నిరూపించుకోవాలి.

- లేదా 2003 సవరణ తర్వాత ఈ దేశంలో జన్మించిన వ్యక్తి తల్లిదండ్రులిద్దరూ ఈ దేశ పౌరులైతేనే ఆ వ్యక్తికి పౌరసత్వం లభిస్తుంది. తల్లిదండ్రులిద్దరిలో ఒకరు ఈ దేశ పౌరులుగా ఉండి రెండోవారు పౌరులుగాకున్నా ఈ దేశంలోకి చట్ట సమ్మతంగా వచ్చి ఉంటే అటువంటి తల్లిదండ్రులకు ఈ దేశంలో జన్మించిన వ్యక్తికి కూడా పౌరసత్వం లభిస్తుంది. వీటికి తగిన ఆధార పత్రాలు చూపించాలి.

అంటే 1950 నుండి ఈ దేశంలో నివసిస్తున్నట్లు రికార్డులు సమర్పిస్తేనే నీకు ఎన్‌ఆర్‌సి ప్రకారం భారత పౌరసత్వం లభిస్తుంది. 130 కోట్ల మందిలో ఎంతమంది ప్రజలు ఇటువంటి రికార్డులు సమర్పించగలరు? పుట్టిన స్థలానికి సంబంధించి ఎక్కువమంది దగ్గర రుజువు ఉండదు. స్కూలు, 10వ తరగతి బోర్డు సర్టిఫికెట్‌లో పుట్టిన తేదీ ఉంటుంది తప్ప ఏ ఊళ్లో పుట్టిందీ ఉండదు. మునిసిపల్, పంచాయితీ రికార్డుల్లో జనన, మరణ రిజిస్టర్లు ఉంటాయి. వాటిలో నమోదయి వుండాలి. లేదా ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసవం జరిగినట్లు ధృవపత్రాలు వుండాలి. ఎవరి దగ్గర ఉంటాయి? ఇప్పుడు కావాలంటే ఎవరిస్తారు? అధికారుల్లో ఎవరిని ప్రశ్నించవచ్చు? అందునా గ్రామీణ ప్రాంతాల ప్రజల వద్ద రికార్డులు ఏముంటాయి? పొట్ట చేతబట్టుకుని బతుకుతెరువు కోసం వలసలు పోయిన కార్మికుల వద్ద ఏ రికార్డులుంటాయి? సంచార జాతులు, గిరిజనులు, దళితులు, ఇతర వెనుకబడిన తరగతులు రికార్డులు చూపగలరా?

3. ఎన్‌ఆర్‌సి ప్రకటించిన వెంటనే దేశమంతటా (అసోం మినహా) 130 కోట్ల మంది భారతీయులు తాము భారతీయులమని నిరూపించుకోవాలి. అలా నిరూపించుకోకపోతే అక్రమ వలసదారులై పోతారు. ఈ భయంతో ప్రజలు క్యూ లైన్లలో నిలుచో వలసి వస్తుంది. గతంలో మోడీ ప్రభుత్వం పెద్ద నోట్ల రద్దుతో ఏర్పడిన భయం వల్ల ఎన్ని కోట్ల మంది ప్రజలు క్యూ లైన్లలో నిలబడిందీ, ఎంత మంది ప్రాణాలు పోగొట్టుకున్నదీ మనం చూశాం. అప్పుడు డబ్బుకోసం నిలబడితే ఇప్పుడు భారతీయులంతా తమ శీలం (భారతీయుల మేనని) నిరూపించుకోవడం కోసం నిలబడాలి. అలా నిరూపించు కోలేని వారంతా హిందూ, ముస్లిం, క్రైస్తవ భేదం లేకుండా పరాయి దేశస్తులూ, అక్రమ వలసదారులూ అయిపోతారు. మూడుకోట్ల మంది జనాభా ఉన్న అసోంలో 20 లక్షల మంది అక్రమ వలసదారులుగా మారిపోతే 130 కోట్ల జనాభాలో ఎంతమంది మారిపోతారో ఊహించుకోవచ్చు.

అక్రమ వలసదారులుగా మారిపోయిన వారిలో కేవలం ముస్లింలను మినహాయించి మిగిలిన వారందరూ సిఎఎ ప్రకారం భారతీయ పౌరసత్వం పొందడానికి అర్హులవుతారు. కానీ ఎప్పుడు? వారంతా ముందుగా తాము అక్రమ వలసదారులమని అంగీకరించాలి. నీవు ఆంధ్రుడివి అయినా, తమిళుడివి అయినా లేక ఉత్తరప్రదేశ్‌కు చెందినవాడివి అయినా సరే బంగ్లాదేశ్ నుండో, పాకిస్తాన్‌నుండో లేక ఆఫ్ఘనిస్థాన్‌నుండో అక్రమంగా భారతదేశంలోకి వలస వచ్చానని అంగీకరించాలి. ఇతర దేశాల నుండి వచ్చానంటే నీకు 'క్షమాభిక్ష' లభించదు. ఎందుకంటే అమిత్ షా గారి చట్టం ప్రకారం ఈ మూడు దేశాల నుండి వలస వచ్చిన ముస్లిమేతరులకు మాత్రమే 'క్షమాభిక్ష' లభిస్తుంది. ముస్లింలకు ఆ 'క్షమాభిక్ష' కూడా లభించదు. ఎంత అన్యాయం!!

మొదటి అన్యాయం, భారతీయుడినై ఉండి నేను భారతీయుడినే అని నిరూపించుకోవలసి రావడం.

రెండవ అన్యాయం, నిరూపించుకోలేకపోతే, నేను భారతీయుడి నైనా అక్రమ వలసదారుడిని అని ఒప్పుకోవాల్సి రావడం.

మూడవ అన్యాయం, భారతీయుడినే అయినా ముస్లింను అయినందుకు నేను భారతీయ పౌరసత్వానికి అనర్హుణ్ణి కావడం.

4. ఇప్పటికే మనం భారతీయులం అని నిరూపించేందుకు ఆధార్ కార్డులున్నాయి. ఇవి భారత ప్రభుత్వంచేత జారీ చేయబడుతున్న కార్డులు. ఇవి కాకుండా ప్రతి అయిదేళ్లకూ, ఇంకా చెప్పాలంటే స్థానిక ఎన్నికలతో కలిపి చూసుకుంటే ప్రతి ఏటా తాజాపరుస్తున్న ఓటరు గుర్తింపు కార్డులున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసే రేషన్ కార్డులు ఇతరత్రా సవాలక్ష గుర్తింపు కార్డులున్నాయి. ఇన్ని గుర్తింపు కార్డులుండగా మరో సారి నేను భారతీయుణ్ణని గుర్తింపు పొందేందుకు ఎన్ఆర్సి పేరుతో మరో గుర్తింపు కార్డు అవసరం ఏమొచ్చింది?

5. అసోంలో ఎన్ఆర్సి అమలుకు 1,220 కోట్ల రూపాయలు ఖర్చయింది. దేశం మొత్తం మీద అమలు చేయాలంటే సుమారు 50 వేల నుండి 60 వేల రూపాయలు ఖర్చవుతుందని అంచనా. దీని కోసం ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖనే ఏర్పాటు చేయాల్సి వస్తుంది. అనేకచోట్ల గుర్తింపు కేంద్రాలు నెలకొల్పాలి. ఎన్ఆర్సిలో నమోదు కాకుండా 'అక్రమ వలసదారులు'గా మిగిలిపోయిన కోట్లాది మందిని ఏం చేస్తారు? బంగ్లాదేశ్కో, పాకిస్తాన్కో బలవంతంగా పంపలేరు కదా! పంపినా వాళ్లు స్వీకరించరు కదా! అప్పుడు వాళ్ల కోసం ప్రత్యేక శిబిరాలు నెలకొల్పాలి. ప్రస్తుతం అసోంలో ఇటువంటి శిబిరాలు ఏర్పాటు చేశారు. దీనికి ఖర్చు ఎంతవుతుంది?

అందువల్ల బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్ఆర్సి, సిఎఎ చట్టాల వల్ల ముస్లింలకే కాదు హిందువులకూ ఇతర భారతీయులకు కూడా తీవ్ర నష్టం జరుగుతుంది.

**జాతీయ జనాభా రిజిస్టరు (ఎన్పిఆర్)**

సిఎఎ- ఎన్ఆర్సిలపై ఒకవైపు దేశవ్యాపితంగా నిరసన వ్యక్తమవుతుండగానే మరోవైపు కేంద్ర ప్రభుత్వం జాతీయ జనాభా రిజిస్టరు (ఎన్పిఆర్)ని తాజాపరచడానికి చర్యలు ప్రారంభించింది. పౌరసత్వ రిజిస్టరు తయారీకి సన్నాహకంగా ఈ జనాభా రిజిస్టరు రూపొందిస్తున్నందున దీనిపైన కూడా దేశవ్యాపిత నిరసన వ్యక్తమవుతోంది. జనాభా రిజిస్టరు తాజాపరచడం కోసం కేంద్ర మంత్రి వర్గం 8,500 కోట్ల రూపాయలు కేటాయించింది. ఈ కార్యక్రమం 2020 ఏప్రిల్లో ప్రారంభమై సెప్టెంబర్కు పూర్తవుతుంది.

**జనాభా లెక్కలు, జనాభా రిజిస్టరు (సెన్సెస్-ఎన్పిఆర్)**

చాలా మంది జనాభా రిజిస్టర్ అంటే జనాభా లెక్కలు అని అనుకుంటున్నారు. ప్రభుత్వం కూడా అలా గందరగోళ పరచడానికి ప్రయత్నిస్తోంది. కానీ జనాభా లెక్కలకూ, జనాభా రిజిస్టర్కూ సంబంధం లేదు. జనాభా లెక్కలు ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయి. 2021లో జనాభా లెక్కల సేకరణ జరగాలి. జాతీయ జనాభా రిజిస్టరు (ఎన్పిఆర్) నమోదు కార్యక్రమం 2020లోనే జరుగుతుంది. అయితే జనాభా రిజిస్టరు నమోదుతోబాటు అధికారులు జనాభా లెక్కలకు సంబంధించిన ఇళ్ల లెక్కింపు కూడా చేపడతారు. జనాభా లెక్కల కార్యక్రమంలో ఇళ్ల లెక్కింపు, వాటి వివరాలు సేకరించడం మొదటి దశ. ఈ రెండూ ఒకే సమయంలో జరిగినా ఈ రెండు కార్యక్రమాలకు సంబంధం లేదు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 9 నుండి 28 మధ్య అసలు జనాభా లెక్కల సేకరణ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రజల పదేళ్ల అభివృద్ధి, వివిధ పథకాలకు సంబంధించిన విస్తృతమైన సమాచారం సేకరిస్తారు. దేశ వ్యాపితంగా 30 లక్షల మంది జనాభా సేకరణ సిబ్బంది 20 రోజుల్లోప్రజల సామాజిక స్థాయి, ఆర్థిక స్థితి, విద్య, గృహాలు, ఇళ్లలో సదుపాయాలు, పట్టణీకరణ, సంతానం, మరణాల రేటు, ఎస్సీ, ఎస్టీల స్థితి, లింగ నిష్పత్తి, భాషలు, మతం, వలసలు, అంగవైకల్యం వగైరా అనేక విషయాలు నమోదు చేస్తారు. అంతేకాదు ప్రజల వృత్తి, పరిశ్రమలు, వ్యాపారాలు, వ్యవసాయ కార్మికులు, పట్టణ కార్మికుల వగైరా అంశాలు కూడా నమోదు చేస్తారు. 1872లో ప్రారంభమైన జనాభా సేకరణ గత 130 ఏళ్లుగా దేశంలో కొనసాగుతోంది.

ఇంతకీ జాతీయ జనాభా రిజిస్టరు (ఎన్పిఆర్) అంటే దేశ ప్రజల సాధారణ సమాచారాన్ని సేకరించి నిల్వ చేసేదే జాతీయ జనాభా రిజిస్టరు. 2010లో దీన్ని మొట్టమొదట రూపొందించారు. తరువాత 2015లో తాజాపరిచారు. 1955 పౌరసత్వ చట్టం, 2003 పౌరసత్వ నిబంధనల ప్రకారం పౌరులకు సంబంధించిన సమాచారాన్ని గ్రామ, పట్టణ, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో సేకరించి భద్రపరుస్తారు. జనాభా రిజిస్టరుకీ పౌరసత్వ రిజిస్టర్కీ తేడా ఏమిటి? ఒక ప్రాంతంలో ఎంతమంది భారతీయ పౌరులున్నారో పౌరసత్వ రిజిస్టర్ నమోదు చేస్తుంది. దేశం మొత్తం కలిపితే అది జాతీయ పౌరసత్వ రిజిస్టర్ (ఎన్ఆర్సి) అవుతుంది. కానీ వారు భారతీయ పౌరులా కాదా అన్న దానితో నిమిత్తం లేకుండా ఒక ప్రాంతంలో ఎంతమంది ప్రజలున్నారో జనాభా రిజిస్టర్ (ఎన్పిఆర్) నమోదు చేస్తుంది.

జాతీయ పౌరసత్వ రిజిస్టరు (ఎన్ఆర్సి), జాతీయ జనాభా రిజిస్టరు (ఎన్పిఆర్).. రెండూ వేరయినా వీటి మధ్య సంబంధం ఉంది. ఒకసారి జనాభా రిజిస్టర్ పూర్తయిన తరువాత వారిలోనుండి పౌరులను వేరుచేసి పౌరసత్వ రిజిస్టర్ రూపొందిస్తారు. మిగిలిన వారు అక్రమ వలసదారులవుతారు. జనాభా రిజిస్టర్ పూర్తయితే 90 శాతం పౌరసత్వ రిజిస్టర్ పని పూర్తయినట్లే నన్నమాట. అంటే పౌరసత్వ రిజిస్టర్ రూపకల్పనలో తొలి చర్య జనాభా రిజిస్టర్ రూపకల్పన. ఆందోళన చేస్తున్న ప్రజలను మభ్యపెట్టడం కోసం ఈ రెండు రిజిస్టర్లకు మధ్య సంబంధం లేదని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నా వాస్తవానికి మాత్రం ఈ రెండు ఒకదానికి ఒకటి సంబంధించినవే.

2010 జనాభా రిజిస్టరు నమోదు పత్రంలో లేని కొన్ని కొత్త ప్రశ్నలను మోడీ ప్రభుత్వం కొత్త నమోదు పత్రంలో చేర్చింది. పాత

నమోదు పత్రంలో వ్యక్తిపేరు, తల్లిదండ్రుల పేర్లు, పుట్టిన తేదీ, అడ్రసు వగైరాలతోబాటు ఆ ప్రాంతంలో ఎన్నాళ్ల నుండి ఉంటున్నారో తెలపాల్సి ఉండేది. కానీ మోడీ ప్రభుత్వం జారీ చేసిన కొత్త నమోదు పత్రంలో పై ప్రశ్నలకు అదనంగా తండ్రి, తల్లి ఎక్కడ పుట్టారు, ఎప్పుడు పుట్టారు? మీరు ఇంతకు ముందు ఎక్కడ నివసించారు? ఆధార్, పాన్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ కార్డు, మొబైల్ ఫోన్ నెంబర్‌లు అడుగుతున్నారు. అంటే పౌరసత్వ రిజిస్టర్ నమోదు కోసం అడిగే చాలా ప్రశ్నలు జనాభా రిజిస్టర్ నమోదు పత్రంలో అడుగుతున్నారన్నమాట. పేద, మధ్య తరగతి ప్రజలు తాము పుట్టిన తేదీలు, ప్రదేశాల గురించిన వివరాలు ఇవ్వడమే కష్టం, ఇక తమ తల్లిదండ్రులు ఎప్పుడు పుట్టారు, ఎక్కడ పుట్టారు అన్న వివరాలు నిరూపించే పత్రాలు సమర్పించమంటే ఎక్కడి నుండి తేగలరు? అలా తేలేని వారందరినీ అక్రమ వలసదారులుగా వేరుచేసి నిర్బంధ శిబిరాల్లో (డిటెన్షన్ సెంటర్స్‌లో) చేరుస్తామంటే ఎంతవరకు న్యాయం?

పౌరసత్వ రిజిస్టర్‌కూ, జనాభా రిజిస్టర్‌కూ మధ్య ఎలాంటి సంబంధం లేదనీ, జనాభా రిజిస్టర్‌లో నమోదుకోసం తాము ఎటువంటి ఆధార పత్రాలు అడగబోమని కేంద్ర మంత్రి జవదేకర్ పత్రికా సమావేశంలో పదేపదే చెప్పారు. కానీ ఈ రెంటికీ సంబంధముందని చట్టమే చెబుతోంది. పౌరసత్వ చట్టంలోని 14ఎ సెక్షన్ ప్రకారం కేంద్ర ప్రభుత్వం ప్రతి భారతీయ పౌరుని రిజిస్టరును తప్పనిసరిగా నమోదుచేసి, ప్రతి పౌరునికి గుర్తింపు కార్డు ఇవ్వడంతో పాటు 'భారతీయ పౌరుల జాతీయ రిజిస్టరు' నిర్వహించాలి. 2003 పౌరసత్వ నిబంధనల్లో 'జనాభా రిజిస్టర్' అనే దాని గురించి పేర్కొన్నారు. ఈ నిబంధనల ప్రకారం పౌరసత్వ రిజిస్టరు రూపొందించేందుకు, దానిలో చేర్చేందుకుగాను ముందుగా 'జనాభా రిజిస్టరులో' సేకరించిన సమాచారాన్ని పరిశీలించి, ధృవీకరించాలి.

జనాభా రిజిస్టరు నమోదుకోసం ఎటువంటి పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదు, బయోమెట్రిక్ డేటా కూడా అవసరం లేదు అని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నది కూడా అసత్యమే. ప్రాథమిక దశలో మనం చెప్పిన విషయాలు నమోదు చేసుకుంటారు. కానీ తరువాత ఎన్‌ఆర్‌సి రూపకల్పన సమయంలో ఆ వివరాలకు సంబంధించిన పత్రాలు కావాలని అడుగుతారు. ఇక బయోమెట్రిక్ డేటాకు సంబంధించి ఇప్పటికే 98 శాతం ప్రజల డేటా నమోదయి ఉంది గనుక ఎన్‌ఆర్‌సి కోసం దాన్ని వాళ్లు ఉపయోగించుకోవచ్చు.

మొత్తం మీద చూసినప్పుడు ఎన్‌ఆర్‌సి కోసమే మోడీ ప్రభుత్వం హడావిడిగా ఇప్పుడు జనాభా రిజిస్టరు తయారు చేస్తోందన్నది స్పష్టం. కాకపోతే ప్రస్తుతం ప్రజల్లో ఎన్‌ఆర్‌సి పట్ల తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది గనుక అసలు సంగతి చెప్పకుండా గుట్టుగా పని కానిచ్చేందుకు ప్రయత్నిస్తోంది.

నరేంద్ర మోడీ ప్రభుత్వ కుట్రపూరితమైన ఈ పథకాన్ని గమనించినందు వల్లనే కేరళ ప్రభుత్వం ఎన్‌ఆర్‌సినే కాదు జనాభా రిజిస్టరు నమోదు కార్యక్రమాన్ని కూడా తమ రాష్ట్రంలో చేపట్టబోమని ప్రకటించింది. కేరళతోపాటు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కూడా జనాభా రిజిస్టరును అమలు చేయబోమని ప్రకటించింది. ఎన్‌ఆర్‌సిని మన రాష్ట్రంలో అనుమతించబోమని ప్రకటించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి జనాభా రిజిస్టరుపై మాత్రం మౌనం వహించడం ప్రజలను మోసగించడమే.

**డిటెన్షన్ సెంటర్లు**

అస్సాంలో ఎన్‌ఆర్‌సి వల్ల అక్రమ వలసదారులుగా తేలిన 20 లక్షల మంది ప్రజలను డిటెన్షన్ సెంటర్లలో నిర్బంధించారు. వారికి ఎటువంటి పౌరహక్కులుండవు. వారు ఈ దేశ పౌరులు కారు గనుక ఉద్యోగం చేయడానికి వీల్లేదు. ప్రభుత్వ పథకాలు వర్తించవు. స్వేచ్ఛగా తిరగడానికి లేదు. ఇప్పటికే ఆ రాష్ట్రంలో 6 డిటెన్షన్ సెంటర్లు నడుస్తున్నాయి. ఇంకా అనేక శిబిరాలు నిర్మిస్తున్నారు. రేపు దేశవ్యాపితంగా ఎన్‌ఆర్‌సి అమలైతే తల్లి, తండ్రి ఎక్కడ, ఎప్పుడు పుట్టారో నిరూపించుకోలేని, వారి పౌరసత్వానికి సంబంధిచిన పత్రాలు చూపలేని కోట్లమందిని నిర్బంధించడానికి ఇప్పటి నుండే దేశవ్యాపితంగా ఇటువంటి అనేక నిర్బంధ శిభిరాలు నిర్మించడానికి కేంద్ర నిధులు కేటాయించింది. కర్నాటక వంటి రాష్ట్రాల్లో నిర్మాణాలు జరుగుతున్నాయి.

ఒక రకంగా దేశంలో ఫాసిస్టు దమనకాండకు సిఎఎ-ఎన్‌ఆర్‌సి-ఎన్‌పిఆర్‌లు సాధనాలుగా మారబోతున్నాయి కనుకనే దేశంలో మైనారిటీ ప్రజలే కాకుండా మతాలకు అతీతంగా అన్ని సెక్షన్ల ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. ప్రజావ్యతిరేకమైన ఈ సిఎఎనీ, ఎన్‌ఆర్‌సి దానిలో భాగంగా ఏప్రిల్ నెలలో నమోదుకోసం మనముందుకు వస్తున్న ఎన్‌పిఆర్ (జనాభా రిజిస్టరు)ను మన మంతా కలిసికట్టుగా వ్యతిరేకించాలి. 'హమ్ జవాబ్ నహీ దేంగే' (మేం సమాధానం చెప్పం) అనేది అందరి నినాదం కావాలి.

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

**"ఐక్యఉపాధ్యాయ"** కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపి స్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండటం వలన ప్రచురించడం ఇబ్బందిగా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు.

**- సంపాదకవర్గం**

## సకాలంలో వార్తలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"కు** పంపే వార్తలు, ఫోటోలు ప్రతినెల 30,31 తేదీలలోపు పంపగలరు. ఆ తదుపరి వచ్చినవి ప్రచురణకు తీసుకొనుట సాధ్యపడదు.

**- సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

(10వ పేజీ తరువాయి)

ఉపాధ్యాయులు నిర్దిష్ట సమయసారణితో పనిచేస్తేనే ప్రీప్రైమరీ విద్యాబోధన సాధ్యం కాగలదు. అందుకు అనువుగా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా ప్రీప్రైమరీ టీచర్స్‌కేడర్‌ను సృష్టించాలి. ఈలోగా అవసరానికిమించి అదనంగా ఉన్న ఉపాధ్యాయులను, కాంట్రాక్ట్ ఉపాధ్యాయులను ఏర్పాటు చేసుకోవాలి. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు కూడా ప్రీప్రైమరీ టీచర్లను నియమించు కోవచ్చు.

3. **కేంద్ర నిధుల వినియోగం:** ప్రీప్రైమరీ ఎడ్యుకేషన్ పైలట్ ప్రాజెక్ట్ కోసం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలి. గత రెండేళ్ల కాలంలో కొన్ని రాష్ట్రప్రభుత్వాలు ఎస్ఎస్ఎ నిధులనుంచి ప్రీప్రైమరీ విద్యకోసం పెద్దమొత్తంలో ఖర్చుచేయడం జరిగింది. పంజాబ్,హిమాచల్‌ప్రదేశ్,మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఒక్కోదానికి రూ. 45కోట్లు కంటే ఎక్కువగా కేంద్ర నిధులు లభించడంతో, వాటితో నాణ్యమైన ప్రీప్రైమరీ విద్య అందించే ఏర్పాటు చేసుకున్నవి. చాలా రాష్ట్రాలలో తమకు లభించే నిధులు అంగన్‌వాడీ కేంద్రాలకే వెచ్చించడం జరుగు తుంది. నిధుల వినియోగంలో రాష్ట్ర ప్రభుత్వాలు వ్యూహాత్మకంగా వ్యవహరించగలిగితే ప్రీప్రైమరీ విద్యాభివృద్ధి ఆశించినస్థాయిలో జరుగుతుంది.

4. **ఆచరణీయ మార్గం చేపట్టాలి:** ఒకేసారి సార్వత్రిక ప్రీప్రైమరీ విద్య సాధ్యం కాకపోతే దశలవారీగా చేపట్టాలి. మొదట ఎక్కువ నమోదు కాగలిగే పెద్దస్కూళ్లలో ప్రారంభించాలి. ఉదాహరణకు గుజరాత్ రాష్ట్రంలోని 19శాతం (6,600) ప్రభుత్వ పాఠశాలల్లోని ఒకటవ తరగతి లో 47శాతం మంది 5-6సంవత్సరాల పిల్లలు ఉన్నారు. ఆ పాఠశాలలు మొదటిదశ ప్రీప్రైమరీ స్కూలింగ్ అమలుకు అనువుగా ఉంటాయి. అన్ని రాష్ట్రాల్లోనూ అలాంటి స్కూళ్ళను గుర్తించి మొదటి దశ ఆయా పాఠశాలల్లో అమలు చేయాలి.

2020సంవత్సరం 'రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్-2010' యొక్క పదో వార్షికోత్సవం జరుపుకోబోతుంది. ఈ యాక్ట్ గత పదేళ్లలో సాధించినదేమిటో అసర్ రిపోర్ట్ ద్వారా మనం అంచనా వేయవచ్చు. ఈ సందర్భములో యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్-2019లో గుర్తించినట్లుగా ప్రీప్రైమరీ విద్యను బలోపేతం చేయడం ద్వారా పాఠశాల విద్యకు పిల్లలను సంసిద్ధులని చేయడం అదేవిధంగా, పూర్వప్రాథమిక విద్యలో అందరు పిల్లలు నమోదు అయ్యేట్లు చూడటం, ప్రభుత్వ ప్రైవేటు ప్రీప్రైమరీ మరియు ప్రాథమిక పాఠశాలలో వ్యత్యాసాలను తొలగించడం, నమోదు విషయంలో లింగవివక్షను రూపుమాపడం వంటివి ప్రధాన అంశాలుగా చూసినట్లయితే ఈ నివేదిక సమాజ ప్రాధాన్యతలేమిటో, ప్రభుత్వాల ప్రాధాన్యతలేమిటో భవిష్యత్ తరాల పిల్లలకు మనం చేయాల్సిన కర్తవ్యాన్ని ఉద్బోధించింది.

## రచయితలకు ఆహ్వానం

సృజనాత్మకత, అభ్యుదయ భావజాలం కల్గిన రచనలను ఐక్యఉ పాధ్యాయ పాఠకులకు అందించాలనే లక్ష్యంతో కథలు, వ్యాసాలు, కవితలు పంపవలసిందిగా రచయితలను ఆహ్వానిస్తున్నాము. సామాజిక వాస్తవాన్ని ప్రతిబింబించే ఏ అంశాన్నైనా వస్తువుగా తీసుకుని రచనలు పంపండి. అనుకరణ, అనువాదం కాకుండా స్వీయ రచనలు అయి ఉండాలి. హామీ పత్రం జతపరచండి. ప్రచురనార్హమైన రచనలను సమయానుకూలంగా "ఐక్యఉ పాధ్యాయ"లో ప్రచురిస్తాము. రచనతోపాటు రచయిత ఫోటో, చిరునామా, ఫోన్ నంబర్ పంపండి.

– సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ

రచనలు పంపవలసిన చిరునామా

**ఎడిటర్, ఐక్యఉపాధ్యాయ,** 27-31-11, గవర్నర్‌పేట, పాలపర్తివారి వీధి, విజయవాడ-520002

మెయిల్ : **ikyopadhyaya1975@gmail.com**

## ఐక్యఉపాధ్యాయ పత్రిక చందా రేట్లు

| | | |
|---|---|---|
| విడి పత్రిక | రూ. | 15.00 |
| సంవత్సరం చందా | రూ. | 150.00 |
| అర్థ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. | 650.00 |
| దశాబ్ది చందా (10 సం॥లు) | రూ. | 1250.00 |

## ఐక్యఉపాధ్యాయలో ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | రూ. | 30,000.00 |
| 2,3 కవర్ పేజీ (కలర్) | రూ. | 20,000.00 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్) | రూ. | 10,000.00 |
| ॥ ఆప్షనల్ | రూ | 11,000.00 |

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్య మాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతోపాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకు వస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్తరాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్యఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ. 520002.

ఇ-మెయిల్:**ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.?

**– సంపాదకవర్గం**

ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా....

# సైన్సు ప్రజలందరికీ చెందకపోతే...?

సమాజాభివృద్ధి కి సైన్స్ సహకారం, సైన్స్ అభివృద్ధికి కి సమాజ సహకారం, పరస్పర అభివృద్ధికి దోహదపడ్డాయ్. సైన్సు జీనోమ్ దాకా వెళితే, సమాజం లోని మానవ సగటు ఆయుఃప్రమాణం 80 సంవత్సరాల దాకా పెరిగింది. ఇలా పెరిగిన సైన్స్ విజ్ఞానం సమాజ అవసరాలు తీరుస్తుందా?

కొద్ది మందికి ఉపయోగపడి, మిగిలిన వారిని హరిస్తుందా? సైన్స్ ప్రజలందరి సమిష్టి కృషితో ఉత్పత్తి చేసిన సాధనం. సమిష్టిసాధనం ప్రజలందరికీ చెందాల్సి ఉంది. కానీ ఇది మార్కెట్ చేతుల్లో అంటే పెట్టుబడిదారుల చేతుల్లో సరళీకరణ యుగంలో కొద్ది మందికి ఉపయోగపడే, లాభాలు ఆర్జించే సరుకుగా మారింది. దీని పర్యవసానం మానవజాతి అనుభవిస్తుందా? జాగ్రత్తగా గమనిస్తే అవుననే సమాధానం వస్తోంది.



ఎస్.వెంకటేశ్వర్లు
యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు

భూమి ఆవిర్భావం చెంది 450 కోట్ల సంవత్సరాలని చెబుతున్నారు . భూమ్మీద తెలివైన జాతి హోమో సేపియన్స్ అంటే తెలివైన జీవులు, ఇవే నేటి మానవుల పూర్వ రూపము. ఈ మానవుడు జంతువుల నుంచి విడివడి, స్థిరనివాసాలు ఏర్పరచుకోవడానికి, వ్యవసాయం, చేతి వృత్తులు చిన్న చిన్న పరిశ్రమలు ఆధునిక జీవితం దాకా ఏర్పడ్డానికి కీలకమైనది పనిముట్లు అభివృద్ధి మాత్రమే. ఈ పనిముట్లు అభివృది ప్రకృతితో ఘర్షణ పడుతూ, నిరంతరం నూతన పరికరాలు తయారు చేసుకుంటూ, పచ్చి ఆహారం తినే దశ నుంచి రాకెట్లను ఆకాశంలోకి పంపించే దాకా అద్భుతమైన విజ్ఞానాన్ని మానవుడు సమకూర్చుకున్నాడు .. అయితే ఈ విజ్ఞానం ప్రజలందరికీ చేరువ కావడంలో లోపం కనిపిస్తుంది.

**ఆరోగ్యం**

ఇరాక్ యుద్ధం కోసం అమెరికా వారానికి 200 కోట్ల డాలర్లు ఖర్చు చేసిందని చెబుతారు. ఇటీవల ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం 3 కోట్ల మంది పసిపిల్లలు నివారించుటకుఅవకాశం ఉన్న జబ్బుల బారినపడి చనిపోతున్నారని, ఇవి కాకుండా ఏటా ఒక లక్షమంది పిల్లలు క్షయతో చనిపోతున్నారు అని చెప్పింది. మన దేశంలో అయితే కుష్టు వ్యాధిగ్రస్తులు, అలాగే ఫ్లోరోసిస్ వ్యాధిగ్రస్తులు 6 కోట్ల మంది దాకా ఉండే అవకాశం ఉందని చెబుతున్నారు. వీరి ఆరోగ్యం గురించి బడ్జెట్లో ఖర్చు పెట్టాల్సిన ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసి ఆయుధాల కొనుగోలు కోసం వాటి తయారీ కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. దీన్ని మనం ఎలా చూడాలి. మానవాభివృద్ధిని పెంచడానికి వాడాల్సిన సైన్స్ మార్కెట్ పోటీలో సరుకు గా మారి పోయింది. కృత్రిమ యుద్ధ పోటీలను సృష్టించే అమెరికా లాంటి పెట్టుబడిదారీ దేశం ఆడుతున్న భయానకమైనక్రీడలో

తృతీయ ప్రపంచ దేశాలు బలైపోతున్న తీరు గమనిస్తే, సైన్స్ఎవరి ప్రయోజనాల కోసం పని చేస్తుందో తెలుస్తుంది. ఈరోజు ప్రపంచాన్ని గడగడలాడిస్తున్నకరోన పై యుద్ధం ప్రకటించన ప్రజా చైనా,మరో ప్రక్క దీనిని ఎలా ఎదుర్కోవాలో అర్థం కాక తల పట్టుకుంటున్న ఇతర దేశాలు గమనిస్తే ప్రజలకు సైన్సు ని చేరువచేసి అనారోగ్యాన్ని గురికాకుండా కాపాడటం, ఒకవేళ అనారోగ్యానికి గురి అయితే తక్షణ చర్యలు తీసుకోవడం ఎలాగో చైనా చేసి చూపుతుంది. ప్రత్యేకించి భారతదేశం లాంటి దేశం సంవత్సరానికి 24 వేల కోట్ల రూపాయలు ఆయుధాల కోసం డబ్బులు హెచ్చరించే బదులు ప్రజారోగ్యం కోసం కృషి చేస్తే భవిష్యత్తులో భారతదేశం ఆరోగ్య భారత దేశం మారుతుంది అనదానిల్లో సందేహం లేదు.

**పర్యావరణం**

శిలాజ ఇంధనాల నుండి వెలువడుతున్న కర్బన వాయువుల వల్ల భూగోళం వేడెక్కి జీవులను నాశనం చేస్తున్నాయని పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. భూ వాతావరణం 0.2 శాతం ఉష్ణోగ్రత పెరిగినా దీని ప్రభావం వల్ల సముద్ర మట్టం పెరిగి నివాస ప్రాంతాలు, ఆహార ఉత్పత్తి చేసే భూమి నీటిపాలు అవుతుందని శాస్త్రవేత్తలు పదేపదే హెచ్చరికలు జారీ చేస్తున్నారు.నాసా ఇటీవల చెప్పినది ఏమిటంటే 2070 నాటికి ధ్రువ ప్రాంతపు మంచు కరిగి పోతుందని, దీని వల్ల సముద్రంలో నివసించే plamktanlu అనే సముద్రపుజీవులు నాశనం చెందుతాయని వీటి మీద ఆధారపడి జీవించే సముద్ర జలచరాలు పూర్తిగా అంతరించిపోతాయని తద్వారా మానవ వినాశనం జరుగుతుందని హెచ్చరికలు జారీ చేసింది. కానీ హెచ్చరికలు అమెరికా లాంటి దేశాలు పెడచెవిన పెట్టి ప్రపంచ వ్యాప్తంగా వ్యర్థాలను వెదజల్లుతూ విపరీతమైన మానవ వినాశనానికి కారణం అవుతుంది. అభివృద్ధి పేరుతో ప్రకృతి వనరులను విపరీతంగా ఖర్చు చేస్తున్నారు. ప్రపంచంలోనే కార్లు వాడే వాళ్ళ సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. ఏసీలు, కార్లు, వినియోగం వల్ల కార్బన్ మోనాక్సైడ్ లాంటి పదార్థాలు వెలువడి పర్యావరణాన్నీ నాశనం చేస్తున్నాయి. ప్రపంచ గ్రీన్హౌస్ వాయువుల్లో 25 శాతం పైగా విడుదల చేస్తున్న అమెరికా, అది ప్రపంచ వ్యాపితంగా విస్తరింప చేస్తున్న వినిమయ సంస్కృతి ఈ

ఉపద్రవానికి కారణమని నిపుణులు చెబుతున్నారు. దీని ప్రభావం వల్ల అనేక దేశాల వైశాల్యం తగ్గిపోతుంది. సముద్రమట్టం కనుక 5 మీటర్ల పెరిగితే బంగ్లాదేశ్, ఈజిప్ట్‌లో చాలా భాగం సముద్రంలో కలిసి పోతుంది. ఇదే కాదు మంచుపై ఆధారపడి బ్రతికే అనేక జాతులు అంతరించిపోతాయి. ఆఫ్రికా, అమెరికా, ఆసియా ఖండంలోనే అనేక ప్రాంతాలు దుర్భిక్షంకి గురిఅవుతాయి. ఇలాంటి వాతావరణ మార్పుల వల్ల తుఫాన్లు, వరదలు పెరుగుతాయి. ఇప్పటికైనా ప్రపంచంలో గ్రీన్హౌస్ వాయువు ఉత్పత్తి చేసే పదార్థాల వినియోగాన్ని తగ్గించాలి. అలాగే కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూర్చే విధానాలను మానుకోవాలి. అలా కాకపోతే వాతావరణ దుర్భిక్షం ఏర్పడి మానవ జాతి మనుగడ ఇబ్బంది పడే పరిస్థితి ఉంది.

**ఆహార ఉత్పత్తులు**

మొక్కజొన్న, చెరుకు, సోయా చిక్కుడు, పామాయిల్ లాంటివి మానవులు ఆహారంగా తినడానికి ఉపయోగపడే అపరాలు. నిజంగా మానవ ఆహారం కోసం విదేశాల భూభాగాల్లో పండిస్తున్నారు. 20 25 నాటికి 75% దేశీయంగా ఉత్పత్తి చేయాలని అమెరికా నిర్ణయించింది. ఈ అపరాల నుండి చమురుని ఉత్పత్తి చేయాలని నిర్ణయించింది. దీనికోసం ఆఫ్రికా, లాటిన్ అమెరికా వ్యవసాయ క్షేత్రాలను అమెరికా వాడుకుంటుంది. అంటే ఈ దేశాల ప్రజల కోసం ఆహారాన్ని పండించే భూమి అమెరికా చమురు తయారీ కేంద్రాలుగా మారిపోతున్నాయి. ఇప్పటికీ ప్రపంచంలో 300 కోట్ల మంది ప్రజలు అర్థాకలితో అలమటిస్తున్నారు. పెరిగిన టెక్నాలజీని ఉపయోగించుకుని మానవ అభివృద్ధి చెందే విధంగా ప్రణాళికలు రూపొందించాలసిన బాధ్యత ఉన్న దేశాలు ,చమురుఉత్పత్తుల కోసం ఆహారధాన్యాలను వినియోగించడం దుర్మార్గం. మానవ అభివృద్ధి పేరుతో ఈ విపరీతమైన అటువంటి ఆలోచనలు చేయడం భవిష్యత్తులో మానవ నోటి కాడ కూడు తీసే విధానాలు. ఇప్పటికే చమురు

క్షేత్రాలుగా ఉన్న ఇరాన్, ఇరాక్ ఆఫ్ఘనిస్తాన్, సౌదీ అరేబియా లాంటి దేశాలను నయానో భయానో ఆక్రమించుకుంటూ పెట్రోలు ఉత్పత్తుల పై ఆధిపత్యం సాగిస్తున్న అమెరికా, ఇంత దుర్మార్గంగా ఇతర దేశాల ఖండాల్లో పండిస్తున్న అపరాలను డీజిల్ గా మార్చడానికి ప్రణాళికలు రూపొందించడం అంటే ఎంత భయానక మైన పరిస్థితులు భవిష్యత్తులో ఏర్పడబోతున్న గమనించాలి.

**ఇ-వ్యర్థాలు**

ఎలక్ట్రానిక్ వస్తువుల నుండి వచ్చే వ్యర్థాలు అంటే కంప్యూటర్, ప్రింటర్లు, సెల్ఫోన్లు, టీవీలు, సిడి ప్లేయర్, రిఫ్రిజిరేటర్ లాంటివి వినియోగించి వాడి పడేస్తే అవి ఇ-వ్యర్థాలుగా మారుతున్నాయి. వీటిలో సీసం, క్రోమియం, పాదరసం, జింకు, రాగి, లాంటి విష పదార్థాలు ఏర్పడుతున్నాయి ఇలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను రీసైక్లింగ్ చేసి వినియోగించుకోవటం ద్వారా మానవాళికి ఇ-వ్యర్థాల నుండి ముప్పు లేకుండా చేయాల్సిన ఉంది. కానీ ఈ పని చేయకుండా 70 శాతం వర్ధమాన దేశాలకు ఎగుమతి చేసి అక్కడ సెకండ్ హ్యాండ్ సైనికులుగా అమ్మేస్తున్నారు. దీని ప్రభావం వల్ల వర్ధమాన దేశాల్లో విపరీతమైన అటువంటి ఎలక్ట్రానిక్ వ్యర్థాలు పోగు పడుతున్నాయి. దీనివల్ల మానవులకు అనారోగ్యాలు ఏర్పడు తున్నాయి. ఎలక్ట్రానిక్ వస్తువులు ఎక్కువగా వాడేది ఒకరైతే, తమ ప్రమేయం లేకుండానే విష పదార్థాల బలైపోయింది కొందరుగా మారిపోతున్నారు.

**సైన్సు ఎవరికోసం**

సమాజంలోని మానవుల అవసరాల కోసం, అందరూ సుఖ వంతమైన జీవనం కొనసాగించడం కోసం, ప్రపంచంలో ఉన్న ప్రకృతి అందాలను, వనరులను సమిష్టిగా అనుభవించడం కోసం సైన్స్‌ని ఆదిమానవ కాలం నుంచి ఆధునిక మానవుని కాలం వరకు రూపొందిస్తే, ఈ సైన్స్ ఫలాలను ఒక శాతంగా ఉన్న మానవులు తమ ఆధిపత్యం లో పెట్టుకుని 99 శాతం మంది మానవులకు ఈ సైన్స్ ఫలాలు అందనివ్వకుండా తమ స్వార్థం కోసం వినియోగించు కుంటూ, శాస్త్ర సాంకేతిక పరిశోధనా రంగాలను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి తీసుకోవడం వల్ల, పరిశోధనలు ప్రజల అవసరాల కోసం కాకుండా, మార్కెట్ లాభాల కోసం జరగటం అనేది విస్తారమైన పేద, సామాన్య ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది. మన దేశ కేంద్ర బడ్జెట్లో 0.7 శాతానికి మించి శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడం ని బట్టి సైన్స్ పరిశోధనలు వైపు ఈ ప్రభుత్వం ఎలాంటి కృషి చేయటం లేదు అనేది స్పష్టంగా తెలుస్తుంది. భారత రాజ్యాంగంలో ప్రజలందరిలో శాస్త్రీయ విజ్ఞానాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం దని స్పష్టంగా పేర్కొన్నా, సైన్స్ అంశాల పట్ల ఆసక్తిని ప్రస్తుత ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదుఅంటే వీరికి సైన్సుపట్ల ఎంత వ్యతిరేకతో అర్థమవుతుంది.

సైన్సు చరిత్రకారుడు చెప్పినట్టు" సైన్స్‌లో పుట్టి సైన్స్‌లో పెరుగుతూ సైన్స్‌కు దూరం అవుతుంది నేటితరం". సైన్స్ కిదూరం అవ్వటం కంటే, పాలకులు నేటి తరాన్ని సైన్సుకి దూరం చేస్తున్నారు. ఇది అత్యంత ప్రమాదకరం. అందుకనే సైన్స్ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో, పాలకుల కబంధహస్తాల్లో బంధించబడటం వల్ల ప్రజలం దరికీ సైన్సు ఫలాలు అందవు. సైన్స్ ఫలాలు సామాజిక అదుపాజ్ఞల్లో ఉండాలి. ప్రజలందరికీ సైన్సు చేరువ చేసే ప్రయత్నాలు ప్రభుత్వం చేసే వైపు పెద్ద ఎత్తున సామాజిక ఉద్యమాలు జరగాల్సిన అవసరం ఉంది. అందుకనే ఉపాధ్యాయులుగా, మధ్యతరగతి ప్రజానీకం గా ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్ అని నినదిస్తూ ముందుకు సాగుతున్న సైన్స్ అభిమానులకు సైన్సు శ్రేయోభిలాషులకు చేయూతనిస్తూ ఆ ఉద్యమంలో చేయి చేయి కలిపి ముందుకు పోవటమే కర్తవ్యంగా ఉండాలి.

అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా...

# తెలుగు మాధ్యమం - ఆంగ్ల మాధ్యమం

స.వె.రా.

ఆంధ్ర ప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎవరూ తెలుగు మాధ్యమంలో చదవడానికి వీల్లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన జిఓ నెం 81 పెద్ద దుమారాన్ని రేపింది. తెలుగు రాష్ట్రంలో తెలుగు భాష పరిస్థితి గురించీ, పిల్లల చదువులు ఏ మాధ్యమంలో ఉండాలి అన్న విషయం గురించీ విపరీతమైన వాదోపవాదాలను లేవనెత్తింది. రాష్ట్ర ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా, అనుకూలంగా మీడియాలో, మరీ ముఖ్యంగా సోషల్ మీడియాలో విపరీతమైన చర్చ జరుగుతోంది.

పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ఉండాల్సిందే అనే వాదన ప్రధానంగా పేదల్లోని కొన్ని తరగతుల నుండి వస్తోంది. వారు బలంగా చేస్తున్న వాదన ఏమంటే.... ఈ రోజు ఆంగ్లం ఉపాధి భాషగా మారిపోయింది. ఆంగ్ల మాధ్యమంలో చదువుకున్న వారంతా మంచి ఉద్యోగాలు సంపాదిస్తున్నారు, ఉపాధి పొందుతున్నారు. విదేశాలకు వెళ్లి బాగా సంపాదించుకునే అవకాశాలూ వారికే వస్తున్నాయి. గత రెండు మూడు దశాబ్దాల్లో స్తోమత ఉన్న వారి పిల్లలంతా, ముఖ్యంగా అగ్రవర్ణాలవారి పిల్లలు ప్రయివేటు ఆంగ్ల మాధ్యమ పాఠశాలల్లోకి మారిపోయారు. అందువల్ల అవకాశాలన్నిటినీ వారే అందిపుచ్చుకున్నారు. ప్రయివేటు పాఠశాలల్లో చదివించే స్తోమత లేని, బలహీన వర్గాల పిల్లలు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో మిగిలిపోయారు. ఇక్కడ అంతంత మాత్రం చదువులు. అవి కూడా తెలుగు మాధ్యమం చదువులు. ఈ చదువులు ఈ తరగతుల పిల్లల అభివృద్ధికి ఆటంకంగా మారాయి. కనుక ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ఆహ్వానించదగ్గ విషయమే.

ప్రభుత్వ చర్యను వ్యతిరేకించేవారు బలంగా చేస్తున్న వాదనలు ఇలా ఉన్నాయి... 1. మాతృభాషలో విద్య నేర్వడం వల్ల పిల్లల మానసిక వికాసం ఉన్నతంగా ఉంటుంది. ఇది శాస్త్రీయంగా నిరూపించబడిన విషయం. అందువల్ల తెలుగు మాధ్యమంలో విద్యా బోధన, కనీసం ప్రాథమిక విద్య వరకు జరగాలి. 2. తెలుగు భాష నాశనం అయితే తెలుగు జాతి సంస్కృతి నాశనం అవుతుంది. ప్రధానంగా ఈ రెండు కారణాల వల్ల వీరిలో చాలా మంది తెలుగు మాధ్యమంపై నిషేధం విధించడాన్ని వ్యతిరేకిస్తున్నారు.

ఇక వాదనలకు దిగినప్పుడు ఒకరి వాదన మరొకరు పూర్వపక్షం చేసుకోడానికి అనేక అంశాలు ముందుకు తెస్తున్నారు. ఆంగ్ల మాధ్యమం వద్దంటున్న వారు వారి పిల్లలను ఆంగ్ల మాధ్యమంలో ఎందుకు చదివించారు, చదివిస్తున్నారు అని ప్రశ్న. ప్రభుత్వం కూడా ఇదే వాదన చేస్తోంది. ప్రభుత్వం విధాన పరంగా నిర్ణయం చేసినప్పుడు అందరూ దానికి బద్ధులై ఉంటారు, అందువల్ల ఆంగ్ల మాధ్యమాన్ని అనివార్యంగా మార్చకుండా తెలుగు మాధ్యమాన్ని అనివార్యంగా చేసినప్పుడు అందరూ దాన్ని పాటిస్తారు గదా అనేది ప్రతివాదన. ఆంగ్ల మాధ్యమం వద్దనడం లేదు, తెలుగు మాధ్యమం కూడా ఒక ఐచ్ఛికంగా ఉంచాలి అనేది ఒకవైపు. తెలుగు ఒక పాఠ్యాంశంగా ఉంటుంది గనుక దానికి వచ్చిన భయమేమీ లేదు అనేది మరోవైపు. ఇలా వాద ప్రతివాదనలు సాగిపోతూనే ఉన్నాయి. భాషమీద అభిమానం త్వరగానే దురభిమానంగా మారిపోయే అవకాశాలున్నాయి. తెలుగు భాష, తెలుగు మాధ్యమాల గురించి నేడు రాష్ట్రంలో జరుగుతున్న చర్చ ప్రజల మధ్య ఒక చీలికను చూపిస్తోంది.

ఏమైనా భాషా సమస్యను సమగ్రంగా పరిశీలించి, పరిష్కరించే విషయంలో పాలక పక్షాల వైఫల్యమే నేడు మన రాష్ట్రంలో ఈ గందరగోళానికి కారణం. గతంలో రాష్ట్రాన్ని పాలించిన ప్రభుత్వాలు గానీ, నేటి పాలక పక్షం గానీ భాషా సమస్యను, బోధనా మాధ్యమం సమస్యను పాక్షిక కోణం నుండే చూసాయి, చూస్తున్నాయి.

ఈ రోజు తెలుగు భాషా సమస్య సెంటిమెంటు సమస్య కాదు. కానీ తెలుగు వికాసం కోసం మాట్లాడుతున్న వారిలో చాలా మంది దాన్ని ఇలాగే చూస్తున్నారు. అది కేవలం మన తెలుగు ప్రజల సంస్కృతీ సంప్రదాయాలకు సంబంధించిన సమస్య మాత్రమే కాదు. భాష విద్యకు మాధ్యమమైతే, విద్య ఉపాధికి ఆలంబనం. అందువల్ల ఒకవైపు సంస్కృతి కోణం నుండీ, రెండోవైపు ఉపాధికోణం నుండీ భాషా సమస్యను పరిశీలించాలి. పరిష్కరించాలి.

**ప్రమాదంలో తెలుగు భాష**

యునెస్కో తను రూపొందించిన ప్రపంచ భాషల అట్లాస్‌లో మృతి చెందుతున్న భాషలను గురించి క్రింది విధంగా చెప్పింది:

ప్రమాదంలో పడిన భాషలు – ఎక్కువ మంది పిల్లలు మాట్లాడతారు. కానీ ఆ మాట్లాడ్డం కొన్ని ప్రాంతాలకే (ఉదా:ఇంటికే) పరిమితం అవుతుంది.

ఖచ్చితంగా ప్రమాదంలో పడిన భాషలు – పిల్లలు ఇంటిలో మాతృభాషగా మాట్లాడని భాషలు తీవ్రంగా ప్రమాదంలో పడిన భాషలు – తాతల తరం వారు మాట్లాడతారు, తల్లి తండ్రుల తరం అర్థం చేసుకుంటుంది కానీ వారు పిల్లలతో గానీ తమలో తాముగానీ ఆ భాషలో మాట్లాడరు.

అతి తీవ్రంగా ప్రమాదంలో పడిన భాషలు – తాతల తరం వారు, పాత తరం ప్రజలు కూడా అప్పుడప్పుడు పాక్షికంగా మాట్లాడే భాషలు.

అంతరించిపోయిన భాషలు – 1950 తరువాత మాట్లాడేవారే లేని భాషలు.

యునెస్కో నిర్వచనం ప్రకారం అన్ని తరాలవారూ మాట్లాడుతూ ఒక తరం నుండి మరోతరానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా బదిలీ అయ్యే భాషలు క్షేమంగా ఉన్నట్లు. ఈ నిర్వచనాల ప్రకారం చూస్తే తెలుగు భాష క్షేమంగా మాత్రం లేదని అర్థమవుతుంది. అది ఎంత ప్రమాదంలో ఉంది అనేది అంచనా వేయాలి.

మన రాష్ట్రంలో ప్రాథమిక స్థాయిలో ఇప్పటికే 50 శాతం మంది పిల్లలు ఆంగ్లమాధ్యమంలో చదువుతున్నారు. అందువల్ల వారికి తెలుగు చదవడం, రాయడం రాదు. సమాజంలో ఉన్నత వర్గాలవారే కాదు, మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజలు కూడా ఇటీవలి కాలంలో పిల్లల చదువులకు ఆంగ్ల మాధ్యమాన్నే ఎంచుకుంటున్నారు. ఆంగ్ల మాధ్యమంలో చదవకపోతే తమ పిల్లలకు భవిష్యత్తు లేదన్న భయం ప్రజల్లో ఏర్పడింది. తెలుగు మాధ్యమంలో చదవడమంటేనే న్యూనత గానూ, తెలుగు మాధ్యమ విద్యార్థులంటే సమాజంలో తక్కువ తరగతి వారు గానూ పరిగణించబడుతోంది. ఇప్పటివరకు ప్రాథమిక స్థాయిలో ప్రభుత్వ విద్య అంటే తెలుగు మాధ్యమంగానూ, ప్రయివేటు విద్య అంటే ఆంగ్ల మాధ్యమంగానూ చెలామణి అవుతోంది. ఈ అడ్డుగోడలు తెగ్గొట్టేందుకు ప్రభుత్వం జిఓ నెం 81 తెచ్చింది. అయితే అడ్డుగోడలు పడగొట్టేది అందర్నీ తెలుగు మాధ్యమంలోకి తేవడానికి కాదు, ఆంగ్ల మాధ్యమంలోకి నెట్టడానికి. అందువల్ల యునెస్కో చెప్పినట్లు అంతరించిపోయే ప్రమాదంలో తెలుగు బాష పడిందా ఇంకా పడలేదా అన్న అంచనాలు ఎలా ఉన్నా ప్రభుత్వ చర్యతో ప్రమాదం ముంచుకొచ్చిందన్నది మాత్రం వాస్తవం.

తెలుగు ప్రజలకు తెలుగు మాధ్యమం లేకుండా చేయడానికి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న కారణాలనే గతంలో ప్రభుత్వాలు కూడా చెప్పాయి. ఆంగ్ల మాధ్యమం లేకపోతే ఉద్యోగాలెలా వస్తాయి? కుగ్రామంగా మారిపోయిన ప్రపంచంలో (గ్లోబల్ విలేజ్‌లో) పోటీని తట్టుకోవాలంటే ఆంగ్లం తప్పనిసరి, ఇంటర్నెట్‌లో సమాచారం రాబట్టుకోవాలంటే ఆంగ్లం తెలుసుకోకుండా ఎలా?...ఇలాంటి ప్రశ్నలతో వారు ప్రజలను ఆంగ్లంవైపు నెట్టారు. ఈ వాదనలన్నీ అశాస్త్రీయమైనవనీ, వాస్తవాలకు దూరంగా ఉన్నాయని మేధావులు చెబుతూనే ఉన్నారు. అయినా పట్టించుకోకుండా ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలవల్ల మన అమ్మ భాష నేడు ఈ దుస్థితికి చేరుకుంది. చివరికి తెలుగుదేశంలో తెలుగు మాత్రమే తెలిస్తే నీవు ఎందుకూ పనికిరావు. ఏ ఆఫీసులోనూ నీ పనులను నీకు నీవుగా చక్కదిద్దుకోలేవు. కాని తెలుగు తెలియకపోయినా నీకు ఇంగ్లీషు మాత్రమే తెలిసినా ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని పనులూ చక్కబెట్టగలవు అన్న స్థితికి రాష్ట్రాన్ని తీసుకువచ్చారు. భాషకు సంబంధించిన కొన్ని ముఖ్య విషయాలు పరిశీలిద్దాం.

**తెలుగు భాష – తెలుగు సంస్కృతి**

ఒక భాష స్థానంలో మరోభాష వచ్చి చేరడమంటే అర్థం ఒక సంస్కృతి నాశనమై మరో సంస్కృతి దాని స్థానాన్ని ఆక్రమిస్తున్న ట్లేనని యునెస్కో డైరక్టర్ జనరల్ కొయిచిరో మత్సూరా పేర్కొన్నారు. యాలేలోని హస్కిన్స్ లేబరేటరీ ఉపాధ్యక్షుడైన డాఫ్ వాలెన్ దీన్ని మరో విధంగా వివరించాడు. "భాష అనేది ఒక సంస్కృతికి ప్రతినిధి మాత్రమే కాదు, అదీ సంస్కృతిలో భాగం. మాటలు, పలకరింపులు, పాటలు, హాస్యం వంటివన్నీ కేవలం సమాచారాన్ని అందించుకునే సాధనాలు మాత్రమే కాదు అవన్నీ సంస్కృతిలో భాగం. ఒక సంస్కృతిని ఇంకో భాషలో కూడా వ్యక్తం చేయవచ్చు. కాని తన స్వంత భాషలో మాత్రమే దాన్ని ప్రతిభావంతంగా వ్యక్తం చేయడం సాధ్యమవుతుంది'' అని అంటాడాయన. ప్రపంచంలో అంతరించిపోతున్న భాషల పరిరక్షణ నిధికి ఈయన అధ్యక్షుడు కూడా. వాలెన్ అభిప్రాయం ప్రకారం భాషను పరిరక్షించుకోవడ మెందుకంటే "అది ప్రజలు తమ స్వంత భవిష్యత్తును నిర్ణయించుకునే ఒక సాధనం కనుక. భాషను పరిరక్షించుకోవడం ద్వారా కొన్ని విలువలను పరిరక్షించుకోగలం కనుక"

తెలుగు భాషకు వస్తున్న ప్రమాదం గురించి, లేక ఆంగ్ల మాధ్యమానికి వ్యతిరేకంగా ఎక్కువగా మాట్లాడితే భాషా దురభిమానాన్ని పెంచినవారమవుతామని అనుకునే వారున్నారు. దీన్ని కేవలం ఒక సెంటిమెంటల్ సమస్యగా పరిగణించి కొట్టిపారేసేవారూ ఉన్నారు. కాని ఈ రోజు మాతృభాష పరిరక్షణ కోసం, తెలుగులో విద్యాబోధన, తెలుగులో ప్రభుత్వ వ్యవహారాల నిర్వహణ కోసం డిమాండు చేయడం కేవలం సెంటిమెంటుకు సంబంధించినది కాదు. తెలుగు భాష మీద ఆంగ్లం దాడికి, తెలుగు సంస్కృతిమీద విదేశీ సంస్కృతి దాడికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ఇదో భాగం. ఇంకోమాటలో చెప్పాలంటే సామ్రాజ్యవాద ప్రపంచీకరణ యుగంలో మన భాషమీద, మన సంస్కృతిమీద, మన విలువల మీద సామ్రాజ్యవాద సాంస్కృతిక దాడికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ఇదో భాగం. మన దేశంలోనే కాదు, తెలుగు రాష్ట్రంలోనే కాదు, అన్ని దేశాల్లో అన్ని భాషలు మాట్లాడే సమాజాల్లో ఈ పోరాటం జరుగుతోంది. ఎందుకంటే ప్రపంచీకరణ పేరుతో అన్ని సమాజాలమీద, అన్ని భాషలమీద ఆంగ్లం దాని సంస్కృతీ, దాని విలువలూ దాడి చేస్తున్నాయి కాబట్టి.

ఒక జాతి సంస్కృతిని, భాషను, విలువలను దానిపై ఆధిపత్యం వహించే జాతి నాశనం చేయడానికి ప్రయత్నించడం అనాదిగా జరుగుతున్నదే. ఐరోపవాసులు తమ వలస పాలన నెలకొల్పుకునే క్రమంలో ప్రపంచంలోని కొన్ని వేల భాషా సంస్కృతులను నాశనం చేశారు. నాగరికత పెంపొందని జాతులు విదేశీయుల దురాక్రమణలో తమ భాషలను కోల్పోయాయి. ఆసియా, ఐరోపాలలో కూడా గిరిజనులు, సంచార జాతులకు చెందిన అనేక భాషలను స్థానికంగా అభివృద్ధి చెందిన సమాజాలు నాశనం చేశాయి. భాషా సంస్కృతుల వినాశనమనేది ప్రపంచంలో నేటికీ కొనసాగుతోంది. యునెస్కో అధ్యయనం ప్రకారం ప్రపంచంలో మొత్తం 6000 భాషలుండగా వాటిలో సుమారు 5000 భాషలు అంతరించిపోతున్నాయి.

**ప్రపంచీకరణ – తెలుగు భాషపై దాడి**

అనేక శతాబ్దాలుగా వివిధ భాషలు, సంస్కృతుల మీద దాడి జరుగుతున్నా ప్రపంచీకరణ యుగంలో ఆంగ్ల భాష చేస్తున్న దాడి ఒక నూతన రూపాన్ని, ఒక నూతన సారాన్ని సంతరించుకుంది. ప్రపంచమంతటా వినిమయదారీ సంస్కృతిని విస్తరించే క్రమంలో ఈ దాడి జరుగుతోంది. ఎలక్ట్రానిక్ మీడియా, వినోద, సమాచార పారిశ్రామిక వ్యవస్థల ద్వారా ఇది సాగుతోంది. ఒకప్పుడు సామ్రాజ్యాల విస్తరణ కోసం కరవాలం చేతపట్టి, అశ్వారూఢులై

**(తరువాయి 22వ పేజీలో)**

# ముఖ్యమైన ప్రాతినిధ్యాలు


**పి.బాబురెడ్డి**
రాష్ట్ర ప్రధానకార్యదర్శి
యుటియఫ్

**మున్సిపాలిటీలో తాత్కాలిక సూపరవైజర్ పోస్టులు రద్దు చేయాలి**

రాష్ట్రంలోని మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో విద్యాశాఖలో తాత్కాలిక సూపర్‌వైజర్ల నియామకంలో నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు జరిగినందున సూపర్‌వైజర్ పోస్టులు రద్దుచేసి మున్సిపాలిటీకి ఎంఇఓ, కార్పోరేషన్‌కి డివైఇఓ స్థాయి పోస్టులు ఇచ్చి అర్హతగల ఉపాధ్యాయులను సీనియార్టీ ప్రకారం పదోన్నతి ఇవ్వాలని డిఎంఏకు జనవరి 28న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీస్‌రూల్స్ సవరించాలి**

మున్సిపల్ మరియు కార్పొరేషన్లలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు సంబంధించిన సర్వీస్‌రూల్స్‌కు ప్రస్తుతం ఉన్న సౌలభ్యాలు కోల్పోకుండా సవరించాలని డిఎంఏకు జనవరి 28న ప్రతిపాదనలు ఇవ్వడమైనది.

**మున్సిపల్ పాఠశాలలో ఎస్‌జిటి పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలి**

రాష్ట్రంలోని మున్సిపల్ మరియు కార్పొరేషన్ల పరిధిలోని అన్ని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో సెకండరీ గ్రేడ్ పోస్టులను స్కూల్ అసిస్టెంట్‌గా అప్‌గ్రేడ్ చేయాలని జనవరి 28న డిఎంఏకు ప్రాతినిధ్యం చేయడమైనది.

**మున్సిపల్ ప్రధానోపాధ్యాయులకు అధికారాలు బదలాయింపు చేయాలి**

మున్సిపల్ మరియు కార్పోరేషన్ పరిధిలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గెజిటెడ్ హోదా కల్పించినందున జిఓ ఎంఎస్ నం.40 పాఠశాల విద్య; తేది. 07.05.2002 ప్రకారం అధికారాలు బదలాయింపు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని జనవరి 28న డిఎంఏకు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలపై ధర్నా నోటీస్**

రాష్ట్రంలోని ఎయిడెడ్ పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై ఫిబ్రవరి 5న ధర్నా నిర్వహిస్తున్నట్లు పాఠశాల ముఖ్యకార్యదర్శిని నోటీసు ఇవ్వడమైనది.

దీనిపై జనవరి 30న విద్యాశాఖ కమీషనర్‌తో చర్చలు జరిగాయి. ధర్నా వాయిదా వేయడమైనది.

**మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లుల మంజూరులో జాప్యం నివారించాలి**

ఆన్‌లైన్ ద్వారా ఉపాధ్యాయులకు పంపిన మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులో జాప్యం జరుగుతోందని, ఎలాంటి కారణాలు లేకుండానే కొన్ని బిల్లులు రిజెక్ట్ చేస్తున్నారని, రిటన్ చేసిన బిల్లులకు కారణం, సంబంధిత ఉపాధ్యాయు లకు మెసేజ్ పంపాలని, వైఎస్ఆర్ ట్రస్ట్‌నుండి వచ్చిన బిల్లులు ప్రొసీడింగ్స్ పంపటంలో ఆలస్యం జరుగుతుందని, సమస్య పరిష్కరించాలని పాఠశాల కమీషనర్‌కి జనవరి 30న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**తల్లిదండ్రుల నుండి వసులూచేసే రూ.1000/-లు అక్కౌంట్స్ నిర్వహణ విధానం మార్చాలి**

పారిశుద్ధ్య గదుల శుభ్రత, నిర్వహణ కోసం తల్లిదండ్రుల నుండి రూ. 1000/-లు జారీచేసి డిఇఓ అక్కౌంట్‌లో జమ చేయాలని, మరల అవి ఎస్‌ఎంసికి జమ చేయడం జరుగుతుందని ఉత్తర్వులు ఇచ్చారని, కాని ఇది సుదీర్ఘమైన ప్రక్రియ కాబట్టి పాఠశాల స్థాయిలోనే కమిటీ వేసి ఏ పాఠశాలలో వసూలైన మొత్తం ఆ పాఠశాల కమిటీ అక్కౌంట్‌లో జమచేసే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని పాఠశాల కమీషనర్‌కు జనవరి 30న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**వివేకానంద ఎయిడెడ్ పాఠశాల కరస్పాడెంట్ అక్రమాలపై విచారణ జరపాలి**

పశ్చిమగోదావరి జిల్లా నల్లజర్ల మండలం పోతవరం గ్రామం నందలి వివేకానంద ఎయిడెడ్ పాఠశాల కరస్పాండెంట్ ఉపాధ్యాయులను మానసికంగా వేధించడం, అక్రమాలకు పాల్పడుతున్నందున కరస్పాండెంట్‌పై విచారణ జరిపి కరస్పాండెంట్ షిప్ రద్దు చేయాలని పాఠశాల కమీషనర్‌కు జనవరి 30న ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఆర్‌జెడిని విచారణ అధికారిగా నియమిస్తామని హామీ ఇచ్చారు.

**ఇంగ్లీష్ ట్రైనింగ్ తేదీలు మార్చాలి**

ఉపాధ్యాయులకు ఆంగ్ల బోధనా సామర్థ్యం పెంపుదలకు ఏర్పాటు చేసిన శిక్షణా తరగతులు ప్రభుత్వ సెలవు దినాల్లో లేకుండా చూడాలని పాఠశాల కమీషనర్‌కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది. సవరించి ఉత్తర్వులు ఇచ్చారు.

**ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ఏపిజిఎల్ఐ వర్తింప చేయాలి**

ఎయిడెడ్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సిఎఫ్ఎంఎస్ ద్వారా ప్రతినెలా 1వ తేదీన జీతాలు చెల్లిస్తున్నందున వారికికూడా ఏపిజిఎల్ఐ పథకం అమలు చేయాలని పాఠశాల కమీషనర్‌కు జనవరి 30న ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ◆

(20వ పేజీ తరువాయి)

ఒక్కో రాజ్యాన్ని జయించుకుంటూ పోయినట్లే నేడు ఆంగ్ల భాష అమెరికా సమాచార సాంకేతిక, వినోద సాధనాల ద్వారా స్వారీ చేస్తూ ప్రపంచ మంతటా వినిమయదారీ సంస్కృతిని విస్తరించు కూంటూ పోతోంది.

క్లింటన్ హయాంలో అమెరికా అధ్యక్షభవనం అధికారిగా పనిచేసి తరువాత 'కిసింజర్ అసోసియేట్స్' మేనేజింగ్ డైరక్టర్ బాధ్యతలు చేపట్టిన డేవిడ్ రోథోకోఫ్ అభిప్రాయం ప్రకారం "ప్రపంచమంతా ఒకేభాష నెలకొనాలంటే అది ఇంగ్లీషే కావాలి, ప్రపంచమంతా టెలివిజన్, రేడియో, మ్యూజిక్ అనుసంధానించ బడిందంటే ఆ కార్యక్రమాలు అమెరికావే కావాలి. ప్రపంచంలో ఉమ్మడి విలువలంటూ అభివృద్ధి చెందితే అవి అమెరికావారికి అనుకూలమైనవి కావాలి. అప్పుడే – ఆ పరిస్థితులు ఏర్పడినప్పుడే – ఆధునిక ప్రపంచంలో అమెరికా ప్రయోజనాలు నెరవేరుతాయి." ఇవన్నీ కేవలం అమెరికా ఆలోచనలూ, ఆశలూ కావు అవి ఇప్పుడు జరుగుతున్న వాస్తవాలు అంటాడాయన.

21వ శతాబ్దంలో కంప్యూటర్లు, ఇంటర్‌నెట్ ఇతర ఎలక్ట్రానిక్ సాంకేతిక పరిజ్ఞానంలో అమెరికా ఆధిపత్యం నెలకొల్పింది. ఈ సాంకేతిక పరిజ్ఞానం నేర్చుకోవడానికి ఆంగ్లాన్ని తప్పనిసరి చేసింది. తన పారిశ్రామిక ఉత్పత్తులు సర్వీసులతోబాటు హాలీవుడ్ సినిమాలు, టెలివిజన్ కార్యక్రమాలు, పాప్ మ్యూజిక్ ఇతర వినోదరంగ ఉత్ప త్తులను ప్రపంచం మీదికి వదిలింది. 'లిమాండె డిప్లమాటిక్' పత్రికలో హెర్బర్ట్ షిల్లెర్ అనే పరిశోధకుడు ఈ విధంగా రాశాడు. "రెండవ ప్రపంచ యుద్ధం తరువాత అమెరికా తన ప్రత్యర్థులందరి కన్నా శక్తివంతంగా ముందుకొచ్చింది. దాంతో అమెరికన్ మీడియా, సాంస్కృతిక బహుళజాతి సంస్థలూ ప్రపంచమంతటినీ తమ ఉత్పత్తులతో ముంచెత్తడానికి అవసరమైన సమాచార ప్రసారాల వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నాయి. గత యాభయ్యేళ్లుగా అమెరికా ప్రభుత్వాలన్నీ ఈ విధానాన్నే చురుకుగా అనుసరించాయి. ఫలితంగా ఈనాడు టివి తెరలు, మ్యూజిక్ ఉత్పత్తులు, వినోద కేంద్రాలు, వ్యాపార వ్యవహారాల్లో ఇంగ్లీషు భాషా, 'మేడ్ ఇన్ అమెరికా' సంస్కృతీ, సమాచార ఉత్పత్తులూ ఆధిపత్యం వహిస్తున్నాయి.... ఇదంతా ప్రపంచీకరణలో భాగమే"

ఈ సాంస్కృతిక ఉత్పత్తులు అమెరికన్ ఇంగ్లీషునూ, అమెరికన్ విలువలనూ ప్రపంచంలోని అన్ని జాతుల ప్రజలపై రుద్దుతున్నాయి. ఇంగ్లీషు నేర్చుకోకపోతే తమ పిల్లలకు ఉన్నత విద్యరాదనీ, ఉద్యోగాలు ఉండవనే భయంతో బాటు విదేశాలకు ముఖ్యంగా అమెరికాకు వెళ్లే అవకాశం ఉండదన్న భయం వ్యాపింపజేయబడింది. ఇదే మధ్యతరగతి ప్రజలను పెద్ద ఎత్తున ఇంగ్లీషు మీడియం వైపు నెడుతోంది. ఏ దేశం ఆంగ్ల భాషకు ప్రోత్సాహమిస్తుందో ఆ దేశానికి పెట్టుబడులొస్తాయని, ఏ ప్రజలు ఆంగ్లంలో బాగా మాట్లాడతారో వారు ఉన్నతులని, అభివృద్ధికి వారే అతి దగ్గరగా ఉంటారని ప్రచారం సాగుతోంది. అందుకే అన్ని సమాజాల్లోనూ, అందులో భాగంగా మన రాష్ట్రంలో కూడా అంతర్గత వ్యవహారాలు ఆంగ్లంలోనే జరగాలన్న స్థితి ఏర్పడింది. ఆంగ్లం ఉన్నతమైనదన్న భావం మాత్రమే కాదు ఆధునిక ప్రపంచంలో ఆంగ్లం అనివార్యమన్న భావం కూడా పనిగట్టుకుని వ్యాపింపజేస్తున్నారు. ప్రపంచీకరణ అనివార్యం, దానికి ప్రత్యామ్నాయం లేదు (దెరీజ్ నో ఆల్టర్‌నేటివ్ – టినా) అంటున్నట్లే 'ఆంగ్లం అనివార్యం, దానికి ప్రత్యామ్నాయం లేదు' అన్న ప్రచారమూ సాగిపోతోంది.

### తెలుకు వ్యతిరేకంగా తెలుగు ప్రభుత్వాలు

ప్రపంచీకరణను అందరికన్నా ఎక్కువగా భుజాన మోస్తున్న మన రాష్ట్ర ప్రభుత్వాలు ఆ ప్రపంచీకరణకు సాధనంగా ఉన్న ఆంగ్లాన్ని వ్యతిరేకిస్తాయను కోవడం భ్రమే అవుతుంది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం తెలుగు నేలపై తెలుగు భాషకు దుర్గతి పట్టించింది. దానికి కారణం అది అనుసరించిన ప్రపంచీకరణ అనుకూల విధానాలే. ప్రస్తుత ప్రభుత్వ విధానాలు కూడా దానికి భిన్నంగా లేవు. గత ప్రభుత్వాలు తెలుగును నాశనం చేస్తే, ఈ ప్రభుత్వం ఏకంగా పాడి కట్టించేస్తోంది.

అందుకే ఈ రోజు మాతృభాషలో విద్యాబోధనకోసం, తెలుగులో పాలనా వ్యవహారాలు నడిపించడం కోసం జరిగే పోరాటమేదైనా అది ప్రపంచీకరణ వ్యతిరేకపోరాటంలో భాగమే అవుతుంది. కొన్ని దశాబ్దాలుగా అమలైన ప్రపంచీకరణ విధానాల పట్ల ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతే ఇప్పుడు మాతృభాషపై మమకారం రూపంలో వ్యక్తమవుతోంది. మాతృభాష దుస్థితి మీదా, దాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం మీదా జరుగుతున్న చర్చలు దీన్నే ప్రతిబింబి స్తున్నాయి. అయితే ఇది ఏ మాత్రం సరిపోదు. మాతృభాష పరిరక్షణ అనేది సెంటిమెంట్ల వ్యక్తీకరణ నుండి ఆచరణలో పోరాటరూపం సంతరించుకోవాలి. కేవలం ఆంగ్లాన్నీ దాని విలువలనూ వ్యతిరేకిస్తే నో, తిడితేనో సమస్య పరిష్కారం కాదు. అనేక రూపాల్లో పోరాటం సాగాలి. తెలుగులో పాలనా వ్యవహారాలు, తెలుగులో తప్పనిసరిగా ప్రాథమికవిద్య, తెలుగు గ్రంథాలయాలు, తెలుగులోకి అనువాదాలు... ఇలా అదో తెలుగు జాతీయోద్యమ రూపం సంతరించుకోవాలి. తెలుగు జాతీయాలు, తెలుగు జానపద పాటలు, పద్యాలు, నృత్యాలు, కళలు మొత్తంగా తెలుగు సంస్కృతీ పరిరక్షణోద్యమంలో భాగంగా ఈ పోరాటం సాగాలి. అప్పుడే సామ్రాజ్యవాద ప్రపంచీకరణ ప్రభావం నుండి మన భాషను, మన సంస్కృతిని చివరికి మన ఆర్థిక సామాజిక స్వావలంబనలను కూడా రక్షించుకోగలుగుతాము. అందువల్ల తెలుగును ఉపాధి భాషగా, పాలనా భాషగా మార్చు కోవడం కోసం అందరినీ ఐక్యం చేసే ఎజెండా రూపొందించు కుని పోరాటం చేయాలి.

1. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలన్నిటిలో ప్రాథమిక విద్య అమ్మ భాషలోనే ఉండేట్లు ప్రభుత్వం చట్టం చేయాలి.
2. ఉన్నత విద్యలో తెలుగు మీడియం ప్రోత్సహించాలి. అవసరమైన అనువాదాలు చేయాలి.
3. రాష్ట్రంలో పరిపాలన, న్యాయవ్యవహారాలన్నీ తెలుగులోనే జరగాలి.
4. తెలుగు భాషా వికాసం కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఉండాలి.

# మున్సిపల్ టీచర్ల సమస్యలపై ధర్నా నోటీసు - చర్చలు

మున్సిపల్ పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై యుటియఫ్ ఆధ్వర్యంలో జనవరి 10న డిఎంఎ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్నట్లు జనవరి 2న నోటీస్ ఇవ్వడం జరిగింది. దీనిపై జనవరి 9న చర్చలు జరిగినాయి. ధర్నా వాయిదా వేయడం జరిగింది. చర్చల్లో ప్రస్తావిం చిన సమస్యలు...

**మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలి.**

2020-21 ఆర్థిక సంవత్సరం నుండి పిఎఫ్ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటామని ఆ మేరకు ఆర్థిక శాఖ మరియు ట్రెజరీ అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**మున్సిపల్ హైస్కూల్సులో ఉన్న సెకండరీ పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలి.**

హైస్కూల్సులో ఎన్ని సెకండరీ గ్రేడ్ పోస్టులు ఉన్నాయో వివరాలు ఆర్‌డిఎంఎల నుండి తీసుకుంటున్నామని, వచ్చిన వెంటనే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి సమస్య పరిష్కారం చేస్తామని తెలిపారు.

**సిపిఎస్ లో జమ చేయబడిన అరియర్స్ చెల్లించాలి.**

సిపిఎస్‌లో జమ చేయబడిన డిఎ, పిఆర్‌సి అరియర్స్ మొత్తం రిటైర్ అయిన ఉపాధ్యాయులకు చెల్లించేందుకు వెంటనే చర్యలు తీసుకుని ఉత్తర్వులు ఇస్తామని తెలిపారు. సర్వీసులో ఉన్నవారికి ట్రెజరీ అధికారులతో చర్చించి చెల్లిస్తామని తెలిపారు.

**కార్పోరేషన్‌లో డివైఇఒ, మున్సిపాలిటీల్లో ఎంఇఓ పోస్టులు మంజూరు చేయాలి.**

ఇప్పటికే మంజూరైన 9 డివైఇఒ పోస్టులు తాత్కాలికంగా భర్తీ చేయుటకు ఉత్తర్వులు ఇచ్చారు. నూతనంగా మంజూరు కావలసిన పోస్టులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నారు.

**ఎస్‌టి అన్‌ట్రైన్డ్ టీచర్స్‌కు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి.**

అంగీకరించారు. చర్చలనంతరం ఉత్తర్వులు జారీ చేశారు.

**నరసాపురం కమీషనర్‌పై విచారణ జరపాలి.**

నరసాపురం మున్సిపల్ కమీషనర్ మరియు సూపర్‌వైజర్ వై.అంజిబాబులపై వచ్చిన ఆరోపణ విచారణకు రాజమండ్రి ఆర్‌డిని విచారణ అధికారిగా నియమించారు.

**మిగిలిన సమస్యలు :**

గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు డ్రాయింగ్ పవర్స్, నెలవారీ ప్రమోషన్లు, మున్సిపల్ సర్వీస్‌రూల్స్ సవరణ, ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుని పోస్టు మంజూరు, నూతనంగా అప్‌గ్రేడ్ అయిన పాఠశాలకు హెచ్‌ఎం మరియు సబ్జెక్ట్ టీచర్ల పోస్టులు మంజూరు, ఉపాధ్యాయులకు బోధనేతర పనులు తొలగింపు, 500 రోలు దాటిన ఉన్నత పాఠశాలల్లో జూనియర్ కళాశాల ప్రారంభం, అవసరమైన తరగతి గదుల నిర్మాణం, స్పెషల్ టీచర్ల సర్వీస్‌కు నోషనల్ ఇంక్రిమెంట్లు మొ॥ ప్రభుత్వానికి పంపి అనుమతి తీసుకుని ఉత్తర్వులు జారీ చేస్తామన్నారు.

# ఎయిడెడ్ టీచర్ల సమస్యలపై ధర్నా నోటీసు - చర్చలు

ఎయిడెడ్ పాఠశాలల సమస్యలు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ ఆధ్వర్యంలో జనవరి 27వ తేదీన ధర్నా నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖమంత్రి మరియు ముఖ్యకార్యదర్శికి నోటీసు ఇవ్వడమైనది.

మంత్రి మరియు ముఖ్యకార్యదర్శి సూచనల మేరకు జనవరి 30వ తేదీన పాఠశాల విద్యా కమీషనర్ (ఎఫ్‌ఎసి) ఎం.చినవీరభద్రుడు, అడిషనల్ డైరెక్టర్ పి.పార్వతిలతో చర్చలు జరిగాయి.

1. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న అన్ని సౌకర్యాలు ఎయిడెడ్ విద్యార్థులకు వర్తింపజేయాలి. విద్యాదీవెన కార్యక్రమం ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు అమలు చేయడం ద్వారా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.
2. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు ఫైల్ ముఖ్యమంత్రి పరిశీలనలో ఉంది.
   అదనంగా మరికొంత సమాచారం కోసం డిఇఓలకు లేఖలు పంపించారు. 15 రోజుల్లోగా సమాచారం డిఇఓల నుండి రప్పించి త్వరలో సమస్య పరిష్కారం చేస్తామన్నారు.
3. ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే సిబ్బందికి ఇంక్రిమెంట్లు, పేఫిక్సేషన్‌లు, పెన్షన్‌లు, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ మంజూరు చేయు అధికారం డిడిఓలకు ఇచ్చేందుకు ఫైల్ పెడతారు.
4. మూసివేయబడిన ఎయిడెడ్ పాఠశాలల సిబ్బందిని ఎయిడెడ్ / ప్రభుత్వ పాఠశాలల్లో విలీనం చేసేందుకు, ఎయిడెడ్ మేనేజ్‌మెంట్ రిలీవ్ చేసే సర్‌ప్లస్ ఉపాధ్యాయులను పాఠశాల విద్యాశాఖలో చేర్చుకొనేందుకు, ఏవైనా మేనేజ్‌మెంట్లు తమ పాఠశాలలను ఉపాధ్యాయులు, విద్యార్థులతో సహా విద్యాశాఖలో బేషరతుగా విలీనం చేసేందుకు అంగీకరిస్తే వాటిని కూడా విద్యాశాఖలో విలీనం చేసేందుకు అంగీకరించారు. దీని విషయమై జిల్లా విద్యాశాఖాధికారులకు తగు సూచనలు పంపిస్తామన్నారు.
5. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు జిఐఎస్ స్లాబ్ రేట్లు, మహిళా ఉపాధ్యాయునులకు చైల్డ్‌కేర్ లీవ్ మంజూరు, చనిపోయిన ఎయిడెడ్ టీచర్లకు దహన ఖర్చులకు 15 వేల రూపాయలు పెంపుకు, మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు ఇవ్వలేనప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించినట్లు 5/8/10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లింపుకు, పిఎఫ్ సౌకర్యం కల్పించేందుకు, పిఇటి, పండిట్ పోస్టులను అప్‌గ్రేడ్ చేసేందుకు, మేనేజ్‌మెంట్ గ్రాంట్ విడుదలకు, ఏపి జిఎల్ఐ స్కీమ్ ఎయిడెడ్ ఉపాధ్యాయులకు వర్తింపజేసేందుకు, 01.09.2004 తదుపరి నియమితులైన ఉపాధ్యాయులకు సిపిఎస్ స్కీమ్ వర్తింపుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తారు.
6. 24 సం॥ సర్వీస్ పూర్తిచేసి ప్రమోషన్స్ అవకాశం లేనివారికి ఎస్‌ఏపిపి-2 స్కేలు మంజూరుపై యుటియఫ్ వాదన వినిపించాము. పున:పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

# నిరాశ పరచిన కేంద్ర బడ్జెట్

## విద్యారంగానికి పెంచింది నామమాత్రమే :

కేంద్ర ప్రభుత్వం 2020–21 సంవత్సరం బడ్జెట్లో విద్యారంగానికి కేటాయింపుల్లో పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదు. 99,300 కోట్లు కేటాయించినట్లు ప్రకటించినప్పటికీ గత సంవత్సరం కంటే కేవలం 4,446 కోట్లు మాత్రమే అదనంగా కేటాయించారు. 2015–16 సం॥ 3.88% ఉన్న బడ్జెట్ 2020–21కి 3.26%కి తగ్గిపోయింది.

రానున్న విద్యాసంవత్సరం నుండి జాతీయ విద్యావిధానం అమలు జరుపుతామని ప్రకటించారు. అంతేగాక 1.5 మిలియన్ల ప్రజలకు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్, డిగ్రీ వరకు ఆన్‌లైన్ విద్యావిధానం వాటికి తగినన్ని నిధులు ఈ బడ్జెట్‌లో కేటాయించలేదు. పి.పి.పి. పద్ధతిలో మెడికల్ కాలేజీల ఏర్పాటు ప్రకటించారు. పైగా విద్యారంగంలో విదేశీ పెట్టుబడులు ఆహ్వానిస్తున్నామని చెప్పారు. ఇది విద్యా ప్రైవేటీకరణకు దోహదం చేసేదే తప్ప ప్రభుత్వ విద్యారంగాన్ని బలపరిచేది కాదు. దీనివల్ల విద్య సామాన్యులకు దూరం అయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికే కేంద్రప్రభుత్వం బిఎస్ఎన్ఎల్‌ను ప్రైవేటీకరిస్తూ 75% ఉద్యోగులను తొలగించేలా చేసింది. ఇప్పుడు ఎల్.ఐ.సి.ని కూడా ఆ విధంగానే ప్రైవేటీకరించేందుకు బడ్జెట్‌లో ప్రతిపాదనలు ఉన్నాయి. కార్పొరేట్‌లకు 15% పన్నులు తగ్గించారు. ప్రభుత్వ రంగంలోని సంస్థలను ఒక్కటొక్కటిగా ప్రైవేటీకరిస్తూ ప్రజలకు కాకుండా కార్పొరేట్ శక్తులకే ఊతమిచ్చేలా ఈ బడ్జెట్ ప్రతిపాదనలు ఉన్నాయని, ఈ విధానాలను యుటిఎఫ్ రాష్ట్ర సంఘం ఖండించింది.

ఫిబ్రవరి 1వ తేదీన పార్లమెంటులో 2020 బడ్జెట్ ఆర్థికశాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెడుతూ వేతన జీవులు చెల్లించే ఆదాయపు పన్ను శ్లాబులు 3 నుండి 6 శ్లాబులకు పెంచుతున్నట్లు, దీనివల్ల స్వల్ప ఆదాయ వేతనాలు కలిగిన వారితో బాటు అధిక ఆదాయం కలిగిన వారికి కూడా ఊరట కలుగుతుందని చెప్పారు. ఇన్‌కంటాక్సు తగ్గింపువల్ల ప్రభుత్వం 40,000 కోట్ల ఆదాయం కోల్పోనుందని, అయినా కొనుగోలు శక్తి పెంచేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. 15,00,000 ఆదాయం కలిగిన వ్యక్తి ప్రస్తుతం రూ. 2,73,000/- కడుతుండగా ప్రస్తుతం ప్రకటించిన విధానంతో రూ. 1,95,000/-లు మాత్రమే చెల్లిస్తారని, సుమారు 78,000 టాక్సు మిగులుతుందని అంచనాలు వేసారు.

### ఇన్ కమ్ టాక్సు పాత, కొత్త రేట్లు

| ప్రస్తుత రేట్లు | | | ప్రతిపాదించిన రేట్లు | | |
|---|---|---|---|---|---|
| రూ. 2,50,000 వరకు | - | పన్ను లేదు | రూ. 5,00,000 వరకు | - | పన్నులేదు |
| 2.5లక్షలు – 5.00లక్షలు | - | 5% పన్ను | 5.00లక్షలు – 7.50లక్షలు | - | 10% పన్ను |
| 5.00లక్షలు – 10.00లక్షలు | - | 20% పన్ను | 7.50లక్షలు – 10.00లక్షలు | - | 15% పన్ను |
| 10.00లక్షలు – పైబడి | - | 30% పన్ను | 10.00లక్షలు – 12.50లక్షలు | - | 20% పన్ను |
| | | | 12.50లక్షలు – 15.00లక్షలు | - | 25% పన్ను |
| | | | రూ. 15,00,000లక్షలు పైబడి | - | 30% పన్ను |

### ఇన్ కమ్ టాక్సు క్రొత్త రేట్లు ప్రతిపాదనలలో ట్విస్టు

ఇన్ కమ్ టాక్సు క్రొత్త రేట్లు ప్రతిపాదించినప్పటికీ ఉద్యోగి తనకు లభిస్తున్న మినహాయింపులన్నీ స్వచ్ఛంధంగా వదులుకుంటేనే క్రొత్తరేట్లు వర్తిస్తాయని, లేకుంటే పాత రేట్ల ప్రకారమే పన్ను చెల్లించవలసి ఉంటుంది. దీనికి గాను ఇప్పటివరకు ఇస్తున్న 100 రకాల మినహాయింపులలో 70 రకాల మినహాయింపులు రద్దు చేస్తున్నట్లు, మరో 30 మినహాయింపులు రానున్న కాలంలో తొలగించనున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించడం దీనివల్ల క్రొత్తగా ఉద్యోగంలోకి లభించేవారికి మాత్రమే ఊరట కలుగుతుంది.

**ఉదాహరణకు :**

1. ఉద్యోగి వార్షిక ఆదాయం రూ. 11,29,732, మినహాయింపులు పోను పన్ను చెల్లించవలసిన సొమ్ము రూ. 8,24,880/-లు.

ప్రస్తుత రేట్లు ప్రకారం చెల్లించవలసింది : రూ. 80,573/-లు

క్రొత్త రేట్ల ప్రకారం చెల్లించవలసింది : రూ. 91,986/-లు

2. ఉద్యోగి ఆదాయం రూ. 12,03,084, మినహాయింపులు పోను ఆదాయం 8,81,900

ప్రస్తుతం చెల్లించేది : రూ. 92,435/లు,

క్రొత్త రేట్ల ప్రకారం : రూ. 1,07,239/-లు

సిపిఎస్ ఉద్యోగులకు వారు చెల్లించే కాంట్రిబ్యూషన్, పదవీ విరమణ సందర్భంగా వచ్చే సొమ్ము, పిఎఫ్ సొమ్ము కలిపి 7.50 లక్షలకు మించకుండా సీలింగు విధించారు. ప్రకటనల్లో తప్ప ఆచరణలో వాస్తవం లేదని తేలిపోయింది.

ఉద్యమవార్తలు

# ఐక్యఉపాధ్యాయ పత్రికా క్యాంపెయిన్

## విజయనగరం

**సాలూరు :**



విజయనగరంజిల్లాలోని మండలాలన్నింటిలో సాలూరు మండల శాఖ జిల్లాలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన శాఖ. ఐక్యఉపాధ్యాయ 45 వార్షికోత్సవం సందర్భంగా పత్రిక చందాదారులుగా 130 మందిని చేర్చి జిల్లాలో మొదటి స్థానంలో మరోసారి సాలూరు మండలశాఖ నిలిచింది. ప్రతీ యుటియఫ్ కార్యకర్త చేతికి పత్రిక చేరాలని క్యాంపైన్ నిర్వహించారు. ఈ క్యాంపెన్ లో జిల్లా సహాధ్యక్షులు బి.విజయ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఐ.రాజమణి, జిల్లా కార్యవర్గ సభ్యులు అన్సారీబేగం, ప్రధానకార్యదర్శి ఎ.మన్మధరావు, సహాధ్యక్షులు ఎం.సత్యనారాయణ , సిహెచ్.లక్ష్మి, ట్రెజరర్ ఎ.భాస్కరరావు, ఎస్.కృష్ణ పాల్గొన్నారు.

## కృష్ణా

### పత్రికా క్యాంపెయిన్



**జి.కొండూరు :** యుటియఫ్ జి.కొండూరు శాఖ ఆధ్వర్యంలో ఐక్యఉపాధ్యాయ పత్రికా క్యాంపెయిన్ 2 రోజులపాటు నిర్వహించడ మైనది. జి.కొండూరు మండలంలోని పత్రికా క్యాంపెయిన్ మొదటి 2 రోజులలో 102 వార్షిక, 3 అర్ధశాబ్ది పత్రికలు చేర్పించడమైనది. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి సుందరయ్య, యుటియఫ్ జి.కొండూరు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ.భరత్, ఎం.లలిత, కోశాధికారి వి.రాంబాబు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ పి.నాగేశ్వరరావు క్యాంపెయిన్‌లలో పాల్గొన్నారు.

## కర్నూలు

### ఐక్యఉపాధ్యాయ క్యాంపెయిన్



**డోన్ :** యుటియఫ్ డోన్ మండల శాఖ ఆధ్వర్యంలో జనవరి 4న ఐక్యఉపాధ్యాయ క్యాంపెయిన్ జరిగింది. జిల్లాకార్యదర్శి వెంకటసుబ్బారెడ్డి, గౌరవాధ్యక్షులు లక్ష్మయ్య, సీనియర్ నాయకులు లక్ష్మీకాంతారెడ్డి, సురేష్, మధుసూధనరెడ్డి, అలిపీరా, సీనియర్ నాయకులు సుభాన్, ప్రధానోపాధ్యాయులు అయ్యన్న, శ్రీనివాసులు, నూర్జహాన్, జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కళావతి, మహిళాకార్యదర్శి గ్రేసమ్మ తోపాటు రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఎన్ఎస్ బాబు, లక్ష్మయ్య, వెంకటసుబ్బారెడ్డి, మండల అధ్యక్షుడు ప్రసాదరెడ్డి,సీనియర్ నాయకులు సుబ్బారాయుడు,జిల్లాకార్యదర్శి వెంకటసుబ్బారెడ్డి, ప్రధానకార్యదర్శి ఎన్.ఎస్.బాబు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జోషి హెలెన్, సుజాత పాల్గొని మొత్తం 70 మందిని ఐక్య ఉపాధ్యాయ చందాదారులుగా చేర్పించారు.

### 140కి చేరిన ఐక్య ఉపాధ్యాయ పత్రికలు



**ప్యాపిలి :** ఐక్యఉపాధ్యాయ పత్రిక క్యాంపెయిన్‌లో భాగంగా జనవరి 2,3,4 తేదీలలో మరియు 7,8 తేదీలలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ మరియు మండల శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో 140 మంది ఉపాధ్యాయులను పత్రిక చందాదారులుగా చేర్పించడం జరిగింది.

ఈ క్యాంపెయిన్ లో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ కుమార్, మండల శాఖ అధ్యక్షులు లక్ష్మిదేవి,ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి, జిల్లా కౌన్సిలర్లు సురేంద్ర నాథ్,ఆంజనేయ ప్రసాద్, లోకేశ్వరి, ఆర్థిక కార్యదర్శి మోహన్, సహాధ్యక్షులు లక్ష్మినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## FORMAT OF APPLICATION FOR SETTING RIGHT THE MISSING CREDIT UNDER CONTRIBUTORY PENSION SCHEME

Name & Desgn. Of the Individual: PRAN ACCOUNT NO.:

Date of Birth: NAME O FTHE DTO/STO:

Date of Joining: D.D.O. CODE:

| Sl.No. | Month of Missing Credit | Amount of Missing Credit (In Rupees) | | | Total Amount of the CPS Schedule in which the missing credit found | Bill Gross Amount | Bill Net Amount | Token No.& Date | Vr.No. and Date | Date and place of Encashment | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | Regular Subscription | Arrear Subscription | Total | | | | | | | |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |

Verified the particulars with this office records and found correct and missing amount may be credited in the individual account.

Signature and Seal of the Drawing and Disbursing Officer.

Verified the particulars with reference to the Treasury records and found correct.

Signature of the Treasury Officer.

# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

# కథలు, కవితలు పోటీలు 2020

యుటియఫ్ 45వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని సృజనాత్మక, అభ్యుదయ సాహిత్యాన్ని అభివృద్ధిపరచి పాఠకులకు అందించాలనే లక్ష్యంతో ఐక్యఉపాధ్యాయ 'కథలు-కవితలు" పోటీలు 2020ను నిర్వహిస్తున్నది.

**కథలు/కవితలు**

- అభ్యుదయ, వర్తమాన సామాజిక అంశాలకు సంబంధించినవై వుండాలి.
- సామాజిక ప్రయోజనం కలిగిన ఏ అంశాన్నైనా కథా వస్తువుగా ఎంచుకోవచ్చు.
- కథ ఐక్యఉపాధ్యాయలో ప్రచురణకు 2 1/2 పేజీలకు (సుమారు 1200 పదాలు) మించకూడదు. ఏ4 సైజు పేపర్‌పై పేజీకి ఒకే వైపున వ్రాయాలి లేదా టైపు చేసి పంపాలి.
- కవితలు గరిష్టంగా 30 లైన్లకు మించకూడదు. దీర్ఘ కవితలు పరిశీలించబడవు.
- అనుకరణలు, అనువాదాలు, పేరడీలు, కాపీలు కాకూడదు. ఆ మేరకు ధృవీకరించాలి.
- ఒకే రచయిత ఎన్ని కథలు, కవితలైనా పంపవచ్చు.
- ఉపాధ్యాయేతర రచయితలు, కవులు కూడా రచనలు పంపవచ్చు.
- ఐక్యఉపాధ్యాయకు మాత్రమే పంపించాలి. ఫలితాలు ప్రకటించే వరకు వాటిని ఏ ఇతర పత్రికలకు పంపకూడదు.
- ఉత్తమ కథలకు, కవితలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వ బడతాయి. అలాగే ఐక్యఉపాధ్యాయలో ప్రచురిస్తాము. మిగిలిన వాటిలో ప్రచురణకు స్వీకరించిన వాటిని సమయానుకూలంగా పత్రికలో ప్రచురిస్తాము. సమాచారం రచయితలకు తెలియజేస్తాము.
- ఫలితాలు వెల్లడించిన అనంతరం ప్రచురణార్థం కాని కథలు, కవితలు రచయితలకు తిప్పి పంపబడవు.
- రచనతోపాటు ఫోటో, రచయిత చిరునామా, ఫోన్ నంబరు, ఇ-మెయిల్ ఐడి పంపించాలి.
- రచనలు ఐక్యఉపాధ్యాయకు చేరాల్సిన చివరి తేదీ 31.03.2020 వరకు పోస్ట్ లేదా ఇ-మెయిల్ : ikyopadhyaya1975@gmail.com ద్వారా పంపవచ్చు.

**బహుమతులు**

| కథలకు | | కవితలకు | |
|---|---|---|---|
| ప్రథమ బహుమతి | రూ. 5000/- | ప్రథమ బహుమతి | రూ. 1500/- |
| ద్వితీయ బహుమతి | రూ. 4000/- | ద్వితీయ బహుమతి | రూ. 1200/- |
| తృతీయ బహుమతి | రూ. 3000/- | తృతీయ బహుమతి | రూ. 1000/- |

**పంపవలసిన చిరునామా**

**ఐక్యఉపాధ్యాయ**

చెన్నుపాటి భవన్, పాలపర్తివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ-02

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు
Mail ID : **ikyopadhyaya1975@gmail.com**

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు జూనియర్‌తో స్టెప్‌అప్‌కు బిల్లు క్లెయిమ్ చేయగా జూనియర్ పదోన్నతి పొంది 5 సం॥లు దాటినందున స్టెప్‌అప్ కుదరదని త్రిప్పి పంపినారు. సమంజసమా? **– బి.వి.ఎస్.మూర్తి, నెల్లూరు**

**జవాబు** : **సమంజమే. ఆర్థిక శాఖ సర్క్యులర్ మెమో నం.5476-ఎ/137/ఎఫ్ఆర్.II/2007; తేది.12.03.2007 ప్రకారం జూనియర్ పదోన్నతి పొందిన 5 సం॥లోపు మాత్రమే స్టెప్‌అప్‌కు అనుమతిస్తారు.**

**ప్రశ్న** : ఇంటి నిర్మాణం కోసం ఇరువురు ఉపాధ్యాయులలో ఒకరు 2016-17 ఆర్థిక సంవత్సరంలో మరొకరు 2019-20 ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ ద్వారా ఋణము తీసుకుని ఉన్నారు. వారికి గరిష్టంగా ఎంత వడ్డీ ఆదాయపు పన్ను నుండి మినహాయింపు వర్తిస్తుంది? **– కె.వీరాంజనేయులు, చిత్తూరు**

**జవాబు** : **ఇరువురు ఉపాధ్యాయులకు 2 లక్షలవరకు సెక్షన్ 24 క్రింద మినహాయింపు వర్తిస్తుంది. దీనికి అదనంగా 2016-17 ఆర్థిక సం॥లో ఋణము తీసుకున్న ఉపాధ్యాయునికి 50వేలు సెక్షన్ 80ఇఇ క్రింద, 2019-20 ఆర్థిక సంవత్సరంలో ఋణము తీసుకున్న ఉపాధ్యాయునికి సెక్షన్ 80ఇఇఎ క్రింద రూ.1,50,000/-వరకు అదనంగా మినహాయింపు వర్తిస్తుంది. అయితే ఇంటి విలువ 45 లక్షలలోపు ఉండాలి.**

**ప్రశ్న** : ఫిబ్రవరి నెల జీతపు బిల్లులతో ఆదాయపు పన్ను స్టేట్‌మెంట్ ఇస్తే సరిపోతుందని కొందరు, ఫారం 16 కూడా ఇవ్వాలని కొందరు చెబుతున్నారు. ఏది వాస్తవము? **– ఓ.రాజు, అనకాపల్లి**

**జవాబు** : **ఫిబ్రవరి నెల జీతపు బిల్లులతో పాటు ఆదాయపు పన్ను స్టేట్‌మెంట్ ఇస్తే సరిపోతుంది. ఫారం 16 అవసరం లేదు. ఫారం 16 డిడిఓలు ఉద్యోగికి ఇవ్వవలసి వుంటుంది. నాలుగు క్వార్టర్ల టిడిఎస్ చేసిన అనంతరం ఫారం 16 డౌన్‌లోడ్‌చేసి ఉద్యోగికి ఇస్తారు.**

**ప్రశ్న** : పెన్షనర్లకు హెచ్ఆర్ఏ ఉండదు కదా. వారు ఇంటి అద్దె ఎలా మినహాయింపు పొందాలి? **– శ్రీరామచంద్రమూర్తి, విజయవాడ**

**జవాబు** : పెన్షనర్లకు, హెచ్ఆర్ఏ లేని వారికి సెక్షన్ 80జిజి ప్రకారం ఇంటి అద్దె నుండి మినహాయింపు పొందవచ్చు. వారికి
1) ఆదాయంలో **10%** కన్నా అధికంగా చెల్లించిన అద్దె
2) మొత్తం ఆదాయంలో **25%**
3) నెలకు రూ.**5000/-లు.**
ఈ మూడింటిలో ఏది తక్కువైతే అది మినహాయింపు పొందవచ్చు. అయితే వ్యక్తికిగాని, స్పౌజ్‌కిగాని, మైనర్ పిల్లల పేరిటగాని స్వంత ఇల్లు ఉండరాదు. ఫారం 10 బిఏలో డిక్లరేషన్ ఇవ్వాలి.

**ప్రశ్న** : విద్యా ఋణంపై చెల్లించిన వడ్డీ ఆదాయపు పన్నులో ఎంతవరకు మినహాయింపు పొందవచ్చు. **– బి.శ్రీదేవి, అమలాపురం**

**జవాబు** : **ఆదాయపుపన్ను మినహాయింపులో విద్యా ఋణంపై చెల్లించిన వడ్డీకి గరిష్ట పరిమితి లేదు.**

**ప్రశ్న** : ఫారం 10ఇ ఈ సంవత్సరం కూడా వర్తిస్తుందా? **– సిహెచ్.రామభద్రయ్య, కర్నూలు**

**జవాబు** : **వర్తిస్తుంది.**

**ప్రశ్న** : సిపిఎస్ పాక్షిక ఉపసంహరణపై వివరాలు తెలుపగలరు. నేను పిన్ నెంబరు మర్చిపోయాను. ఎలా పొందాలో తెలుపగలరు. **– ఎస్.వీరరాజు, నల్లజర్ల**

**జవాబు** : **ఈ సంచికలోనే పూర్తి వివరాలు ప్రచురించడం జరిగింది. పరిశీలించగలరు.**

**ప్రశ్న** : నాకు స్కూల్ అసిస్టెంట్ (గణితం / పిఎస్)కు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఎంఏ ఎడ్యుకేషన్ కారణంగా 31.01.2009న ప్రమోషన్ ఇవ్వలేదు. తదుపరి అదే అర్హతలతో 03.02.2010న ప్రమోషన్ ఇస్తూ 31.01.2009 నుండి ఎస్ఏగా నోషనల్ సీనియార్టీ ఇచ్చారు. నేను 2021లో ఎస్ఏ కేడర్‌లో 12 సం॥ల స్కేలు పొందాలంటే ఎస్‌జిటి కేడర్‌లో తీసుకున్న 12 సం॥ల స్కేలు రికవరీ చేయాలంటున్నారు. వాస్తవమేనా? 31.01.2009న ప్రమోషన్ పొందిన జూనియర్‌తో స్టెప్‌అప్ తీసుకోవచ్చునా? **– ఎం.శ్రీనివాసరావు, తాటిపాక**

**జవాబు** : **31.01.2009 నుండి ఎస్ఏ కేడర్‌లో లెక్కించి 12 సం॥ల స్కేలు ఇవ్వాలంటే 01.02.2010న మంజూరు చేసిన 12 సం॥ల స్కేలు రికవరీ కట్టవలసివుంటుంది. స్టెప్‌అప్‌కి కొన్ని షరతులు వర్తిస్తాయి.**

**ప్రశ్న** : ఎన్‌పిఎస్‌లో ఇన్వెస్ట్ చేస్తే అదనంగా ఆదాయపు పన్నులో మినహాయింపు వస్తుందా? **– కె.రామారావు**

**జవాబు** : **80సి మినహాయింపులకు అదనంగా 50వేల వరకు ఆదాయం నుండి మినహాయింపు పొందవచ్చు.**

**ప్రశ్న** : మా పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు 02.11.2019న ఎస్ఏ హిందీగా పదోన్నతిపై చేరినారు. వారు వార్షిక ఇంక్రిమెంట్ నెల డిసెంబర్. పదోన్నతి నాటికి ఎల్‌పి కేడర్‌లో వారి మూలవేతనం 28120/-. వీరు పదోన్నతి తేదీన మాత్రమే వేతన స్థిరీకరణ చేయించుకోవాలని, ఇంక్రిమెంట్ తేదీకి చేయించుకొనే అవకాశం లేదని ట్రెజరీ వారు అభ్యంతరం తెలుపుతున్నారు. వివరణ ఇవ్వగలరు. **– సిహెచ్.వెంకటేశ్వరరావు, అద్దంకి**

**జవాబు** : **క్రింది కేడర్‌లో ఒక ఇంక్రిమెంట్ ఇచ్చినప్పటికీ పై కేడర్ స్కేల్‌లోని కనీస వేతనానికి చేరనప్పుడు మాత్రమే పదోన్నతి తేదీనాడు వేతన స్థిరీకరణ చేయవలసి వుంటుంది. కాని మీరు తెలిపిన ఉపాధ్యాయులు ఒక ఇంక్రిమెంట్ ఇస్తే పై కేడర్ పోస్టులోని కనీసం వేతనం చేరతారు కాబట్టి వారికి క్రింది కేడర్‌లోని ఇంక్రిమెంట్ తేదీనాడు గాని, పదోన్నతి తేదీనాడు గాని లాభదాయక తేదీకి వేతన స్థిరీకరణ చేసుకొనే అవకాశం ఉంటుంది.**

ఉద్యమవార్తలు

# మైనేని వర్ధంతి సభలు

శ్రీకాకుళం

### మైనేని ఆశయాలను కొనసాగిస్తాం

ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రథమ ప్రధాన సంపాదకులు మైనేని వెంకట రత్నం వర్ధంతిని యుటియఫ్ జిల్లా కార్యాలయంలో పొందూరు అప్పారావు అధ్యక్షతన జనవరి 12న నిర్వహించడమైనది. రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యారంగ వ్యతిరేక విధానాలు, ప్రజావ్యతిరేక విధానాలను మన పత్రిక ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రజానీకానికి అందుబాటులోకి తీసుకువస్తుందని అన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి మాట్లాడుతూ మైనేని ప్రారంభించిన పత్రిక ఉద్యమబాట వేసిందని ఆ బాటలో మనకు నడక నేర్పిందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్.రవీంద్ర, జిల్లా ట్రెజరర్ బి.శ్రీరామమూర్తి, జిల్లా సెక్రటరీలు కె.వి.శ్రీరామ మూర్తి, జి.శ్రీరంగనాయకులు, హెచ్.అన్నాజీరావు, ఆడిట్ కమిటీ కన్వీనరు బి.రవికుమార్, జి.సిగడాం ప్రధానకార్యదర్శి వాసుదేవ రావు, సంతకవిటి నాయకులు కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం

### ప్రథమ ప్రధాన సంపాదకులు మైనేని

ఐక్యఉపాధ్యాయ ప్రథమ ప్రధాన సంపాదకులు మైనేని వర్ధంతి సభ విజయనగరం జిల్లా పరిషత్ మినిస్టీరియల్ హాల్‌లో జిల్లా అధ్యక్షులు జె.రమేష్ చంద్రపట్నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి జె.వి.వి.ఆర్.కె.ఈశ్వరరావు, జిల్లా గౌరవా ధ్యక్షులు ఎ.సత్యశ్రీనివాసు, జిల్లా కార్యదర్శులు ప్రసాద్, కుసుమన్న, త్రినాథ్ వివిధ మండల శాఖల బాధ్యులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి కె.శేషగిరి, రాష్ట్ర అకడమిక్ కమిటీ కన్వీనర్ డి.రాము పాల్గొని మైనేని జీవిత ఘట్టాలను, పత్రికకు ఆయన చేసిన కృషిని వివరించారు.

పశ్చిమగోదావరి

### ఘనంగా మైనేని వెంకటరత్నం వర్ధంతి సభ

యుటియఫ్ అధికార పత్రిక ఐక్యఉపాధ్యాయ మాసపత్రిక వ్యవస్థాపక ప్రధాన సంపాదకులు అమరజీవి మైనేని వెంకటరత్నం వర్ధంతి సభ యుటియఫ్ జిల్లా అధ్యక్షులు పి.జయకర్ అధ్యక్షతన జనవరి 12న పశ్చిమగోదావరి జిల్లా భీమవరం యుటియఫ్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. మైనేని వెంకటరత్నం వర్ధంతితో పాటు ప్రపంచ మానవాళి ప్రాణదాత డాక్టర్ యల్లా ప్రగడ సుబ్బా రావు జయంతి, భారత జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పి, యువతకు ఆదర్శప్రాయుడైన స్వామి వివేకానంద జయంతిలు కూడా యుటియఫ్ పశ్చిమగోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.

సభ ప్రారంభం ముందు మైనేని వెంకటరత్నం, యల్లా ప్రగడ సుబ్బారావు, స్వామి వివేకానంద చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర కౌన్సిలర్ జి.వి.రామానుజరావు ముఖ్య వక్తగా మాట్లాడుతూ మైనేని వెంకటరత్నం జీవితం నేటి ఉపాధ్యా యులకు ఆదర్శమన్నారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి మాట్లాడుతూ వెంకటరత్నం చేసిన త్యాగాలను నెమరువేసుకుని కొత్త ఉపాధ్యా యులు ఉద్యమ స్ఫూర్తిని పొంది యుటియఫ్ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి కృషి చేయవలెనని అన్నారు. అదే విధంగా యల్లాప్రగడ సుబ్బారావు ప్రపంచ మానవాళికి ప్లేగు వ్యాధికి మందు కనిపెట్టి ప్రాణాలు కాపాడిన ప్రాణదాత అని, అదే విధంగా స్వామివివేకనంద భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పి, యువతకు ఆదర్శ ప్రాయుడైనాడు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు ఏ.కె.వి. రామభద్రం, జిల్లా కార్యదర్శులు, ఎం.వెంకటేశ్వరరావు, సిహెచ్. పట్టాభిరామయ్య, పి.ఎస్.విజయరామరాజు, టి.జె.జయకుమార్, ఎం.మార్కండేయులు, కె.వెంకటేశ్వరరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.శ్రీనివాసరాజుతోపాటు జిల్లా వ్యాప్తంగా 150మంది పాల్గొన్నారు.

కృష్ణా

### మైనేని ఆశయాలు కొనసాగిస్తాం



**గుడివాడ :** యుటియఫ్ గుడివాడ ప్రాంతీయ కార్యాలయంలో మైనేని వెంకటరత్నం వర్ధంతి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు జె.రాంప్రసాద్, ఎన్.ప్రభాకర్ మాట్లాడుతూ సుమారు 15 సంవత్సరాల పాటు యుటియఫ్ రాష్ట్ర సంఘ బాధ్యు నిగా పనిచేసి, సంఘ అభివృద్ధికి పాటుపడ్డారని, ప్రజలలో మూఢ నమ్మకాలు తొలగించి, సైన్స్ విజ్ఞానాన్ని పెంపొందించే దిశలో జన విజ్ఞానవేదిక ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టి, సమాజ పురోభివృద్ధికి తోడ్పడినారని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు టి.సీతారామయ్య, జిల్లా కార్యదర్శి కె.ఎల్.శ్రీనాథ్, మేడా శ్రీనివాస్, బాయాజీ, చలసాని శ్రీనివాస్, హరి శ్రీనివాస్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు

## ఉపాధ్యాయ లోకానికి నిత్యస్ఫూర్తి ప్రదాత మైనేని

ఉపాధ్యాయులందరికీ మార్గదర్శకుడుగా, నిబద్ధత కలిగిన నాయకుడుగా, నిత్య స్ఫూర్తిప్రదాతగా యుటియఫ్ సీనియర్ నాయకులు మైనేని వెంకటరత్నం నిలిచారని యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన మైనేని వర్ధంతి సభలో వక్తలు కొనియాడారు. జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ అధ్యక్షతన జనవరి 12న నిర్వహించిన వర్ధంతి సభలో రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కె.జోజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మైనేని జీవిత విశేషాలను ఆయన అనుభవాలను తెలియజేశారు. గుంటూరు జిల్లాకు చెందిన మైనేని వ్యక్తిత్వం ఉపాధ్యాయులకు, విద్యారంగానికి మొత్తం సమాజానికి సేవచేసే విధంగా వుందని ఆయన అన్నారు. ఐక్య ఉపాధ్యాయ పత్రికను స్థాపించి ఎంతో విలువైన విజ్ఞానాన్ని పత్రిక ద్వారా విద్యారంగానికి అందించిన మేధావి మైనేని. అధ్యయనం, అధ్యాపనం, సామాజికస్పృహ అనే లక్ష్యాలను సాధించడానికి యుటియఫ్ కృషి చేసే విధంగా మైనేని కృషి చేశారన్నారు.

రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేడు విద్యారంగం అనేక మార్పులకు గురవుతుందని పాలకుల ప్రయోజనాలకు అనుగుణంగా విద్యారంగంలో మార్పులు, చేర్పులు చేస్తున్నారని ప్రైవేటీకరణకు ప్రాధాన్యతను ఇచ్చేవిధంగా పాలసీలు ఉంటున్నాయని అన్నారు.

యుటియఫ్ గుంటూరు జిల్లా వ్యవస్థాపకులలో ఒకరు టి.అంజిరెడ్డి మాట్లాడుతూ సంఘాన్ని బలోపేతం చేయడం నేటి తక్షణ కర్తవ్యమని పిలుపునిచ్చారు. మరో సీనియర్ నాయకులు వి.విశ్వనాథం, రంగారావు, రాష్ట్ర ప్రచురణల కమిటీ మాజీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ రాష్ట్ర కార్యదర్శి ఎ.ఎన్.కుసుమకుమారి, ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగమల్లేశ్వరరావు, సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, కోశాధికారి ఎం.కళాధర్, ఎం.డి.గౌస్, జి.వెంకటేశ్వర్లు, ఎం.డి. షకీలా బేగం, గయాసుద్దౌలా, కె.రవిచంద్రశేఖర్, జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు పాల్గొన్నారు.

కడప

## మరుపురాని కలంయోధుడు మైనేని

జనవరి 12న మైనేని వర్ధంతిని పురస్కరించుకొని కడప నగరంలో యుటియఫ్ భవన్‌లో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా మాట్లాడుతూ మైనేని ఆశయాల సాధనకొరకు పనిచేయడమే ఆయన కిచ్చే నివాళులని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్, జాబీర్, సిపిఎస్ కన్వీనర్ తుపాకుల మురళి, మండల నాయకులు నరసింహారావు, రఫీ, శ్రీహరి పాల్గొన్నారు.

కర్నూలు

## వెంకటరత్నం సేవలు మరువలేనివి



**గోనెగండ్ల :** ఐక్యఉపాధ్యాయ పత్రిక మొదటి ప్రధాన సంపాదకుడు దివంగత మైనేని వెంకటరత్నం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చేసిన సేవలు మరువలేనివని యుటియఫ్ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జిక్రియా, నరసింహులు పేర్కొన్నారు. జనవరి 12న స్థానిక యుటియఫ్ కార్యాలయంలో మేనేని వెంకటరత్నం వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రంగన్న, ఖాజాన్న, లింగన్న, ఆనంద్, రామన్, నాగేశ్వర రావు, నాగరాజు పాల్గొన్నారు.

## యుటియఫ్ నిర్మాణ కర్త మైనేని వెంకటరత్నం

**పాములపాడు (వెలుగోడు) :** యుటియఫ్ నిర్మాణకర్త మైనేని వెంకట రత్నం అని యుటియఫ్ రాష్ట్ర నాయకులు వి.రామకృష్ణ, జిల్లా కార్యదర్శి నాగస్వామి నాయక్ అన్నారు. జనవరి 12న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మైనేని వెంకటరత్నం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. యుటియఫ్ నాయకులు సుబ్రహ్మణ్యం, జాకీర్, సామన్న, శ్రీనివాసా చారి, పాండునాయక్, రఫీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహశీలి మైనేని వెంకటరత్నం



**డోన్ :** యుటియఫ్ అధికార మాసపత్రిక, యుటియఫ్ అధికార వాణి ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రథమ సంపాదకులు, అభ్యుదయ వాది, కవి, పండితుడు, సాహితీవేత్త, స్నేహశీలి అమరజీవి మైనేని వెంకటరత్నం వర్ధంతి కార్యక్రమం డోన్ పాత పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు యుటియఫ్ డోన్ డివిజన్‌శాఖ ఆధ్వర్యంలో ప్యాపిలి మరియు డోన్ మండలాల కార్యకర్తలు నిర్వహించడం జరిగింది.

యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.ఎస్.బాబు, యుటియఫ్ జిల్లా కార్యదర్శులు సుబ్బారెడ్డి మరియు లతీఫ్‌లు మైనేని చిత్ర పటానికి

పూలమాలవేసి ఘనమైన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో డోన్ మండల గౌరవాధ్యక్షులు లక్ష్మయ్య, అధ్యక్షులు ప్రసాదరెడ్డి, సుబ్రహ్మణ్యం, సలీం, వెంకటేశ్‌గౌడ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

**యుటియఫ్ నిర్మాణానికి ఆయువుపట్టులా మైనేని**



**కోవెలకుంట్ల :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యమాన్ని సమైక్యపరచి నూతన దిశానిర్దేశం చేసి మధ్యతరగతి ఉద్యోగులైన ఉపాధ్యాయుల నిజమైన ప్రతినిధిగా నిలబడి చరిత్ర సృష్టించిన ఉపాధ్యాయ ఫెడరేషన్‌కు మూల స్తంభాలుగా నిలిచిన వారిలో అమరజీవి మైనేని వెంకటరత్నం ఒకరని యుటియఫ్ జిల్లా కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ పేర్కొన్నారు. జనవరి 12న స్థానిక యుటియఫ్ కార్యాలయంలో మైనేని వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు వెంకటయ్య, నబిరసూల్, ఖలీల్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**మైనేని ఉపాధ్యాయ రత్నం**



**ఆత్మకూరు :** మైనేని వెంకటరత్నం ఐక్యఉపాధ్యాయ పత్రిక వ్యవస్థాపక సంపాదకుడిగా పనిచేస్తూ ఉపాధ్యాయ ఉద్యమానికి రత్నంలా నిలిచాడని యుటియఫ్ సీనియర్ నాయకులు పుల్లన్న, ఈశ్వర్‌రెడ్డి, హేమంత్ పేర్కొన్నారు. జనవరి 12న స్థానిక సుదర్శన వర్మ స్మారక భవనంలో మైనేని వెంకటరత్నం వర్ధంతి సభ నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

యుటియఫ్ మండల అధ్యక్షుడు జాకీర్, శ్రీశైలం, కొత్తపల్లె, పాములపాడు మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ప్రహ్లాద్, సోమశేఖర్, విజయ్‌కుమార్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి అమీర్, నాయకులు రవీంద్ర, నాగరాజు నాయక్, బాలాజీరావు, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**వెలుగోడు :** వెలుగోడులోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మైనేని వెంకటరత్నం వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా కార్యదర్శి నాగస్వామి నాయక్, సీనియర్ నాయకుడు రామకృష్ణులు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు సుబ్రహ్మణ్యం, జాకీర్ హుస్సేన్, సామన్న, శ్రీనివాసచారి, పాండు నాయక్, పక్కీరహ్మద్, రఫీ, సురేష్ పాల్గొన్నారు.

**ఘనం అమరజీవి మైనేని వర్ధంతి వేడుకలు**




**ఎమ్మిగనూరు :** మైనేని వెంకటరత్నం ఉపాధ్యాయరంగ సమస్యల పరిష్కారానికి, యుటియఫ్ ఉద్యమ నిర్మాణానికి ఎనలేని సేవలు చేశారని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు ఎన్.నాగమణి పేర్కొన్నారు. యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో మైనేని వెంకటరత్నం వర్ధంతి జనవరి 12న నిర్వహించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ మైనేని వెంకటరత్నం యుటియఫ్ మాసపత్రిక అయిన ఐక్యఉపాధ్యాయ పత్రికను 15 సం॥లు పత్రిక ప్రధాన సంపాదకునిగా వుంటూ పత్రికాభివృద్ధికి కృషి చేస్తూనే యుటియఫ్ అభివృద్ధికి పాటు పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ నాగరాజు, రాఘవేంద్ర, యుటియఫ్ నాయకులు ఖయ్యూం, రామాంజనేయులు, లక్ష్మన్న, పెద్దారెడ్డి, హనీఫ్, గురుప్రసాద్, శంకరయ్య, శ్రీనివాసులు, పెద్దఖాజన్న తదితరులు పాల్గొన్నారు.

**ఉపాధ్యాయులదే కీలకపాత్ర**




**పత్తికొండ (రూ) :** సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులే కీలకపాత్ర వహిస్తారని యుటియఫ్ జిల్లా కార్యదర్శి యెహోషువా అన్నారు. జనవరి 12న స్థానిక యుటియఫ్ కార్యాలయంలో ఐక్యఉపాధ్యాయ పత్రిక సంపాదకులు వెంకటరత్నం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. యుటియఫ్ సీనియర్ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, నజీర్, కరీం, రామమౌళి, నర్సోజీ, రంగస్వామి, వెంకటేశ్వర్లు, రంగ, నాగేశ్వరరావు, ఆలీబాషా, నారాయణస్వామి ఉన్నారు.

అనంతపురం

## ఐక్యఉపాధ్యాయ పత్రిక సర్క్యులేషన్ పెంచడమే మైనేనికిచ్చే ఘన నివాళి



యుటియఫ్ జిల్లా కార్యాలయంలో మైనేని వెంకటరత్నం వర్ధంతి కార్యక్రమం జిల్లా అధ్యక్షులు జయచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. మైనేని వెంకటరత్నం చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళులు అర్పించడమైనది.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి యం.సుధాకర్ మాట్లాడుతూ 1975 జనవరిలో ప్రారంభమై 45 సం॥లు పూర్తి చేసుకున్న ఐక్య ఉపాధ్యాయ పత్రిక స్థాపించిన నిర్మాతల్లో ప్రముఖులు మైనేని అని, యుటియఫ్ అధికార వాణి ఐక్యఉపాధ్యాయ పత్రిక అని, ప్రారంభం నుండి 1990 వరకు పత్రికా సంపాదకులుగా పనిచేశారని, పోరాటాలకు పదునుపెడుతూ, సమస్యలకు అద్దం పడుతూ, విద్యా రంగంలో వస్తున్న మార్పులకు ప్రత్యామ్నాయం చూపుతూ విద్యా విషయక పత్రికల్లో సాటిలేని మేటి పత్రిక అన్నారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జయచంద్రారెడ్డి, రమణయ్య, సీనియర్ నాయకులు నాగేంద్రబాబు, గౌరవాధ్యక్షులు నాగేంద్ర మాట్లాడుతూ పదునైన కలం, గంభీరస్వరం, మృదువైన మాట, చెరగని చిరునవ్వు, భాషపై పట్టు, నాయకత్వం కలబోసిన మహోన్నత వ్యక్తి మైనేని అన్నారు.

ఈ సమావేశంలో కోశాధికారి కోటేశ్వరప్ప, ఆడిట్ కన్వీనర్ అనిల్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవేంద్రమ్మ, నాయకులు వినయ్, రామచంద్ర నాయుడు, రామచంద్ర, ఆదిశేషు, శ్రీనివాసులు, నాగేంద్ర, విక్టర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### మైనేని వర్ధంతి

**ఉరవకొండ :** అనంతపురం జిల్లాలో మైనేని వర్ధంతి సభ ఉరవకొండ ప్రాంతీయ కార్యాలయం కార్యదర్శి బండయ్య అధ్యక్షతన జనవరి 12న జరిగింది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి ఎం సుధాకర్, జిల్లా కార్యదర్శి రామప్ప చౌదరి హాజరయ్యారు రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ మైనేని ఐక్య ఉపాధ్యాయ పత్రిక ప్రారంభకుల్లో ఒకరు అని ప్రారంభించిన మొదట్లోనే రాష్ట్రమంతా పత్రికను నడిపిన మహనీయు లు అని కొనియాడారు

జిల్లా కార్యదర్శి రామప్ప చౌదరి మాట్లాడుతూ మైనేని గారు 1975 జనవరిలో పత్రిక ప్రారంభించినప్పటి నుండి 1990 జనవరి 12 మరణించేంత వరకు 15 సంవత్సరాలు పత్రికా సంపాదకులుగా ఉన్నారని, యుటిఎఫ్ ఎనలేని సేవ చేశారని జన విజ్ఞాన వేదిక ప్రారంభించే పత్రికకు చెకుముకి అని పేరు కూడా తనే పెట్టారని తెలియజేశారు. ఈ సందర్భంగా వజ్రకరూరు విడపనకల్లు ప్రాంతాల నుండి 56 మంది ని చందాదారులుగా చేర్పించడం జరిగింది.

# సార్వత్రిక సమ్మెకు మద్ధతు

కృష్ణా

## అఖిలభారత సమ్మెకు మద్దతు



**గుడ్లవల్లేరు :** జనవరి 8 అఖిలభారత సమ్మె – గుడ్లవల్లేరు మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో జనవరి 8న అఖిలభారత సమ్మె జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె.యల్.శ్రీనాథ్ మాట్లాడుతూ తక్షణం సి.పి.యస్ విధానాన్ని రద్దుచేయాలని,నూతన విద్యా విధానంతో ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ కార్పొరేటీకరణకు ప్రోత్సాహం ఇస్తుందని,విద్య పై రాష్ట్రాలకున్న అధికారాలు కూడా కేంద్రం చేతిలోకి లాగేసుకుంటుందని తదితర కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించారు.

అనంతపురం

## జనవరి 8 సార్వత్రికకు సమ్మె మద్ధతు



అనంతపురం జిల్లా సార్వత్రిక సమ్మె జరిగిన జనవరి 8వ తేదీన జిల్లాలో చాలాచోట్ల యుటియఫ్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలు, సమావేశాలలో పాల్గొనడమైనది. అనంతపురం జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జయచంద్రారెడ్డి, రమణయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిలాన్, సీనియర్ నాయకులు నాగేంద్ర బాబు, కోటేశ్వరప్ప, లింగమయ్య, అనిల్‌కుమార్, ఖాన్, సురేష్, విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్, జిల్లా కార్యదర్శి రామప్పచౌదరి, శ్రీధర్, రఘు, రాజశేఖర్, సంజీవ, తాడి పత్రిలో జిల్లా కార్యదర్శి రఘురామయ్య, కళ్యాణదుర్గంలో రాజేంద్ర, చిత్తప్పలు, మడకశిరలో జిల్లా కార్యదర్శులు మాలింగప్ప, నరసింహాప్ప, మండల అధ్యక్షులు భూతన్న సార్వత్రికు సమ్మెకు మద్ధతుగా ర్యాలీ, సమావేశాల్లో పాల్గొని ప్రసంగించడము జరిగింది.

ఉద్యమవార్తలు

# సావిత్రిబాయిపూలే జయంతి సభలు

విజయనగరం

### సావిత్రిబాయిపూలే జయంతి సభ



**సారిపల్లి :** సావిత్రి భాయ్ పూలే జయంతి సభ జనవరి 3న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సారిపల్లిలో ఘనంగా జరిగింది. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు రాష్ట్ర యుటియఫ్ అకడమిక్ కమిటీ కన్వీనర్ డి.రాము సావిత్రిభాయ్ పూలే చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహిళా టీచర్లు నల్లా అనురాధ, చేరుకుబిల్లి స్వప్న మరియు ఏలూరు సూర్యకుమారి వారి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో సావిత్రిభాయ్ పూలే ఈ సమాజానికి చేసిన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.విజయ్ కుమార్, ఇ.ఆక్కు నాయుడు, కె.అన్నారావు, ఎస్.సతీష్ కుమార్, డి.శ్రీనివాస రావు, ఎం.పార్వతీశం తదితరులు పాల్గొన్నారు. విద్యార్థి సంఘం నాయకురాలు పెసల ధనలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమము జరిగింది.

**సాలూరు :**



విజయనగరం జిల్లా, సాలూరు మండలంలో గల పెన్షనర్స్ భవనంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగాజరిగింది. సామాజిక స్పృహతో బాలికవిద్యకోసం పాటు పడిన సావిత్రిబాయిపూలే సేవలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆమె జన్మదినరోజును జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడారు. ఇందులో జిల్లా సహాధ్యక్షులు బి.విజయ్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఐ.రాజమణి, జిల్లాకౌన్సిల్ సభ్యులు ఎ.రమేశ్, ఎస్.సింహాచలం, సిహెచ్.జగదీష్, టి. మేరీగోల్డ్, పి.వి.మహాలక్ష్మి, ప్రధానకార్యదర్శి మన్మధరావు, లక్ష్మీ, శాంతేస్వరరావు,ఈశ్వరమ్మ, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఆధునిక విద్యారంగానికి ఆదర్శనీయురాలు



**రామభద్రపురం** మండల మహిళా టీచర్ల సదస్సును మండల విమెన్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి సభను స్థానిక శ్రీరాంనగర్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ కస్తూరి అధ్యక్షతన సభ జరిగింది.

ఈ సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఇఓ తిరుమల ప్రసాద్, రాష్ట్ర విమెన్ టీచర్స్ ఫోరం కన్వీనర్ కె.విజయగౌరి మాట్లాడుతూ పట్టుదలకు, ధైర్యానికి ప్రతీకగా నిలచిన ఆమె ఆశయాలను కొన సాగించడమే ఆమెకు ఘనమైన నివాళులన్నారు. మండల కెజిబివి పాఠశాల ప్రిన్సిపల్ పి.స్వప్న సందేశాన్ని ఇచ్చారు. ఈ సభలో యుటియఫ్ నాయకులు వి.ప్రసన్నకుమార్, కేశవరావు, శంకర రావు, నాయకులు బి.రవికుమార్‌లు మాట్లాడారు.

సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా జరిగిన వ్యాస రచన పోటీలలో విజేతలైన మొదటి ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రమీల (ఎస్ఆర్ఎన్‌సి), రమాదేవి (పూడివీధి), వై.శ్రీదేవి (తారాపురం) ఎంఇఓ చేతులమీదుగా అందుకున్నారు. సభలో కృష్ణవేణి, హెచ్‌విఎల్ సుందరి, శోభారాణిలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విమెన్ టీచర్స్ ఫోరం కో-కన్వీనర్లు జ్యోతి, పద్మజ, శ్రీదేవి, రేణుక, హైమావతి, శుభలక్ష్మిలతో పాటు పెద్ద సంఖ్యలో మహిళా ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

### సావిత్రిబాయిపూలే ఆశయాలు ఆచరణయోగ్యం

**మక్కువ** ఉన్నత పాఠశాల ఆవరణలో యుటియఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే సభను నిర్వహించారు. ఈ సభకు శంబర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని దీవెనమ్మ అధ్యక్షత వహిం

చారు. సభలో ముఖ్య అతిథిగా యుటియఫ్ రాష్ట్ర మహిళా నాయకులు కె.విజయగౌరి, మండల విద్యాశాఖాధికారి మల్లేశ్వరరావు, మక్కువ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు ఇ.దేవి, కెజిబివి ఎస్ఓ అరుణ, మోడల్ స్కూల్ ప్రతినిధి మంజులలు మాట్లాడారు.

అనంతరం విద్యారంగంలో విశేష కృషి చేసిన దీవెనమ్మ, అరుణ, రాజమ్మ, పి.వెంకటలక్ష్మిలను మక్కువ యుటియఫ్ కమిటీ ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి శంకర రావు, మండల ప్రధానకార్యదర్శి సోమన్నదొర, మండల నాయకులు రాంబాబు, సత్యన్నారాయణ, మండల పరిషత్, జిల్లా పరిషత్, కెజిబివి, మోడల్ స్కూల్సు నుండి మహిళా ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### స్ఫూర్తిప్రదాయిని సావిత్రిబాయిపూలే



**బొబ్బిలి :** స్థానిక నారాయణ కాలేజీలో ఎస్ఎఫ్ఐ–యుటియఫ్–డివైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో జనవరి 3న సావిత్రిబాయిపూలే జయంతిని పురస్కరించుకొని సదస్సును నిర్వహించారు. ఈ సదస్సు ఐద్వా నాయకులు పుణ్యవతి అధ్యక్షతన జరిగింది. సదస్సులో ముఖ్య వక్తంగా పాల్గొన్న యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె.విజయగౌరి పాల్గొని మాట్లాడుతూ భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయినిగా ఆమె కృషి అన్ని కోణాల నుండి విద్యారంగానికి ఆదర్శనీయమని అన్నారు.

బొబ్బిలి టి.పి.మున్సిపల్ పాఠశాలలో యుటియఫ్ సహాధ్యక్షులు శారదారాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ వి.ప్రసన్నకుమార్, మండల ప్రధానకార్యదర్శి ఎ.పకీరు నాయుడు, వేణు, చిట్టిబాబు, ఆనెం శ్రీను, పి.సత్యనారాయణ, శిరిష, నల్లశారదలు పాల్గొన్నారు.

తూర్పుగోదావరి

### సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు

**మామిడికుదురు :** భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని. సావిత్రిబాయి పూలే 189 జయంతి వేడుకలు యుటియఫ్ మామిడికుదురు మండల శాఖ ఆద్వర్యంలో ఎల్. కుసుమదేవి అధ్యక్షతన మామిడికుదురు హై స్కూల్ నందు జనవరి 3వ తేదీన నిర్వహించడం జరిగినది. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని సిహెచ్.నిరంజని పూలమాల వేసి నివాళులర్పించారు.

ముఖ్యవక్త రాయుడు నాగేశ్వర రావు సావిత్రి బాయి పూలే జీవిత ముఖ్యఘట్టాలను మరియు ఆధిపత్య వర్గాలను ధిక్కరించి బాలికల విద్యావ్యాప్తి కి 20 పాఠశాలలు స్థాపించిన భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయిని అని వివరించారు. సీనియర్ నాయకులు కె.సత్యనారాయణ, ఎ.కొండయ్య, సిహెచ్. కేశవరావు, వై.నాగేశ్వర రావు, కె.ఎస్.వి.లక్ష్మి తదితరులు సందేశాలిచ్చారు. ఈ సందర్భంగా ఎస్.కె.వి.వి.వరలక్ష్మి గారిని సన్మానించడం జరిగినది. ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాసు పాల్గొన్నారు.

**ఉండ్రాజవరం :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రీ బాయ్ పూలే 188వ జయంతి సందర్భంగా ఎం.ఎల్.సి ఐ.వెంకటేశ్వ రావు పాల్గొని మహిళా ఉపాధ్యాయులు అందరిని అభినందించారు. సీనియర్ మహిళా ఉపాధ్యాయిని కె.సూర్య కుమారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం. జివిఎస్ఎన్ మరియు ఐ.రాంబాబు, యుటియఫ్ రాష్ట్రకౌన్సిలర్ మరియు మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ మరియు మండల కార్యదర్శి వి.శ్రీనివాసు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కృష్ణా

### సావిత్రిబాయిపూలే జయంతి

**గుడ్లవల్లేరు :** భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయిని, గొప్ప రచయిత్రి, సామాజిక విప్లవకారిణి సావిత్రీబాయి పూలే 190వ జయంతి వేడుకలు యుటియఫ్, గుడ్లవల్లేరు మండల శాఖ ఆధ్వర్యంలో అంగలూరు, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలనందు ఘనంగా నిర్వహించారు. యుటియఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు జె. ఝాన్సీ మాట్లాడుతూ విద్యతోనే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని భావించి భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయినిగా పాఠశాలలు ప్రారంభించి బాలికా విద్యకై విశేష కృషి చేసిన సావిత్రీబాయిపూలేను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ఎంఇఓ భవిరి శంకర్‌నాథ్ మాట్లాడుతూ సావిత్రీబాయిపూలే మహిళా విద్యాభివృద్ధికి కృషిచేసిందన్నారు. హెచ్ఎం టిఆర్ రత్నప్రభు మాట్లాడుతూ సావిత్రీభాయిపూలే ఆశయాలను అనుగుణంగా ప్రతి మహిళ కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి కె.యల్.శ్రీనాథ్, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.హరిశ్రీనివాస్, టి.శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయిని రాజ్యం, పాఠశాల సిబ్బంది మరియు పాఠశాల బాలికలు తదితరులు హాజరైనారు.

### సావిత్రిబాయిపూలే జయంతి ఉత్సవాలు



**గుడివాడ :** యుటియఫ్ గుడివాడ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో అంబేద్కర్ మెమోరియల్ భవన్‌నందు సావిత్రిబాయిపూలే జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమా

నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ బాలికా విద్య, మహిళా సాధికారత గురించి దశాబ్దాల పూర్వమే అలుపెరగని కృషిచేసి, సమాజానికి మార్గదర్శకురాలైన సావిత్రిబాయిపూలే ఆదర్శనీయురాలని, ఆమె అడుగు జాడల్లో నడుస్తూ, ప్రతి ఉపాధ్యాయిని సమాజ సేవలో తనవంతు పాత్ర పోషించాలని సూచించారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.లెనిన్‌బాబు, ఎస్.పి. మనోహర్‌కుమార్ మాట్లాడుతూ ప్రగతిశీల, అభ్యుదయ భావాలు కలిగిన ఉపాధ్యాయ సంఘంగా యుటియఫ్ సావిత్రిబాయిపూలేని ఆదర్శంగా తీసుకుని, మహిళా ఉపాధ్యాయినులలో చైతన్యంనింపే విధంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని, ప్రతి ఉపాధ్యాయిని పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి.లీల మాట్లాడుతూ ప్రతి మహిళా ఉపాధ్యాయిని పూలేని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు టి.సీతారామయ్య, జిల్లా కార్యదర్శులు ఎన్.ప్రభాకర్, కె.ఎల్.శ్రీనాథ్, జె.రాంప్రసాద్, పి.వి. సాగర్, జి.రమేష్‌లు పాల్గొన్నారు.

గుంటూరు

## జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



**మాచర్ల :** జనవరి 3న సావిత్రీబాయిపూలే జన్మదినం సందర్భంగా మాచర్ల, వెల్దుర్తి మండలాల యుటియఫ్ శాఖలు స్థానిక పెన్షనర్స్ హోంలో ఘనంగా నిర్వహించాయి. ఈ సభకు వెల్దుర్తి శాఖ సహాధ్యక్షురాలు ఆయేషా సుల్తానా అధ్యక్షతన వహించారు. మహిళలు కుటుంబ బాధ్యతలు నెరవేరుస్తూ సమాజంలో అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు.

సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన రూరల్ ఎస్ఐ ఆర్. ఉదయలక్ష్మి మాట్లాడుతూ 2020లో కూడా ఆడవారిపై ఇంకనూ వివక్ష కొనసాగుతుందనీ, గ్రామాల్లో ఉపాధ్యాయులు ప్రజలకు అవగాహన కల్పించాలనీ, ఏ సమస్య వచ్చినా 100కు ఫోన్ చేయాలనీ, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ హాస్పిటల్ డా॥ జ్యోతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడం ముదావహమని కొనియాడారు.

రాష్ట్ర కౌన్సిలర్ బి.వి.శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయిని ఐ.వి.నాగమణి మాట్లాడుతూ సహనంతో ఎక్కువ కార్యదక్షతతో మహిళా ఉపాధ్యాయులు పనిచేసి పల్నాడు ప్రాంతంలో మంచి ఫలితాలు తెస్తున్నారని అన్నారు.

మాచర్ల, వెల్దుర్తి ఎంఇఓలు వేముల నాగయ్య, లిల్లి సురేష్‌లు సభనుద్దేశించి మాట్లాడారు. మాచర్ల, వెల్దుర్తి మండలాల్లోని 25మంది ఉపాధ్యాయినీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి పండిట్, శైలజ, రత్నప్రభ, పద్మ, దుర్గాభవాని, వెన్నెల అన్నపూర్ణ, అలివేలు మంగ, రబియా, సువర్ణలత, రాజేశ్వరి, శిరీష, నళిని, సత్యవతి, మాలిక, పద్మావతి, లక్ష్మీ స్రవంతి, ఆదిలక్ష్మి, ఉషారాణి, ఏసుమేరి, రిహానా సుల్తానా మొ॥ వారిని సన్మానించారు. యుటియఫ్ అధ్యక్ష, కార్యదర్శులు ఏ.నాసర్‌రెడ్డి, ఎస్‌కె నసీర్, పి.రామకృష్ణ, కోటేశ్వరరావు, జెవివి కార్యదర్శి జెవికెఎస్ ప్రసాదు, ముస్తాఫా, ఆదినారాయణ, కేశరెడ్డి, శివ షేక్ గాలిబ్ సాహెబ్, పట్టాభి రామారావు మొ॥ వారు పాల్గొన్నారు.

ప్రకాశం

## సావిత్రీభాయి పూలే జయంతి



తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీభాయిపూలే జయంతిని జిల్లాలోని డివిజన్ కేంద్రాలు, మండలాలు, ఉన్నత పాఠశాలలు, కస్తూరిబా, పాఠశాలలో విజయవంతంగా జరిగింది. గుడ్లూరు, కందుకూరు, మార్కాపురం, పొదిలి, ఒంగోలు, కనిగిరి, చీరాల, దరిశి, మార్టూరు, అద్దంకి డివిజన్ కేంద్రాలల్లో నిర్వహించారు. చీమకుర్తి, త్రిపురాంత కం, పొదిలి, వై.పాలెం, కొండెపి, కురిచేడు, ముండ్లమూరు, దోర్నాల, దొనకొండ, కొరిశపాడు, హనుమంతుని పాడు, జరుగుమల్లి మండలాలల్లో మండస్థాయిలో కార్యక్రమం నిర్వహించారు.

పాఠశాలస్థాయిలో ముండ్లమూరు, బల్లికురవ, త్రిపురాంతకం, ఒంగోలు టౌన్, చీరాల టౌన్, కారంచేడు, కందుకూరు, మార్కాపురం టౌన్, చిన్నగంజాం, పెద్దారవీడు, ఉలవపాడు, మార్టూరు, హనుమంతునిపాడు, పామూరు, జరుగుమల్లి, సింగరాయకొండ, సి.యస్.పురం, చీరాల, కొత్తపట్నం, ఇంకొల్లు, వేటపాలెం, కొరిశపాడు, దొనకొండ, పొన్నలూరు, అద్దంకి, దర్శి, కొనకనమిట్ల లోని పాఠశాలల్లో కార్యక్రమం నిర్వహించబడింది.

జిల్లా వ్యాపితంగా జరిగిన ఈ కార్యక్రమానికి యు.టి.యఫ్ మహిళా విభాగం నాయకత్వం వహించింది. ఈ కార్యక్రమంలో పి.రాజసులోచన, జి.ఉమామహేశ్వరి, యం.లెనీనా, ఆర్.యం. ఝాన్సీపాల్, జి.వి.యస్.సుబ్బరత్నం, టి.సరోజిని, యు.జ్యోతి కుమారి, కె.ఉమామహేశ్వరి, పి.హేమలత, జి.వీరమ్మ, కృష్ణకుమారి మొదలగువారు నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో 450మంది మహిళా ఉపాధ్యాయులు, 3000మంది విద్యార్థునులు పాల్గొన్నారు.

చిత్తూరు

### సావిత్రీబాయిపూలే ఆశయాలను కొనసాగించాలి



**పలమనేరు :** మహిళలకు, శూద్రులకు, అంటరానివారికి, వితంతువుల శ్రేయస్సుకోసం ఆశ్రమాలు ఏర్పాటుచేసి, విద్య చెప్పించి వారి ఉన్నతికి పాటుపడిన మహనీయురాలు సావిత్రీబాయిపూలే అని ఆమె ఆశయాలను కొనసాగించాలని యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎన్.సోమచంద్రారెడ్డి కోరారు. పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో యుటియఫ్ ఆధ్వర్యంలో సావిత్రీబాయిపూలే 189వ జయంతిని ఘనంగా నిర్వహించారు.

ఈ విద్యాసంవత్సరంలో ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేసి అందరికీ ఆదర్శంగా నిలిచిన మండిపేట కోటూరు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు జయలక్ష్మిని సన్మానించారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, డివిజన్ కన్వీనర్ కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు గురుమూర్తి, పురుషోత్తం, మండల అధ్యక్షులు జయ చంద్రయ్య, ప్రధానకార్యదర్శి హరిగోవిందయ్య, మండల మహిళ అధ్యక్షురాలు పుష్పావతి, శ్రీనివాసులు, సరస్వతి, సోఫియా, లత, ఆర్.ఎం.రాజా, హరిక్రిష్ణ, మణిమేఘులలు పాల్గొన్నారు.

కడప

### మహిళా లోకానికి ఆదర్శప్రాయురాలు సావిత్రీబాయ్‌పూలే



సావిత్రీబాయిపూలే జయంతిని పురస్కరించుకొని కడప కలెక్టరేట్‌లో యుటియఫ్ మరియు గేట్స్ ఇంజనీరింగ్ కాలేజీల ఆధ్వర్యంలో జరిగిన సావిత్రీబాయిపూలే జన్మదిన వేడుకల్లో జిల్లా విద్యాశాఖాధికారి శైలజ పాల్గొని పూలమాలతో సావిత్రిబాయికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలకు విద్య నేర్పే క్రమంలో ఆనాటి సాంప్రదాయ వాదులనుండి ఈమె ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నదని అయినా పట్టువదలని విక్రమార్కుడిలా మహిళాభ్యుదయానికి కృషి చేసిందని ఈనాటి తరానికి ఆమె ఆదర్శ ప్రాయురాలని కొనియాడారు.

యుటియఫ్ జిల్లా కార్యదర్శి పాళెం మహేష్‌బాబు మాట్లాడుతూ సావిత్రీబాయిపూలే ఆనాటి సాంఘిక దురాచారాల నిర్మూలనకు జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడిచి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కడప ఉపవిద్యాశాఖాధికారి జిలానీ భాష, గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ భాస్కర్ పాటిల్, సిబ్బంది రమేష్‌బాబు, తన్విత్, సుజిత్, జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కర్నూలు

### ఘనంగా సావిత్రి బాయ్ పూలే జయంతి



**డోన్ :** జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పాత పేట డోన్ నందు ప్రధానోపాధ్యాయుడు రామచంద్రుడు అధ్యక్షతన జనవరి 3న సావిత్రి భాయి పూలే 189 జయంతి వేడుకలను నిర్వహించారు. జిల్లా కార్యదర్శి వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే అణగారిన వర్గాల బాలికల కోసం పాఠశాలను స్థాపించి విద్య నేర్పిన ఘనత ఆమెది అని అన్నారు.తెలుగు ఉపాధ్యాయురాలు రాధ మాట్లాడుతూ సంఘసంస్కర్తగా అనేక కార్యక్రమాలు చేపట్టింది. కవయిత్రిగా అనేక రచనలు చేశారు. బాల్యవివాహాలు చేశారు. శిరోముండనము రూపుమాపారని, వితంతు పునర్వివాహాలు నిర్వహించారన్నారు.

బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. అలాగే కేజీబీవీ పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ జోషి హెలెన్ అధ్యక్షతన నిర్వహించడమైనది.ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్యవర్గ సభ్యులు ఎన్.ఎస్.బాబు, మండల అధ్యక్షుడు ప్రసాద రెడ్డి, సీనియర్ నాయకులు సుబ్బారాయుడు, గౌరవాధ్యక్షులు లక్ష్మయ్య, లీలావతమ్మ, గ్రేసమ్మ, ఇందిరా, సుజాత, వెంకటలక్ష్మి, శ్రీకళ, భారతి, లక్ష్మీ ప్రభావతి, సుభాన్, శ్రీనివాసులు, సంజీవరెడ్డి, వెంకటేశ్వరగౌడ్, మధుసూధనరెడ్డి, లక్ష్మీకాంతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మహిళా విద్యకు సావిత్రీబాయిపూలే కృషి ఎనలేనిది

**పత్తికొండ టౌన్ :** దేశంలో మహిళల విద్య కోసం సావిత్రీబాయి పూలే చేసిన కృషి ఎనలేనిది అని యుటియఫ్ జిల్లా కార్యదర్శి యహో సువా అన్నారు. స్థానిక కస్తూర్బా బాలికల విద్యాలయంలో సావిత్రీ బాయిపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. యుటియఫ్ ఆధ్వర్యంలో మహిళా టీచర్లను సన్మానించారు. ఉపాధ్యాయులు మేరీగ్రేస్, భ్రమరాంబ, శకుంతల, లైబ్రేరియన్ గోవింద రాజులు, యుటియఫ్ నాయకులు నర్సోజీ, రామమౌళి, వెంకటేశ్వర రెడ్డి, భాస్కర్, మోహన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా సావిత్రి బాయ్ పూలే జయంతి వేడుకలు

**గోనెగండ్ల :** భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సాంఘిక సంఘ సంస్కర్త సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలు గోనెగండ్ల యుటియఫ్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మండలంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పుట్టపాశం మరియు పెద్దమర్రివీడు ఉన్నత పాఠశాలనందు గోనెగండ్ల మండల

మహిళా నాయకురాలు విశ్రాంత, పద్మ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఏర్పాటు చేయడం జరిగింది.



ఈ సమావేశంలో మహిళా ఉపాధ్యాయులు మాట్లాడుతూ సావిత్రీ బాయిపూలే మహిళల విద్యా వ్యాప్తికి ఎనలేని కృషి చేసిందన్నారు. మండలంలో బాలికల విద్యా వ్యాప్తికి కృషి చేసిన మహిళా ఉపాధ్యాయులు ఇందిరా, రహమత్, బి.జేరినా, బేగం, అఫ్రీన్, నిర్మల, భారతి, నిరీక్షణ, శ్రీదేవి మొ।। వారికి గోనెగండ్ల యుటియఫ్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి కె.వినోద్ కుమార్ మరియు యుటియఫ్ నాయకులు పాల్, జక్రియా, శాంతి రాజు, కాసయ్య, నాయక్, రామ్మోహన్ మరియు మహిళా నాయకులు లక్ష్మీ, పుష్పక, కృష్ణవేణి, అనిత, షెహనాజ్, గీత, గౌరి, శ్యామల, హారతి, ఇందిర మొదలగు వారు పాల్గొన్నారు.

### ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు



**ప్యాపిలి :** సామాజిక విప్లవకారిణి,మన దేశపు మొట్ట మొదటి ఉపాధ్యాయినీగా చరిత్రలో చిరస్మరణీయ స్థానం సంపాదించిన మహోన్నత మహిళ,రచయిత,సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమాన్ని యుటియఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో అన్ని పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు.

ప్యాపిలి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు యుటియఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సురేశ్ కుమార్ గారు,జిల్లా కార్యదర్శి లతీఫ్ గారు ముఖ్య అతిథులుగా హాజరై సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

ప్యాపిలి మండల శాఖ అధ్యక్షులు లక్ష్మీదేవి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు మైమున్నిసా,జిల్లా కౌన్సిలర్లు ఖాజాబీ, మండల శాఖ సహాధ్యక్షులు లక్ష్మి నాయక్, మండల సీనియర్ నాయకులు ఆంజనేయ ప్రసాద్, జానా రమేశ్, జిల్లా కౌన్సిలర్ లోకేశ్వరి, శాంతి ప్రియ, మహేశ్వరమ్మ మరియు ప్యాపిలి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మహిళా ఉపాధ్యాయులు,విద్యార్థినీలు పాల్గొన్నారు.

అనంతపురం

### సావిత్రీబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించడమైనది



యుటియఫ్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం పలు పాఠశాలల్లో జరిగింది. రాష్ట్ర కార్యదర్శి యం.సుధాకర్, జిల్లా అధ్యక్షులు జయచంద్రా రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.రమణయ్య, కోశాధికారి కోటేశ్వరప్ప, సహాధ్యక్షురాలు సరళ, కార్యదర్శి లింగమయ్య, జిల్లాకార్యదర్శి రఘురామయ్య, కార్యదర్శి అశ్వతప్ప, సుధాకర్, హనుమంతరెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ అనిల్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ ఓబులేసి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవేంద్రమ్మ, జిల్లా కార్యదర్శి ప్రమీళమ్మ, రాష్ట్ర కౌన్సిలర్ ఈశ్వరయ్య వివిధ పాఠశాలల్లో సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

### సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**విడపనకల్లు :** సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు యుటిఎఫ్ విడపనకల్ మండల శాఖ ఆధ్వర్యంలో కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో జనవరి 4న ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు శ్రీధర్ ప్రధాన కార్యదర్శి రఘు సహాధ్యక్షులు లక్ష్మీదేవి మరియు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ధనలక్ష్మి మరియు ఉపాధ్యాయునిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

### సావిత్రిబాయి పూలే జయంతి



**వజ్రకరూరు** మండలం విద్యా వనరుల కేంద్రం వద్ద మండల అధ్యక్షులు చంద్రశేఖర్ అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు జనవరి 3న ఘనంగా జరిగాయి.

జిల్లా కార్యదర్శి రామప్పచౌదరి, ఎంఇఓ ఎర్రిస్వామిలు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు బాలిక విద్య కోసం అనేక పాఠశాలలు స్థాపించి ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్వరి, శ్రీదేవి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

ఉద్యమవార్తలు

# సదస్సులు - సమావేశాలు

శ్రీకాకుళం

### విభిన్న ప్రతిభావంతులైన ఉపాధ్యాయుల సదస్సు

విభిన్న ప్రతిభావంతులైన ఉపాధ్యాయ సదస్సు యుటిఎఫ్ జిల్లా కార్యాలయం శ్రీకాకుళంలో జనవరి 20న జరిగినది.

ఈ సదస్సులో దివ్యాంగ ఉద్యోగుల రాష్ట్ర సంఘం బాధ్యులు ఎం.కె.మిశ్రో, బి.రంగారావు, ఎం.సిహెచ్. అప్పలస్వామి, ఎస్ మల్లేశ్వరరావు, కె.రమణ, ఎల్.వి. నర్సింగరావు, సిహెచ్ వి సీతారాం, డి.త్రినాధరావు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పొందూరు అప్పారావు, రెడ్డి మోహన రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.కిషోర్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్ రవీంద్ర, జిల్లా కార్యదర్శులు జి.శ్రీరంగ నాయకులు టి.వి.టి. భాస్కరరావులు పాల్గొన్నారు.

విజయనగరం

### రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్న కేంద్ర ప్రభుత్వం

స్థానికంగా ఎన్‌జిఓ కార్యాలయంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వి.ప్రసన్నకుమార్ అధ్యక్షతన జెఎన్‌యు పరిణామాలపై పౌరసత్వ బిల్లుపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు.

### విద్యాభివృద్ధికి కృషిచేస్తున్న టీచర్లకు ఘన సత్కారం

**రామభద్రపురం** మండలంలో పాఠశాలల విద్యాభివృద్ధికోసం కృషి చేస్తున్న వివిధ పాఠశాలల ఉపాధ్యాయులను యుటియఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు మండల శాఖ ప్రధానకార్యదర్శి బి.శంకరరావు అధ్యక్షత వహించగా సభలో కార్యక్రమ ముఖ్య ఉద్దేశాన్ని యుటియఫ్ రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి, వి.ప్రసన్నకుమార్ వివరించారు.

ఎం.శంకరరావు, నాగభూషణరావు, జయ, సాయిజనార్ధన్, హెచ్‌వైఎల్ సుందరి, సత్యంనాయుడు, సుధారాణి, అనంతరావు, ధనుజంయనాయుడులను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కేశవరావు, మండల గౌరవాధ్యక్షులు శ్రీరాములునాయుడు, సుధాకర్, సత్యంనాయుడు, రామారావు, జ్యోతి, బాబూరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తూర్పుగోదావరి

### పత్రిక ప్రోత్సాహక బహుమతులు

**పెదపూడి:** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో పెదపూడి మండల శాఖ గొల్లలమామిడాడ లో జరిగిన అమరజీవి మైనేని వెంకటరత్నం వర్ధంతి సభలో అత్యధిక ఐక్యఉపాధ్యాయ పత్రికలు చేర్పించిన సందర్భంగా ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు రాజోలు మండలశాఖకు మెమొంటో అందజేశారు.



మండల అధ్యక్షులు ఉండవల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దొంగ సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు చింతా దుర్గాప్రసాద్, అసోసియేట్ అధ్యక్షులు అప్పారి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు

### లౌకిక భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

భారతదేశ రాజ్యాంగ మౌలిక స్వభావం లౌకికతత్వం అని, దీనిని పరిరక్షించుకోవడమే దేశభక్తి అని పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ తెలిపారు. గుంటూరు యుటియఫ్ హాల్‌లో వర్ధమాన రాజకీయాలపై అవగాహన సదస్సు యుటియఫ్ జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంవిఎస్ శర్మ మాట్లాడుతూ భారతదేశం ఐక్యంగా వుండడానికి ప్రధాన కారణం లౌకికవాదమని, దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ పౌరులందరి పై వున్నదని చెప్పారు. భారత దేశాన్ని ఏకతాటిపై నిలిపిన "భిన్నత్వంలో ఏకత్వం" సూత్రంని విచ్ఛిన్నం చేసే కేంద్ర ప్రభుత్వ చర్యలను ఉపాధ్యాయుల్లో, ఉద్యోగుల్లో వివరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఏ.ఎన్.కుసుమకుమారి, యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కె.నాగమల్లేశ్వరరావు, బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్, సిహెచ్.ఆదినారాయణ, షకీలాబేగం, సీనియర్ నాయకులు ఎన్. తాండవకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు

### తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలి



**ఎమ్మిగనూరు :** రాష్ట్రంలో ఆంగ్ల మాధ్యమానికి సమానంగా తెలుగు మాధ్యమం కొనసాగించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి

ఎన్.నాగమణి డిమాండ్ చేశారు. యుటియఫ్ సర్వసభ్య సమావేశంలో నాగమణి మాట్లాడుతూ రాజకీయ ముద్రతో తెలుగును విస్మరించడం దారుణమన్నారు. ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో తెలుగును మాతృభాషగా కొనసాగించాలని డిమాండు చేశారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లప్ప, రాఘవేంద్ర, నాగరాజు, కేశన్న, ప్రసాద్, రవికుమార్, గురుస్వామి, విజయ్, వేణుగోపాల్, రామాంజనేయులు దేవపాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

### రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత



**డోన్ :** భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పైన ఉందని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ కుమార్ పేర్కొన్నారు.

మహాత్మా గాంధీ గారి వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని యుటియఫ్ డోన్ డివిజన్ ఆధ్వర్యంలో యుటియఫ్ డోన్ మండల శాఖ అధ్యక్షులు ప్రసాద రెడ్డి అధ్యక్షతన కర్నూల్ జిల్లా డోన్ పట్టణం నందలి గల కొత్త పేట మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో రాజ్యాంగ స్ఫూర్తి-పరిరక్షణ అనే అంశం పైన జరిగిన సదస్సుకు ప్రధాన వక్తగా హాజరైన కె.సురేసురేష్‌కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు.

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తుందని అభిప్రాయ పడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఎన్.ఆర్.సి., సి.ఎ.ఎ.బిల్లులను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని తెలిపారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యుటియఫ్ రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు నరసింహుడు మాట్లాడుతూ కేంద్రం తీసుకు వచ్చిన ఎన్.ఆర్.సి.,సి.ఎ.ఎ.బిల్లులను స్వాగతించడం మన రాష్ట్ర ప్రభుత్వానికి తగదని అన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాబు గారు,యుటియఫ్ జిల్లా కార్యదర్శులు సుబ్బా రెడ్డి గారు,లతీఫ్ గారు,జిల్లా సీనియర్ నాయకులు మాణిక్యం శెట్టి, సుబ్బ రాయుడు, ప్యాపిలి మండల శాఖ అధ్యక్షురాలు లక్ష్మి దేవి, జిల్లా కౌన్సిలర్లు అంజనప్ప, చంద్రమోహన్, సురేంద్రనాథ్, వెంకటేశ్వర్లు, లక్ష్మి నాయక్, ఖలీల్, లోకేశ్వరి, కనకరాజు, సంజీవ రాయుడు, జయరాముడు, హుస్సేన్ బాషా, నరసింహా రావు, మూర్తి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంత బాలోత్సవం



**అనంతపురం :** జనవరి 28,29,30 తేదీలలో యుటియఫ్, ప్రజా సంఘాలు, పలు ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో 'అనంత బాలోత్సవం-2020' జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ డా॥ యం.గేయానంద్, జిల్లా విద్యా శాఖాధికారి శామ్యూల్ మాట్లాడారు. బాలోత్సవ్ కమిటీ కోశాధికారిగా జిలాన్, కార్యనిర్వాహకులుగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి యం.సుధాకర్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.జయంద్రారెడ్డి, ఎస్.వి.వి.రమణయ్య, సీనియర్ నాయకులు సి.కె.నాగేంద్రబాబు, గౌరవాధ్యక్షులు కె.నాగేంద్ర, కోశాధికారి కోటేశ్వరప్ప, కార్యదర్శి లింగమయ్య, ఆడిట్ కన్వీనర్ అనిల్‌కుమార్, వీరన్నలు పాల్గొన్నారు.

## దేశ రాజ్యాంగ పౌరుల రక్షణకై పోరాడుదాం

**బొబ్బిలి :** 71వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో బొబ్బిలిలో డా॥ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం అనే నినాదంతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిరక్షణ కమిటీ వేదిక కన్వీనర్ కె.విజయగౌరి మాట్లాడుతూ 70 సం॥లుగా రాజ్యాంగ బద్ధంగా కాపాడు కుంటూ వస్తున్న ఫెడరల్ వ్యవస్థకు తూట్లు పొడిచే పౌరసత్వ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని, భారతీయులందరూ నా సహచరులు అనే గొప్ప వారసత్వాన్ని కాపాడు కోవాలని, జాతీయ సమైక్యతకు ఎటువంటి త్యాగాలకైనా సిద్ధపడాలని పిలుపునిచ్చారు.

వివిధ సంఘాల నేతలు షేక్ జాఫర్, ఇంతియాజ్, సత్య నారాయణ, వి. ప్రసన్నకుమార్‌లు మాట్లాడారు.

బొబ్బిలి పట్టణంలో వేణుగోపాల స్వామి సెంటరు నుండి ఐక్యవేదిక ఆధ్వర్యంలో పౌరసత్వ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ జనవరి 20న ప్రదర్శన నిర్వహించారు. భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ఫెడరల్ వ్యవస్థను నిర్వీర్యం చేసే అనేక రకాల అంశాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ర్యాలీలో పాల్గొన్న నాయకులంతా మాట్లాడారు.

ఈ ప్రదర్శనలో ముస్లిం సోదరులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉద్యమవార్తలు

# సమస్యలపై ప్రాతినిధ్యాలు

గుంటూరు

**ఇంగ్లీష్ మీడియం మీద తీర్మానం చేయాలని ఒత్తిడి చేయవద్దు అని కలెక్టర్‌కు విజ్ఞప్తి**

రాష్ట్ర ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం 1వ తరగతి నుండి 6వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెడుతూ ఉత్తర్వులు జారీచేసింది. అయితే 'అమ్మఒడి' కార్యక్రమంలో భాగంగా ఇంగ్లీష్ మీడియంపై తల్లిదండ్రులతో చర్చించి అవగాహన కల్పించాలని షెడ్యూల్ ఇచ్చారు. ఇంగ్లీషు మీడియం పెట్టడానికి యుటియఫ్ వ్యతిరేకం కాదని, కానీ తప్పనిసరిగా సమాంతరంగా తెలుగు మీడియం కొనసాగించాలని ప్రాతినిధ్యం ఇవ్వడం జరిగింది. రైట్ టూ ఇంగ్లీష్ పేరుతో తీర్మానం చెయ్యాలనే దానిపై ఒత్తిడి చేయవద్దు అని కలెక్టర్‌కు తెలియజేయడం జరిగింది.

**పిడుగురాళ్ళ హెచ్ఆర్ఏ సమస్యపై కలెక్టర్‌కి ప్రాతినిధ్యం**

పిడుగురాళ్ళ కేంద్రంగా 8 కి.మీ.ల పరిధిలో ఉన్న గ్రామాలకు ఆర్‌పిఎస్-2015 ప్రకారం హెచ్ఆర్ఏ 12% నుండి 14.5% పెంచాలని జిల్లా కలెక్టర్ శామ్యూల్ ఆనందకుమార్‌కి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. కలెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు.

ప్రాతినిధ్యాల్లో ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.ప్రేమ్‌కుమార్, కె.నాగమల్లేశ్వరరావు, సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, జిల్లా కార్యదర్శి ఎం.డి.షకీలాబేగం, సీనియర్ నాయకులు ఎం.డి.గౌస్, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.అజయ్‌కుమార్, కె.వెంకటేశ్వర రావు, బి.ప్రసాద్, ఎన్.వెంకటేశ్వరరావు, నగర సహాధ్యక్షులు నిర్మలాదేవి, గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

**పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిఇఓకు వినతి**



జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో పెండింగ్‌లో వున్న సమస్యలను పరిష్కరించాలని యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.ప్రేమ్‌కుమార్, కె.నాగమల్లేశ్వరరావు డిఇఓకు మెమోరాండం సమర్పించారు.

డి.సులోచన అనే ఉపాధ్యాయురాలిని సస్పెండ్ చేసి నెలరోజులు దాటిపోయినా పునర్ నియామకం చేయకుండా కొనసాగిస్తున్నారు. వెంటనే పునర్నియామకం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

– 2019 సం॥లో ఎస్ఎస్‌సి స్పాట్ వ్యాల్యుయేషన్ విధులలో పాల్గొన్న ఉపాధ్యాయులు, ఆఫీస్ సిబ్బందికి రెమ్యునరేషన్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని

– జనవరిలో నెలవారీ ప్రమోషన్లు ఇవ్వలేదని, ఫిబ్రవరిలో మొదటి వారంలో ప్రమోషన్లు ఇవ్వాలని, అటెస్టేషన్ ఫామ్స్ వెంటనే క్లియర్ చేయాలని, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్స్ వెంటనే క్లియర్ చేసి పంపాలని, వేసవిలో ఓపెన్ స్కూల్ డ్యూటీ చేసినవారికి సిసిఎల్ ఇవ్వాలని, 10వ తరగతి విద్యార్థులకు న్యూట్రిషన్ ఫుడ్ పెట్టించాలని తదితర సమస్యలను ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

సానుకూలంగా స్పందించిన డిఇఓ ఫిబ్రవరి 5,6 తేదీలలో నెలవారీ ప్రమోషన్లు ఇస్తామని, అటెస్టేషన్, మెడికల్ బిల్లుల సమస్యలు కూడా వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. డిఇఓను కలిసిన వారిలో జిల్లా కోశాధికారి ఎం.కళాధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.డి.గౌస్, పి.ఐ.పాల్‌రాజ్, జిల్లా కార్యదర్శులు ఎం.డి.షకీలాబేగం, జి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కడప

**ఉపాధ్యాయ బదిలీలు జరపాలి**

నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని విభాగాల ఉద్యోగుల బదిలీలు చేసిందని కాని ఉపాధ్యాయులు కోరుతున్నప్పటికీ బదిలీలు చేయలేదని, వెంటనే ఉపాధ్యాయ బదిలీలు చేపట్టాలని యుటియఫ్ నాయకులు విద్యాశాఖ జాయింట్ డైరెక్టరు బి.ప్రతాప్ రెడ్డిని కోరారు. ఫిబ్రవరి 3న డిఇఓ చాంబర్లో ఆయనతో కలిసి పలు సమస్యలపై ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

జెడి సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజ, జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్, జిల్లా ట్రెజరర్ మస్తానయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు

**అవినీతి మండల విద్యాధికారిపై చర్యలు తీసుకోండి**



**ప్యాపిలి :** ఒక ఉపాధ్యాయురాలి ఎల్.పి.సి ఇవ్వడానికి ఎంఇఓ 2000 రూపాయలు మరియు ఎస్.ఆర్.ఇవ్వడానికి 5000 రూపాయలు అడగటాన్ని నిరసిస్తూ యుటియఫ్ ప్యాపిలి మండల

శాఖ ఆధ్వర్యంలో ప్యాపిలి మండల విద్యాశాఖాధికారి కె. శ్రీనివాసులు పైన కఠిన చర్యలు తీసుకోవాలని యుటియఫ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్,యుటియఫ్ ప్యాపిలి మండల శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి,యుటియఫ్ జిల్లా కౌన్సిలర్ సురేంద్ర నాథ్ తదితరులు ప్యాపిలి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ఇ.ఓ. ఆర్.డి. వెంకటరెడ్డి వినతి పత్రం అంద చేయడం జరిగింది.

ఈ విషయంపైన సానుకూలంగా స్పందించిన ఇ.ఓ.ఆర్.డి. సదరు విషయాన్ని ఎం.పి.డి.ఓ. దృష్టి కి తీసుకుని వెళ్తా అని చెప్పడం జరిగింది.

అనంతపురం

### అక్రమ పరస్పర ప్రభుత్వ బదిలీ ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలి

నిబంధనలకు విరుద్ధంగా ఉప్పర్లపల్లి నుండి సోమల దొడ్డికి, సోమల దొడ్డి నుండి ఉప్పర్లపల్లికి యస్.జి.ఉపాధ్యాయులను పరస్పర బదిలీలు చేస్తూ ఇచ్చిన ప్రభుత్వ ఉత్తర్వులను వెంటనే రద్దుచేసి ఆ ఉపాధ్యా యులను యధాతథంగా స్థానాలలో కొనసాగించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి యం.సుధాకర్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జయ చంద్రారెడ్డి, రమణయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిలాన్, సీనియర్ నాయకులు నాగేంద్రబాబు, గౌరవాధ్యక్షులు నాగేంద్ర, సహాధ్యక్షులు గోవింద రాజులు, సరళ, కోశాధికారి కోటేశ్వ రప్ప, కార్యదర్శులు లింగమయ్య, ప్రమీల, ఆడిట్ కన్వీనర్ అనిల్ కుమార్, దేవేంద్రమ్మలు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి బదిలీలు చేయరాదని, అలా చేస్తే కలిసొచ్చే సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనా కార్య క్రమాలు చేపడతామని హెచ్చరించారు.

### ఉపాధ్యాయ సమస్యలపై ప్రాతినిధ్యం విడపనకల్లు మండలం



**విడపనకల్లు :** విడపనకల్లు ఎమ్మార్సీ కార్యాలయంలో జనవరి 8వ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ తర్వాత ఎంఈఓతో యు టి ఎఫ్ జిల్లా కార్యదర్శి రామప్ప చౌదరి మరియు మండల నాయకులు సమావేశమై ప్రభుత్వ సెలవు దినములలో పనిచేసిన రోజులకి సిసిఎల్ మంజూరు చేయాలని ప్రాతినిధ్యం మరియు వివిధ సమస్యల గురించి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఈ ప్రాతినిధ్యంలో మండల ప్రధాన కార్యదర్శి రఘు అధ్యక్షులు శ్రీధర్ సహాధ్యక్షులు నాగేంద్ర ప్రసాద్ లక్ష్మీదేవి కోశాధికారి తిప్పన్న మస్తాన్ అప్ప ఆంజనేయులు భాస్కర్ వన్నూరు స్వామి మల్లికార్జున శివప్రసాద్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ రంగస్థలం



యుటియఫ్ శ్రీకాకుళం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'ఉపాధ్యాయ రంగస్థలం' కార్యక్రమం శ్రీకాకుళం నగరంలోని "బాపూజీ కళా మందిర్"లో జనవరి 10న ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంను యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, సిఐటియు సీనియర్ నాయకులు కె.శ్రీనివాస్ ప్రారంభించారు.

కార్యక్రమంలో లఘు నాటికలు, ఏక పాత్రాభినయములు, నాట్యములు (డాన్స్), అభ్యుదయ గేయాల ఆలాపన (సాంగ్స్), పద్య పఠనము కవితల రచన & ఆలాపన, వాయిద్య సంగీతంలు ప్రదర్శించడమైనది.

కార్యక్రమాలు యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పొందూరు అప్పారావు, రెడ్డి మోహనరావు యుటియఫ్ కల్చరర్ విభాగం చైర్మన్ బి.ఓంకార్, జిల్లా కల్చలర్ కమిటీ కన్వీనర్ కొండపల్లి గౌరునాయుడు ఆధ్వర్యంలో నిర్వహించబడినాయి.

7 అంశాలకు సంబంధించి న్యాయ నిర్ణేతలుగా పాత్రుని పాపా రావు మీగడ రామలింగ స్వామి, వి.జి.కె.మూర్తి, చింతాడ రామారావు కుమార్, డి.రామకృష్ణ నాయుడు, నీరజా సుబ్రహ్మణ్యం, వరలక్ష్మి, కె.కామేశ్వరరావు, ఏ.తేజస్విని, డి.లావణ్యలు వ్యవహరించారు.

కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఆరిక భాస్కర రావు, జిల్లా సహాధ్యక్షులు ఎల్.బాబూరావు, బి.ధనలక్ష్మి, జిల్లా కోశాధికారి బమ్మిడి శ్రీరామమూర్తి, రాష్ట్ర ఆడిట్ సభ్యులు ఎస్.కిశోర్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర, కె.కామేశ్వర రావు, పి.పద్మశ్రీ, జిల్లా నాయకులు కె.వి. శ్రీరామమూర్తి, జి. శ్రీరంగ నాయకులు, బి.రవికుమార్, పి.వాసు, దండు ప్రకాశరావు, ఎం.పైడి రాజు, హెచ్.అన్నాజీ రావు, టి.వైకుంఠరావు తదితరులు ఆధ్వర్యంలో 300మంది ఉపా ధ్యాయులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందించడం జరిగింది. ☯

## ప్రింటర్ బహుకరణ

రాజోలు : యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా రాజోలు మండల శాఖకు ఇటీవల స్కూల్ అసిస్టెంట్స్‌గా పదోన్నతి పొందిన మట్టపర్తి నరసింహారావు, ఎం.శ్యామలదేవి, డి. ఉమాదేవి ముగ్గురు కలిసి రూ.10,000/- విలువగల మల్టిపుల్ కలర్ ప్రింటర్ మండల శాఖకు సంఘ అవసరాల నిమిత్తం అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బేతినీడి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కె.సురేష్‌కుమార్, మండల గౌరవాధ్యక్షుడు సిహెచ్.దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు ఉండవల్లి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి దొంగ సత్య నారాయణ, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ అడబాల కాశీ విశ్వేశ్వరరావు, అప్పారి దుర్గాప్రసాద్, రేవు శ్రీనివాసరావు, ఎ.సత్తిబాబు, కట్టా రామదుర్గారావు, బి.హెచ్.ఎస్.ఆర్. మూర్తి, వై.వి.ఎస్.వి.ప్రసాద్, కె.ఏసుబాబు, డి.జి.ఎస్.వి. ప్రసాద్, ఎ.వి.వి.ఎస్.ఎన్.రావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమవార్తలు

# డైరీ, ఎస్ఎస్‌సి టెస్ట్ పేపర్ల ఆవిష్కరణలు

తూర్పుగోదావరి

## మోడల్ టెస్ట్ పేపర్స్ రోటరీ క్లబ్ వారి ద్వారా వితరణ



